PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 118 | విజయవాడ, మంగళవారం 29 నవంబర్ 2022 | 8+8 పేజీలు వెల : 5. 50
Vol No | Vijayawada, Tuesday 29 November 2022 | Rs

ఐఓఎ అధ్యక్షురాలిగా పిటి ఉష
- తొలి మహిళగా రికార్డు

లోపలి పేజీలో..

చివరి వరకూ సినిమాల్లోనే ..
- ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న చిరంజీవి

లోపలి పేజీలో..

అమరావతి హైకోర్టు తీర్పులో
ఐదు అంశాలపై సుప్రీం స్టే

- హైకోర్టుకు, రాష్ట్ర ప్రభుత్వానికి పలు ప్రశ్నలు • జనవరి 31న తదుపరి విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజధాని అమరావతి అంశంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఐదు అంశాలపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. మరో రెండు అంశాలపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. ఈ సందర్భంగా నిర్దిష్ట కాలపరిమితితో పనులు పూర్తి చేయాలంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను నిలుపుదల చేసింది. అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వానికి, హైకోర్టుకు పలు ప్రశ్నలు వేసింది. కేంద్ర ప్రభుత్వంతో సహా ప్రతివాదులందరికీ నోటీసులు ఇచ్చింది. డిసెంబర్ చివరి వారంలోగా స్పందనలను దాఖలు చేయాలని ఆదేశించింది. జనవరి 31న తదుపరి విచారణ జరుపుతామని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మాజీ అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్, వాదనలు వినిపించగా రైతులు తరపును సీనియర్ న్యాయవాదులు శ్యామ్ దివాన్, ఫాలి ఎస్.నారిమన్‌వాదించారు.

స్టే ఇచ్చిన అంశాలు

- ఆదేశాలు ఇచ్చిన నెల లోపు అమరావతి రాజధాని నగరంతో రీజియన్‌లో రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించే అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రక్రియను పూర్తి చేయాలి.
- ఎపిసిఆర్‌డిఎ చట్టంలోని సెక్షన్ 61 ప్రకారం టౌన్ ప్లానింగ్ పథకాలను పూర్తి చేయాలి.
- ఆరు నెలల వ్యవధిలో అమరావతి రాజధాని నగరం, రాజధాని ప్రాంతాన్ని నిర్మించి, అభివృద్ధి చేయాలి.
- భూ యజమానులకు ప్లాట్‌లనూ ఆరు నెలల్లో అభివృద్ధి చేయాలి. ప్రతి ప్లాట్‌కు అనుసంధాన రోడ్లు, తాగునీరు, విద్యుత్ కనెక్షన్, డ్రైనేజీకి సౌకర్యాలు అందించాలి.
- భూమి ఇచ్చిన రైతులకు మూడు నెలల్లో అన్ని రకాల సౌకర్యాలతో ప్లాట్లు నిర్మించి అందజేయాలి.

స్టే నిరాకరించిన అంశాలు

- రాజ్యాంగంలోని షెడ్యూల్ 1, 2, ల్యాండ్ పూలింగ్ (భూ సమీకరణ) రూల్స్- 2015లో పొందుపరిచి అంశాలను రాష్ట్ర ప్రభుత్వం, ఎపిసిఆర్‌డిఎ నిర్వర్తించాలి.
- సమీకరణ చేసిన భూమిని రాజధాని నగర నిర్మాణం, రాజధాని ప్రాంత అభివృద్ధి మినహా మరే థర్డ్ పార్టీకి (ప్రభుత్వం, రైతులు కాకుండా మరెవరైనా) కి కేటాయించడానికి వీలు లేదు.

హైకోర్టు టౌన్ ప్లానరా...?

ఆరు నెలల్లో రాజధాని నగరాన్ని అభివృద్ధి చేయాలంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్పందించిన ధర్మాసనం హైకోర్టు ఏమైనా టౌన్‌ప్లానరా.? అని ప్రశ్నించింది. జస్టిస్ కెఎం జోసెఫ్ 'రాజధాని నగరాన్ని ఆరు నెలల్లో ఎలా అభివృద్ధి చేస్తారు? ' అని ప్రశ్నించారు. జస్టిస్ నాగరత్న 'కోర్టుకు అలాంటి విషయాల్లో నైపుణ్యం లేదు. కాబట్టి కోర్టు జోక్యం చేసుకోకూడదు' అని అన్నారు. కర్నూలుకు హైకోర్టు తరలింపు అంశంపై జస్టిస్ కెఎం జోసెఫ్ అడిగిన ప్రశ్నకు 'అమరావతిలోనే హైకోర్టు ఏర్పాటు చేస్తాం' అని రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన వేణుగోపాల్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా జస్టిస్ నాగరత్న అన్నింటిని ఒకే చోట కేంద్రీకరించే బదులు, ఇతర పట్టణాల్లోనూ ఏర్పాటు చేయడం మేలు కదా.. అని అన్నారు. ఏమైనా ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. 'హైకోర్టు కార్య నిర్వాహక వ్యవస్థ కాదు' అని చెప్పారు. హైకోర్టే కార్యనిర్వాహక వ్యవస్థ పాత్ర పోషిస్తే ప్రజాప్రతినిధులు ఎందుకు? కేబినెట్ ఎందుకు ? అని ప్రశ్నించారు.

రైతుల హక్కుల సంగతేంటి...?

రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతుల హక్కుల సంగతేంటని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విభజన చట్టంలో ఒక రాజధాని (ది కాపిటల్) అని మాత్రమే ఉన్న విషయాన్ని ప్రస్తావించింది. పార్లమెంటు చట్టంలో సవరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేనప్పుడు, అందులో ఉన్న అంశాలను మార్చే మిగతా 2లో

సమగ్ర కౌంటర్ దాఖలు చేయండి

- రాష్ట్ర విభజనపై కేంద్రానికి ఆదేశం

సమైక్య రాష్ట్ర విభజనపై సమగ్ర వివరాలతో కూడిన కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. విభజనపై దాఖలైన 27 పిటిషన్లపై విచారణ ప్రక్రియను జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం సోమవారం ప్రారంభించింది. పిటిషనర్ ఇన్ పర్సన్ గా ఉన్న మాజీ ఎంపి ఉండవల్లి అరుణకుమార్ తన వాదనలు వినిపిస్తూ 'విభజనకు ఎటువంటి విధాన ప్రక్రియను అనుసరించలేదు రాజ్యాంగ నిబంధనలు పాటించలేదు.' అని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. జస్టిస్ నాగరత్న జోక్యం చేసుకొని ఆర్టికల్ 368 ఉంది కదా అని ప్రశ్నించారు. ఉండవల్లి స్పందిస్తూ 'వారు దానిని అనుసరించలేదు. కనీసం ఓటింగ్ కూడా నిర్వహించలేదు. ఎవరికి ఏం తెలియనివ్వలేదు. మొదటిసారి టీవి టెలికాస్ట్ నిలిపివేశారు. రాజ్యాంగంలో ఏనాడూ వినియోగించని మిగతా 2లో



అన్నదాతకు అండతోనే రాష్ట్రాభివృద్ధి

- రైతు ఖాతాల్లో సున్నా వడ్డీ రూ.200 కోట్లు జమ
- సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 62 శాతం మంది ఆధారపడ్డ కీలకమైన వ్యవసాయ రంగంలో అన్నదాతకు అన్ని అంశాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. సోమవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2020-21 సంవత్సరానికిగాను పంట రుణాలకు వైఎస్సార్ సున్నా వడ్డీరాయితీ, 2022 ఖరీఫ్ సీజన్‌లో వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీని కలిపి మొత్తం రూ 199.94 కోట్లను బటన్ నొక్కడం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడారు. 2020-21 రబీ సీజన్‌లో అర్హత పొందిన 2.54 లక్షల మందికి రూ 45.22 కోట్లు, ఖరీఫ్‌లో అర్హత పొందిన 5.68 లక్షల మందికి సున్నా వడ్డీ రాయితీ కింద రూ 115.33 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. 2022 ఖరీఫ్‌లో జూలై నుంచి అక్టోబర్ మధ్య వరదలు, అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న 45,998 మంది రైతులకు రూ 39.39 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని ఖరీఫ్ సీజన్ ముగియక ముందే అందజేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్లలో 20.85 లక్షల మంది రైతులకు రూ1,795.40 కోట్ల పంట నష్టపరిహారం కింద అందజేసిందని వివరించారు. ఈ ఏడాదితో కూడా కలిపితే మొత్తం 21.31 లక్షల మంది రైతులకు రూ.1,834.79 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద జమ చేసినట్లవుతుందన్నారు. సున్నా వడ్డీకింద మూడేళ్లలో 65.65 లక్షల మందికి రూ.1,282.11 కోట్ల ఇచ్చామని ఈ ఏడాది జమచేసింది కలిపితే మొత్తం 73.88 లక్షల మంది రైతులకు రూ 1,834.55 కోట్ల వడ్డీ రాయితీని అందించామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అన్ని పథకాల కింద రూ 1,37,975.48 కోట్ల సాయం అందించిందని తెలిపారు. ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా పరిహారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య పాల్గొన్నారు.

రేపటి నుంచి బడ్జెట్ భేటీలు

- మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్థికశాఖ
- తొలి 8 నెలల ఖర్చు ఆధారంగా కేటాయింపులు
- కొత్త పథకాలపై ముందుగానే చెప్పాలి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కసరత్తును రాష్ట్ర ఆర్థికశాఖ ప్రారంభించింది. బుధవారం ఈమేరకు అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వంహించనుంది. దీనికోసం మార్గదర్శకాలు కూడా జారీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది ఖర్చుల ఆధారంగానే కొత్త బడ్జెట్ నిధులు కేటాయిస్తామని స్పష్టం చేసింది. కొత్త సంవత్సరంలో ప్రవేశపెట్టనున్న కొత్త పథకాలపైనా, వాటికి కావాల్సిన నిధులపైనా ముందుగానే స్పష్టత ఇవ్వాలని నిర్దేశించింది. రావాల్సిన పన్నులు, పన్నేతర ఆదాయంపైనా కీలక సూచనలు చేసింది. ప్రస్తుత పన్నుల రేట్లు, తద్వారా సమకూరుతున్న ఆదాయం ఆధారంగానే ఆదాయం ప్రతిపాదనలు పంపించాలని స్పష్టంచేసింది. ప్రస్తుతం కొన్నేళ్లుగా పన్నేతర ఆదాయం తగ్గిపోతోందని, దానిపైనా దృష్టి సారించాలని పేర్కొంది. దీనిపై కొన్నేళ్లుగా దృష్టి సారించకపోవడమేనని గుర్తించినట్లు పేర్కొంది.

సేవా పన్నులపై...

సేవా పన్నులను కొన్నేళ్లుగా క్రమబద్ధీకరించకపోవడం వల్లనే ఈ సమస్య అని మార్గదర్శకాల్లో పేర్కొనడం గమనార్హం. దీంతో కొత్త బడ్జెట్ వినియోగ రుసుము భారం తప్పదన్న భావం వ్యక్తమవుతోంది. దీనిపై అన్ని శాఖల అధికారులు దృష్టి సారించి ప్రతిపాదనలు తయారు చేయాలని స్పష్టం చేసింది.

పాత బకాయిలపై కాఠిన్యం

గత కొన్నేళ్లుగా ఖజానాకు రావాల్సిన పాత బకాయిలను కఠినంగా వసూలు చేసే దిశగా కూడా నిర్ణయాలు తీసుకోనున్నారు. దీనిపై శాఖాధిపతులు అవసరమైన ప్రతిపాదనలతో ముందుకు రావాలని స్పష్టం చేశారు.

411 ఎస్ఐ, 6100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పోలీస్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు 6,100 కానిస్టేబుల్, 411 ఎస్ఐ పోస్టుల భర్తీకి సోమవారం డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి నోటిఫికేషన్ జారీచేశారు. 315 ఎస్ఐ, 96 రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 3,580 మంది సివిల్, 2,520 ఎపిఎస్‌పిలో కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఎస్ఐ పోస్టులకు డిసెంబర్ 14 నుండి 2023 జనవరి 18 దాకా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 19న రాతపరీక్షకు ఫిబ్రవరి 5న హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి వుంటుంది. ఎస్ఐ అభ్యర్థులకు ఫిబ్రవరి 19న పేపర్-1 పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటదాకా, పేపర్-2 మధ్యాహ్నం 2.30 గంటలనుండి సాయంత్రం 5.30 గంటల వరకూ నిర్వహించనున్నారు. కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి ఈ నెల 30 నుంచి డిసెంబర్ 28 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి వుంటుంది. 2023 జనవరి 22న కానిస్టేబుల్ పరీక్షలకు జనవరి 9న హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి వుంటుంది.

హక్కుల పరిరక్షణకు పోరాటాలు

- డిఎస్ఎంఎం అధ్యక్షులు కె.రాధాకృష్ణన్ పిలుపు
- ఉత్సాహభరితంగా కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ ప్రారంభం
- కర్నూలులో భారీ ప్రదర్శన, బహిరంగ సభ

బహిరంగ సభలో మాట్లాడుతున్న డిఎస్ఎంఎం జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణన్

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

హక్కులను కాపాడుకోవడానికి దళితులు ఐక్యంగా పోరాడాలని కేరళ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, దళిత సోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ అధ్యక్షులు కె.రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. దేశంలో మనుస్మృతి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. రెండు రోజులపాటు జరగనున్న కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర నాలుగో మహాసభ కర్నూలులో సోమవారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహాప్రదర్శన, అంబేద్కర్ కూడలిలో బహిరంగ జరిగింది. కిసాన్ ఘాట్ నుండి రాజ్ విహార్ కూడలి, కోట్ల సర్కిల్, కొండారెడ్డి బురుజు మీదుగా ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వరకు వేలాది మందితో మహాప్రదర్శన సాగింది. ఈ ప్రదర్శనను కె.రాధాకృష్ణన్, డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లప్ప, అండ్ర మాల్యాద్రి డప్పు కొట్టి ప్రారంభించారు. ప్రదర్శనలో డప్పు కళాకారులు డప్పులు వాయిస్తూ ముందుకు సాగారు. వారి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు చేతులు పైకిజోడించి ఈ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని, కులవివక్షతను రూపుమాపేందుకు పూనుకుంటున్నట్లు ప్రతిజ్ఞబూని ముందుకు సాగారు. రాజ్ విహార్ కూడలిలో ఐద్వా ఆధ్వర్యంలో, పెద్ద పార్కు రోడ్డు కూడలిలో ఆవాజ్ ఆధ్వర్యంలో పూలు చల్లి మహాప్రదర్శనకు స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో కె.రాధాకృష్ణన్ మాట్లాడుతూ దేశ సామూహిక వ్యవస్థ కులవ్యవస్థ మీద నిర్మితమైందని, కుల వ్యవస్థను నాశనం చేయకుండా సమానత్వాన్ని సాధించడం సాధ్యం కాదని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోరాటాలకు పుట్టినిల్లని అన్నారు. ఒక ఆదివాసీ మహిళ రాష్ట్రపతి కావడం గర్వకారణమేనని, మిగతా 7లో

రైతు పోరాట స్ఫూర్తితో

ప్రభుత్వ రంగ పరిరక్షణ పోరాటం

ఎఐఎల్ఆర్ఎస్ఎ బహిరంగ సభలో వక్తలు

అభివాదం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో జరిగిన రైతాంగ పోరాటం స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు పోరాటం ఉధృతం చేయాలని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్(ఎఐఎల్ఆర్ఎస్ఎ) సభలో వక్తలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకునే వరకూ వెనక్కు తగ్గేది లేదని హెచ్చరించారు. ఆల్‌ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ స్వర్ణోత్సవ సంబరాలు, జాతీయ 23వ ద్వైవార్షిక మహాసభల సందర్భంగా విజయవాడలో సోమవారం బహిరంగ సభ జరిగింది. దీనికి.ఎఐఎల్ఆర్ఎస్ఎ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ టి.హనుమయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జనరల్ సెక్రటరీ, మాజీ ఎంపి తపన్‌సేన్ మాట్లాడుతూ ఎఐఎల్ఆర్ఎస్ఎ చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణంగా మద్దతునిస్తున్నట్లు తెలిపారు. లోకో రన్నింగ్ సమస్యలపైనే కాకుండా రైల్వే రంగాన్ని పరిరక్షించేందుకు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాన్ని కాపాడేందుకు చేస్తున్న పోరాటం మారాలని అన్నారు. 1974లో జరిగిన దేశవ్యాప్త రైల్వే సమ్మె స్థాయిలో మరో ఉద్యమం రావాలని అన్నారు. కేంద్రంపై చేస్తున్న ఈ పోరాటంలో అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలని కోరారు. విశాఖస్టీల్ ప్లాంట్ కోసం ఆందోళన చేస్తున్న కార్మికులకు విప్లవ అభినందనలు తెలిపారు. రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ బాసుదేవ్ ఆచార్య మాట్లాడుతూ 52 సంవత్సరాల ప్రస్తానంలో ఎఐఎల్ఆర్ఎస్ఎతో అనుసంధానంగా ఉన్నానన్నారు. యుపిఎ గవర్నమెంట్‌లో రైల్వే స్టాండింగ్ కమిటీలో ఎనిమిది గంటలు పని విధానం అమలు చేయాలని ఛైర్మన్‌గా నివేదిక ఇచ్చానని తెలిపారు. నివేదిక అమలు కోసం పార్లమెంట్‌లో పోరాడామని వివరించారు. రైల్వే కార్మిక సంఘాలను అన్నింటినీ ఒక తాటిపైకి తీసుకురావాలన్నారు. ఆలిండియా డిఫెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సి.శ్రీకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైల్వేలతోపాటు లాభాలు ఆర్జిస్తున్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలనూ కార్పొరేట్లకు అప్పగిస్తోందని విమర్శించారు. ఇప్పటికే అన్ని ఎయిర్‌పోర్టులను ప్రైవేటుపరం చేశారని, హార్బర్లు, పోర్టులను ఆదాని, అంబానీలకు కట్టబెట్టారని పేర్కొన్నారు. చివరకు సామాన్యునికి దగ్గరగా ఉండే ఎల్ఐసి, గ్రామాల్లో విస్తృతమైన సేవలు అందిస్తున్న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి విఆర్ఎస్‌ను అమలు చేశారన్నారు. గతంలో జాతీయాకరణ చేసిన సంస్థలన్నింటినీ మోడీ ప్రభుత్వం మిగతా 7లో

బిజెపి ఘోర పరాజయం

హర్యానాలో రెండు జిల్లాల్లో ఖాతా తెరవని కాషాయ పార్టీ

స్వతంత్రులదే హవా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

హర్యానా జిల్లా పరిషత్, పంచాయతీ సమితి ఎన్నికల్లో అధికార బిజెపి, జెజెపి ఘోర పరాజయాన్ని చవిచూశాయి. రైతుల పట్ల ఇక్కడి ప్రభుత్వం అనుసరించిన ఘోరమైన అణచివేత చర్యలకు తగిన గుణపాఠం నేర్పారు. 22 జిల్లా పరిషత్‌లలో 411 స్థానాలు ఫలితాలు వెల్లడయ్యాయి. 142 పంచాయతీ సమితిల్లో 3,081 స్థానాలకు 117 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 2,964 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 411 జెడ్‌పిటిసిలకు గాను బిజెపికి కేవలం 22 దక్కాయి. ఆప్‌కు 15, ఐఎన్ఎల్‌డికి 14 స్థానాలు వచ్చాయి. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై పోటీ చేయలేదు. స్వతంత్ర అభ్యర్థులు 357 స్థానాల్లో విజయం సాధించారు. వీరిలో సగానికి పైగా కాంగ్రెస్ బలపరిచిన వారే ఉన్నారు. జాట్, కిసాన్ ఉద్యమంలో ఉన్న రైతు నాయకులు ఎక్కువమంది విజయం సాధించారు. పంచకుల, సిర్సా జిల్లాల్లో బిజెపి ఖాతా కూడా తెరవలేదు. అంబాలా వంటి మరికొన్ని జిల్లాల్లో ఒకటి, రెండు స్థానాలతో అధికార బిజెపి సరిపెట్టుకుంది. గురుగ్రామ్‌లో నాలుగు స్థానాలతో బిజెపి సరిపెట్టుకుంది.

సీనియర్లను తిరస్కరించిన ప్రజలు

పానిపట్ ప్రజలు అనుభవజ్ఞులైన మాజీ కౌన్సిలర్లను తిరస్కరించారు. జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ అషు షేరా ఓడిపోయారు. మాజీ మంత్రి బిజేంద్ర కడియన్ సతీమణి సుశీలాదేవి కూడా ఓటమి పాలయ్యారు. కురుక్షేత్ర బిజెపి ఎంపి నయా బ్ సింగ్ సైనీ భార్య అంబాలా జిల్లా పరిషత్ వార్డ్ నంబర్ 4 నుంచి ఇండిపెండెంట్ చేతిలో ఓడిపోయారు.

స్వతంత్రులవైపే గ్రామీణం

2024లో లోక్‌సభ తరువాత అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లో బిజెపిని ఓడించిన తీరు ఆ పార్టీకి పెను సవాలుగా మారనుంది. రైతు ఉద్యమం నేపథ్యంలో బిజెపిపై పెల్లుబుకిన అసంతృప్తి ఇప్పటికీ అలానే ఉంది.

ఇండిపెండెంట్లకు బిజెపి తాయిలాలు

ఫలితాలు వెలువడిన వెంటనే అధికార బిజెపి, జెజెపి నేతలు స్వతంత్రులను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలను తీవ్రం చేశారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఈ పనిలో నిమగ్నమయ్యారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు ఇస్తామని ఆశచూపుతున్నారు.

రామ్‌దేవ్‌బాబా క్షమాపణలు

ముంబై : దుస్తులు వేసుకోకపోయినా మహిళలు అందంగా కనిపిస్తారంటూ వ్యాఖ్యలు చేసిన పతంజలి సంస్థ అధినేత, యోగా గురువు రామ్‌దేవ్‌బాబా దేశవ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబుకడంతో క్షమాపణ చెప్పారు. మహారాష్ట్ర మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసులకు స్పందించిన రామ్‌దేవ్ బాబా.. తన వ్యాఖ్యల పట్ల క్షమాపణలు తెలియజేసినట్లు కమిషన్ ఛైరపర్సన్ రూపాలీ చకాంకర్ ట్వీట్ చేశారు. రామ్‌దేవ్‌బాబా క్షమాపణ లేఖను కూడా పోస్ట్ చేశారు. “మహిళలను అగౌరవపర్చాలన్న ఉద్దేశం నాకు లేదు. సోషల్‌మీడియాలో వైరల్ అవుతోన్న వీడియో క్లిప్ పూర్తిగా వాస్తవం కాదు. అయినప్పటికీ.. ఎవరైనా బాధపడినట్లయితే నేను తీవ్రంగా చింతిస్తున్నా. నా వ్యాఖ్యల వల్ల బాధపడిన వారికి బేషరతుగా క్షమాపణలు తెలియజేస్తున్నా” అంటూ బాబా ఆ నోటీసులకు సమాధానమిచ్చారు. బాబా వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని ఢిల్లీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్వాతి మలివాల్‌సహా పలువురు ప్రముఖులు ట్విట్టర్ మాధ్యమంగా అడిగారు. పలు మహిళా, ప్రజా సంఘాలు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన నిర్వహించాయి.

ఉద్యోగుల పట్ల మంత్రి బొత్స వైఖరి సరికాదు : సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాల నేతలు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం తగదని, అవసరమైతే కాళ్లు పట్టుకునే నేర్పు ఉండాలని ఉద్యోగ సంఘాల నాయకులను ఉద్దేశించి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడాన్ని సిఐటియు రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు సోమవారం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.నరసింగరావు, ఎం.ఎ.గఫూర్ ప్రకటన విడుదల చేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఉద్యోగ, కార్మిక సమస్యలు పెరిగిపోతున్నాయని తెలిపారు. సమ్మె చేసే హక్కు, సమస్యలపై ధర్నాలు, ఆందోళనలు చేసే హక్కు ప్రజలకు ఉందని వివరించారు. షెడ్యూలు ఎంప్లాయీస్ 15 సంవత్సరాలు కనీస వేతన చట్ట సవరణ కోసం, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ఓపిఎస్‌పై పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నారని వివరించారు. స్కీమ్ వర్కర్లు కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగిస్తోందని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించరాదని శాసిస్తోందని విమర్శించారు. కాళ్లు పట్టుకునేలా ఉండాని మంత్రి బొత్సకు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలపట్ల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వైఖరి ఆయన అహంభావానికి నిదర్శనమని తక్షణం తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఉద్యోగులు అవసర మైతే కాళ్లపట్టుకోవాలని మాట్లడటం తగదని పేర్కొన్నాయి. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామనే హామీతో అధికారంలోకొచ్చి ఇప్పుడు ఉద్యోగుల తమకు లోబడి వుండాలనే ధోరిణితో వ్యవహరించడం సరైంది కాదని ఎఐటియుసి, ఎపిటిఎఫ్, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సోమవారంనాడు వేర్వేరుగా ప్రకటన విడుదల చేశారు.

అభివృద్ధి వికేంద్రీకరణపై ఒక్క అడుగూ వెనక్కి వేయం : మంత్రి బొత్స

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అభివృద్ధి వికేంద్రీకరణ తమ ప్రభుత్వ విధానమని, ఒక్క అడుగు కూడా వెనక్కు వేయబోమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ఇప్పటివరకు చెప్పిన వాదనతో సుప్రీం కోర్టు ఏకీభవించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాజధాని నిర్ణయించే అధికారం లేదనడం హాస్యాస్పదమని, రైతులతో చేసుకున్న ఒప్పందాలకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. రైతులతో ఒప్పందాల్లో రాజధాని అనే పదమే లేదు, భూముల అభివృద్ధి అని మాత్రమే ఉందని చెప్పారు. చంద్రబాబు హయాంలో అమరావతి ఎందుకు కట్టలేదని, తాత్కలిక సచివాలయం నిర్మాణానికి అడుగుకి రూ.పదివేలు ఖర్చు చేశారని విమర్శించారు. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, అమరావతిలో రైతులు ఎవరూ లేరని, రియల్ ఎస్టేట్ వ్యాపారులే ఉన్నారని విమర్శించారు. రేపే పరిపాలన రాజధాని ప్రారంభం కావచ్చని, కోర్టు ఆదేశాలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు.

మాజీ మంత్రి నారాయణ కేసు నేటికి వాయిదా

అమరావతి : టెన్త్ పేపర్ల లీకేజి ఆరోపణల కేసులో మేజిస్ట్రేట్ కోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ తెలుగుదేశం నాయకులు, మాజీ మంత్రి పి.నారాయణ వేసిన కేసు విచారణ మంగళవారానికి వాయిదా పడింది. చిత్తూరు తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు ఉత్తర్వులరీ ప్రకారం ఈ నెల 30న కింది కోర్టులో హాజరుకావాలని ఉత్తర్వులు ఉన్నాయని, గడువు దగ్గర పడుతున్నందున ఆ ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని నారాయణ తరపు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూద్రా కోరారు. విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నామని, అవసరమైతే కింది కోర్టు విధించిన గడువును పొడిగిస్తామని న్యాయమూర్తి జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు తెలిపారు.

వివేకా హత్య కేసు విచారణ బదిలీపై నేడు తీర్పు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు మరో రాష్ట్రానికి బదిలీపై మంగళవారం తీర్పు ఇవ్వనున్నట్లు సుప్రీం కోర్టు తెలిపింది. వివేక హత్య ప్రధాన నిందితుడు టి.గంగిరెడ్డి అలియాస్ ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు కోరుతూ సిబిఐ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. వివేకానందరెడ్డి హత్య కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ విచారణలో తీర్పు వెలువరించాల్సి ఉందని ధర్మాసనం గుర్తు చేసింది. ఈ కేసులో ఇప్పటికే విచారణ ముగిసింది. నేడు తీర్పు వెల్లడిస్తామని జస్టిస్ ఎంఆర్ షా తెలిపారు. ఆ తీర్పు అనంతరం గంగిరెడ్డి పిటిషన్ విచారణను శుక్రవారం చేపడతామని జస్టిస్ ఎంఆర్ షా అన్నారు. గంగిరెడ్డి తరపు న్యాయవాది బి. ఆదినారాయణరావు సోమవారం విచారణ చేపట్టాలని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. అందుకు అంగీకరించని ధర్మాసనం శుక్రవారమే విచారణ చేపడతామని స్పష్టం చేసింది.

సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ఆందోళన

పారిశుధ్య కార్మికులకు మద్దతుగా భిక్షాటన చేస్తున్న సిహెచ్ బాబూరావు, తదితరులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలని
పారిశుధ్య కార్మికుల భిక్షాటన

- పరిష్కరిస్తామన్న సిఆర్‌డిఎ కమిషనర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధాని పరిధిలో పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులతో సమానంగా వేతనాలివ్వాలని రాజధాని ఏరియా పారిశుధ్య కర్మికుల సంఘం ఆధ్వర్యాన కార్మికులు భిక్షాటన చేపట్టారు. పళ్లాలు చేతబట్టుకుని జీతాలు లేవని, బతకలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధాని పరిధిలోని పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలు జీతాలు ఇవ్వకపోవడంతో పిఎఫ్ కూడా బకాయిపడటంతో కార్మికులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. కొద్దిరోజులుగా తుళ్లూరు పరిధిలో ఆందోళనలు చేపట్టారు. అక్కడ సమస్యకు పరిష్కారం దొరక్కపోవడంతో సోమవారం విజయవాడలోని సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయం ముందు భిక్షాటన రూపంలో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకు మద్దతు ప్రకటించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ రాజధానిలో గ్రామాలను నిరంతరం శుభ్రం చేస్తున్న కార్మికులకు వేతనాలిచ్చే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇప్పటికి నాలుగు నెలల వేతనం ఇవ్వలేదని, జనవరి నుండి తొలిగిస్తామని చెబుతున్నారని, వారికి న్యాయం చేయాలని కోరారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి మరీ సేవల అందించిన కార్మికులను ఇలా ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే వారికి ఇవ్వాల్సిన బకాయిలు ఇప్పించడంతోపాటు, జనవరి నుండి కొనసాగిస్తామనే హామీ ఇవ్వాలని కోరారు. కుటుంబ సభ్యులందరికీ ఇఎస్ఐ కార్డు ఇవ్వాలని కోరారు. కార్మికులకు పనిభద్రత కల్పించాలని, వేధింపులు ఆపాలని కోరారు. కార్మికులకు నిలిపేసిన సామాజిక పెన్షన్లు ఇవ్వాలని కోరారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను మోసం చేస్తోందని అన్నారు. చట్టప్రకారం ఇవ్వాల్సిన వేతనాలనూ ఇవ్వడం లేదని, ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని వివరించారు. మున్సిపల్ ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ రాజధాని 29 గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పరుస్తున్న కార్మికులకు నాలుగు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని, పిఎఫ్ నెలనెలా సక్రమంగా చెల్లించడం లేదని అన్నారు. కార్మికుల కుటుంబ సభ్యులందరికీ కలిపి ఇఎస్ఐ కార్డులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ ప్రతి నెలా కార్మికుల జీతాల నుండి ఇఎస్ఐ, పిఎఫ్ పేరుతో వేతనంలో కోత విధిస్తున్నారని అన్నారు. వారికి మాస్కులు, ఐటి కార్డులు, కొబ్బరినూనె, సబ్బులు, యూనిఫాం కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ అధ్యక్షులు ఎం.భాగ్యరాజు, పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సుశీల, వేణు, నాయకులు సుఖవేణి, కొండమ్మ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరిస్తాం సిఆర్‌డిఎ కమిషనర్

ఆందోళన అనంతరం నాయకత్వం సిఆర్‌డిఏ కమిషనర్ వివేక్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. దీనికి స్పందించిన ఆయన కార్మికలు వేతనాల సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్మికులకు పంచాయతీరాజ్ నుండి వేతనాలు రావాల్సి ఉందని అన్నారు. దీనిపై నాయకులు బాబూరావు మాట్లాడుతూ సిఆర్‌డిఏ పరిధిలోనే పనిచేస్తున్నారని, ప్రత్యేకాధికారుల సూచనల మేరకు విధులు నిర్వహిస్తున్నారని తెలపగా, వేతనాల సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, కొనసాగించే అంశాన్ని ప్రభుత్వానికి రాస్తామని వివరించారు. సిఆర్‌డిఏ తరుపున జాయింట్ డైరెక్టర్ చిరంజీవి కార్మికులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

జ్యోతిబా పూలేకు సిఎం నివాళి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహాత్మా జ్యోతిబా పూలేకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. సోమవారం తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, ఎంపి మార్గాని భరత్‌రామ్ పాల్గొన్నారు.

వైసిపి కేంద్ర కార్యాలయంలో

తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మహాత్మా జ్యోతిభాపూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జోగి రమేష్ జ్యోతిభా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మరుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే కె పార్థసారథి, నవరత్నాల ప్రోగ్రామ్ వైస్ ఛైర్మన్ నారాయణమూర్తి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నారమల్లి పద్మజ పాల్గొన్నారు.

జ్యోతిబా పూలేకు నివాళులర్పిస్తున్న సిఎం జగన్

వాహనదారులను దారిమళ్ళిస్తున్న పోలీసులు

గిరిజన సంఘాల ముట్టడి నేపథ్యంలో
సిఎం ఇంటి సమీపంలో తీవ్ర ఆంక్షలు

- రోడ్లను దిగ్బంధించిన పోలీసులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బోయ, వాల్మీకీలను ఎస్‌టిల్లో కలిపే అంశంపై ఏకసభ్య కమిషన్ వేయడం సరికాదని, దీనివల్ల తమకు అన్యాయం జరుగుతుందంటూ పలు గిరిజన సంఘాలు, గిరిజన విద్యార్థి సంఘాల నాయకులు సిఎం ఇంటి ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో తాడేపల్లిలో ఉద్రిక్తత నెలకొంది, సోమవారం ఉదయం నుండే తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లే అన్ని రహదారులనూ పోలీసులు దిగ్బందించారు. తొలుత విజయవాడ రాణీగారితోట వారధి వద్ద బారికేడ్లతో తనిఖీలు చేపట్టారు. ఉదయం కొద్దిమంది గిరిజన సంఘం నాయకులు రాగా వారిని ఆదుపులోకి తీసుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో మరోసారి వస్తున్నారని తెలుసుకున్న పోలీసులు తాడేపల్లి వద్ద సిఎం ఇంటివైపు వెళ్లే మార్గాలన్నిటినీ మూసేశారు. అటువైపు స్థానికులను కూడా అనుమతించలేదు. ఉదయం అయితే ఐడికార్డులు చూపిస్తేనే పంపిస్తామని చెప్పడంతో ఉద్యోగాలకు వెళ్లేవారు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మణిపాల్ ఆస్పత్రి వద్ద ఫీడర్ రోడ్డులోకి వెళ్లే వాహనాలను దారి మళ్లించారు. అర్ధాంతరంగా ఎటు వెళ్లాలో తెలియక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు, మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో పాత చెక్‌పోస్ట్ సెంటర్లో పోలీసులు పూర్తిగా దారిని మూసేశారు. పాతూరు రోడ్డువద్దకు వెళ్లి తిరిగి రావాలని చెప్పడంతో స్థానికులు పోలీసులతో ఘర్షణకు దిగారు. దీంతో డిఎస్‌పి జోక్యం చేసుకుని బారికేడ్లు తొలగించి వారిని అక్కడ నుండి పంపించారు. సిఎం ఇంటికి కిలోమీటరు దూరంలోనూ పెద్దఎత్తున ఆంక్షలు అమలు చేస్తుండటంతో స్థానికులూ తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

‘ఉక్కు’పై పార్లమెంట్‌లో ప్రకటన

- పరిరక్షణ పోరాట కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

డిసెంబర్ ఏడు నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను కేంద్రం ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 655వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ట్రాఫిక్ విభాగం కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు జె.రామకృష్ణ, గంధం వెంకటరావు, డివి.రమణారెడ్డి మాట్లాడుతూ.. 2017 వేతన సవరణను సెయిల్ మాదిరి విశాఖ ఉక్కు కార్మిక వర్గానికి తక్షణమే అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నూటికి నూరు శాతం అమ్మాలనే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపేందుకు ముడి సరుకుల నిల్వలు పెంచాలని కోరారు.

సమగ్ర కౌంటర్ దాఖలు చేయండి

మొదటి పేజీ తరువాయి

367 (3)న అమలు చేశారు. డివిజన్ చేయాలనే ఉన్న నిబంధనను పట్టించుకోలేదు. స్పీకర్ తలలు లెక్కపెట్టారు. విభజనను ఏపి శాసనసభ, మండలి తిరస్కరించిన విషయాన్ని విభజన బిల్లులో కనీసం ప్రస్తావించలేదు దేశంలో అంతకు ముందెన్నడూ ఇలా జరగలేదు" అని తెలిపారు. జస్టిస్ నాగరత్న జోక్యం చేసుకొని చర్చకు వాతావరణం అనుకూలంగా ఉందా? అని ప్రశ్నించారు. ఉందిని ఉండవల్లి బదులివ్వగా, అప్పుడు ఉద్విగ్న పరిస్థితులున్నాయని మరో న్యాయవాది శ్రవణ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ 'విభజన జరిగి ఎనిమిదేళ్లకుపైగా అయింది. రాజ్యాంగబద్ధంగా ఇప్పుడు దానిని ఏం చేయలేం. అంతిమంగా మంచి, చెడు ఏం జరిగినా దానికి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే.' అని అన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 2కు వాయిదా వేస్తున్నామని ధర్మాసనం పేర్కొంది.దానికి వారం రోజుల ముందే కేంద్ర ప్రభుత్వం తన కౌంటర్ సమర్పించాలని ఆదేశించింది.

అమరావతి హైకోర్టు తీర్పులో ఐదు అంశాలపై సుప్రీం స్టే

మొదటి పేజీ తరువాయి

అధికారం ఎక్కడ ఉంటుందని ప్రశ్నించింది. అభివృద్ధి ఆశించిన భూములు వదులుకున్న 29 వేల మంది రైతులకు చట్టబద్ధంగా ఇచ్చిన హామీని ఎలా ఉల్లంఘిస్తారని ప్రశ్నించింది. సిఆర్‌డిఎ చట్టాన్ని అమలు చేయకపోతే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసినట్లు కాదా? అని అడిగింది. ఆ ప్రాంతంలో ఇప్పటికే ఖర్చు చేసినట్లు చెబుతున్న 50 వేల కోట్ల రూపాయల సంగతేంటని ప్రశ్నించింది. రైతులకు, వారి హక్కులకు, చట్టబద్ధమైన ఒప్పందాలకు ఏమి జరుగుతుంది? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తరపు న్యాయవాది రాజధాని నగరం అనే భావన రాజ్యాంగంలో లేదని చెప్పారు.

కర్నూలు ఎంత దూరం...?

హైకోర్టు ఏర్పాటు చేయతలిచిన కర్నూలు నగరం అమరావతికి, విశాఖపట్నంకు ఎంత దూరం ఉందని జస్టిస్ జోసెఫ్ ప్రశ్నించారు. అమరావతి నుండి 250 కిలోమీటర్లు, విశాఖపట్నం నుండి 550 కిలోమీటర్లని న్యాయవాది శ్యామ్ దివాన్ సమాధానం ఇచ్చారు. అయితే ఇది పూర్తిగా వికేంద్రీకరణే కదా అని అన్నారు. కేరళ వంటి రాష్ట్రాల్లో కూడా రాజధాని, హైకోర్టు వేర్వేరుగా ఉన్నాయని అన్నారు.జస్టిస్ నాగరత్న కూడా మధ్యప్రదేశ్‌లో కూడా అలాగే ఉందని తెలిపారు.

‘మొగల్తూరు ఆక్వా’ కాలుష్యాన్ని నివారించండి

- సిఎంకు పి.మధు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండల కేంద్రంలో వర్మ రొయ్యల ఫ్యాక్టరీ కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు కోరారు.ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సోమవారం ఆయన లేఖ రాశారు. ఈ కంపెనీ వ్యర్ధ జలాలను గొంతేరు నదిలోకి వదులుతోందని, దీంతో మత్స్య సంపద నాశనం అవుతోందని ఆయన పేర్కొన్నారు. గొంతేరు నది బాగా వెడల్పుగా ఉంటుందని, పలు గ్రామాల ప్రజలు దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వలకట్టు ద్వారా (చేపల వల) గతంలో రోజుకు 10 నుండి 20 వేల రూపాయిల చేపలు దొరుకుతుండేవని, ఈ సంవత్సరం 100 నుండి 200 రూపాయిలకు మాత్రమే దొరుకుతున్నాయని పేర్కొన్నారు. ఇదే విధంగా గొంతేరు నది పొడవునా మత్స్య సంపద మీద ఆధారపడిన వారి జీవనం ఈ కాలంలో దెబ్బతిందని తెలిపారు. ఈ నెల 25న గుంటపల్లవపాలెం, ముత్యాలమ్మ గుడి వద్ద మత్స్యకారులు వర్మ ఫ్యాక్టరీ వ్యర్ధజలాలు గొంతేరు నదిలోకి విడుదల చేయరాదంటూ ఆందోళన చేసినా ఫలితం కనిపించలేదని తెలిపారు. పొల్యూషన్ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ వర్మ కంపెనీ యాజమాన్యాన్ని కట్టడి చేయడం లేదని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. గొంతేరు నది సముద్రపు ఆటుపోట్ల వల్ల మత్స్య సంపద అభివృద్ధి చెందుతోందని, ఐదారు మండలాల్లో వేలాది ఎకరాల్లో చేపల సంపద ఉత్పత్తికి గొంతేరు నది నీరు ఉపయోగపడుతోందని తెలిపారు. అటువంటి నదిని కాలుష్యపూరితం చేస్తున్న మొగల్తూరు వర్మ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

జగనన్న ఇంటికి ఐదులక్షలు ఇవ్వాలి : సిపిఐ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్న కాలనీలలో నిర్మించే ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు తక్షణమే అప్పగించాలని డిసెంబర్ 5వ తేదీన సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు విజ్ఞాపనలు ఇవ్వనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) | Andhra | Corporation

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522510
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ని రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి ది. 27-05-2019 వరకు రావలసిన **బకాయి మొత్తము రూ. 2,49,48,428.79/- (అక్షరాలా రెండు కోట్ల నలభై తొమ్మిది లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 21-12-2022**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఋణగ్రహీత వివరములు : 1) మెస్సర్స్ అబ్బూరి ఇన్‌ఫ్రాటెక్, డి.నెం. 9/169, నర్సరావుపేట మెయిన్ రోడ్డు, కోమటినేనివారి పాలెం గ్రామం, నర్సరావుపేట జిల్లా - 522611. **ప్రొ॥ శ్రీ అబ్బూరి హనుమయ్య,** తండ్రి: చిన్న వెంకట సుబ్బయ్య, డి.నెం. 1-33, గోవిందపురం గ్రామం, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట జిల్లా - 522611. **2) శ్రీ అబ్బూరి శివ ప్రసాద్,** తండ్రి : అబ్బూరి హనుమయ్య, డి.నెం. 1-33, గోవిందపురం గ్రామం, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట జిల్లా - 522611. **3) అబ్బూరి సురేష్‌బాబు,** తండ్రి: అబ్బూరి హనుమయ్య, డి.నెం. 13-06-436/35, ఫ్లాట్ నెం. 301, సీతా అనీషా రెసిడెన్సీ, లక్ష్మీనగర్, రింగ్ రోడ్డు, మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, హైదరాబాద్-500028

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం. 1 : శ్రీ అబ్బూరి సురేష్‌బాబు మరియు అబ్బూరి శివ ప్రసాద్ గార్ల పేరిట నర్సరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట రోడ్డు, కావూరు గ్రామం మరియు పంచాయితీ, డి.నెం. 117/ఎఎ వద్ద 1.09 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** నాగభైరు శివకుమారి గారి భూమి, **దక్షిణం :** నర్సరావుపేట రోడ్డు, **పడమర :** తల్లూరి వెంకటస్వామి గారి భూమి. **ఉత్తరం :** నాయుడు రోశయ్య గారి భూమి. (**సేల్ డీడ్ నెం. 7624/2010, తేది : 13-09-2010**

రిజర్వుధర (రూ.) : 62,77,964/- ధరావత్తు ధర (రూ.) : రూ. 6,27,796/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 2 (ఎ) : శ్రీ అబ్బూరి హనుమయ్య గారి పేరిట నర్సరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట రోడ్డు, గోవిందపురం శివారు, గోవిందపురం పంచాయితీ, గోవిందపురం గ్రామం, డి.నెం. 663/ఎ-సి వద్ద ఎకరా 0.50 సెంట్ల విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ భూమి. **హద్దులు : తూర్పు :** కోమటినేని విశ్వానందం గారి భూమి, **దక్షిణం :** శ్రీరామమ్మ, **పడమర :** చల్లగుండ్ల సాంబయ్య గారి భూమి మరియు ఈ ఆస్తి దారుని భూమి, **ఉత్తరం :** సామినేని వెంకటేశ్వర్లు గారి భూమి. **సేల్ డీడ్ నెం. 15424/2008, తేది : 21-11-2008, సరిదిద్దబడిన డీడ్ నెం. 10280/2011, తేది : 17-06-2011**

(బి) : శ్రీ అబ్బూరి హనుమయ్య గారి పేరిట నర్సరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట రోడ్డు, కోమటినేనివారి పాలెం (గ్రామం), గోవిందపురం (శివారు), డి.నెం. 663/ఎ-బి వద్ద ఎకరా 1.03 సెంట్ల విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ భూమి. **హద్దులు : తూర్పు :** మక్కెన పూర్ణచంద్రరావు మరియు మద్దుకూరి శ్రీరాములు గార్లకు చెందిన భూమి, **పడమర :** మందర సుబ్బయ్య భూమి మరియు ఆర్ & బి రోడ్డు యొక్క నిర్దిష్ట పరిధి, **ఉత్తరం :** చల్లగుండ్ల వెంకటేశ్వర్లు గారి భూమి, **దక్షిణం :** షేక్ ఆలి సాహెబ్ గారి భూమి, **(సరిదిద్దబడిన డీడ్ నెం. 776/2016, తేది : 20-01-2011)**

రిజర్వుధర (రూ.) : 1,16,22,850/- ధరావత్తు ధర (రూ.) : రూ. 11,62,285/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 3 : శ్రీ అబ్బూరి హనుమయ్య గారి పేరిట నర్సరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలం, నర్సరావుపేట రోడ్డు, గంగన్నపాలెం గ్రామ పంచాయితీ, గోవిందపురం శివారు గ్రామం, డి.నెం. 663/ఎఎ వద్ద ఎకరా 0.96 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** అప్లికెంట్‌కి చెందిన భూమి (అబ్బూరి హనుమయ్య), **పడమర :** ఇంటూరు నాగేశ్వరరావు గారి భూమి, **ఉత్తరం : నారయ్యకి చెందిన భూమి, దక్షిణం :** నర్సరావుపేట నుండి చిలకలూరిపేట వెళ్ళు రోడ్డు, **(సేల్ డీడ్ నెం. 4519/2016, తేది : 31-03-2016)**

రిజర్వుధర (రూ.) : 43,20,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 4,32,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www. unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID:arb.vijayawada@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

తేది : 14-11-2022
ప్రదేశం : గుంటూరు

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

యూనియన్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ఆఫ్ ఇండియా | ఆంధ్రా Andhra | Corporation

ఇబ్రహీంపట్నం శాఖ
వి.టి.పి.యస్ రోడ్డు, సెక్యూరిటీ కాలని ఎదురుగ, ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా-521456. ఫోన్: 0866-2882268.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (యాక్ట్ 54 ఆఫ్ 2002 ప్రకారం) వారి నుండి
దిగువ వారికి

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

1)	ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) శ్రీ చింతా కోటేశ్వరరావు,** తండ్రి: శివ శంకర్ రావు, డి.నెం.14-125/2, ఫెర్రీ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. **2) శ్రీ కిలారు కిరణ్ కుమార్,** తండ్రి: రామ్ ప్రసాద్, ఫ్లాట్ నెం: 301, శ్రీ సాయి బాలాజీ టవర్స్, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. స్థిరాస్థి వివరములు: ఆంధ్రప్రదేశ్-521456, కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం, ఫెర్రీ, డి.నెం.14-125/2 లో 314.60 చ.గ.లలో భూమి మరియు నివాస ఇల్లు శ్రీ చింతా కోటేశ్వరరావు గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** యస్. భాస్కర్ రావు & ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర:** యస్. నాగ బసవయ్యకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఖాళీ స్థలం. **రిజర్వు ధర : రూ. 32,83,000/- (అక్షరాల ముప్పై రెండు లక్షల ఎనభై మూడు వేల రూపాయలు మాత్రమే)** **డిమాండ్ నోటీసు తేది: 31-01-2022,** **స్వాధీనత నోటీసు తేది: 16-04-2022.**
2)	ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) శ్రీ కరీముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్, డి.నెం. 21-152, ఫ్లాట్ నెం:104, శ్రీ బాలాజీ అపార్ట్‌మెంట్స్, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. **2) శ్రీ కరీముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్, **3) నజీరూన్ షేక్,** ఆర్.యస్.నెం. 91/బి, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం:103, కార్తికేయ రెసిడెన్సీ, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. ఆస్తి వివరములు: కృష్ణాజిల్లా-521456, ఇబ్రహీంపట్నం, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కార్తికేయ రెసిడెన్సీ, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్.యస్.నెం.91/1బి, డి.నెం.32-18లో మొత్తం 1176.03 చ॥గ॥లలో 58.8 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా గల నివాస ఫ్లాట్ నెం:103, ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై & లిఫ్ట్. **రిజర్వు ధర : రూ. 39,55,000/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే)** **డిమాండ్ నోటీసు తేది: 11-01-2022,** **స్వాధీనత నోటీసు తేది: 13-04-2022.**
3)	ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) మెస్సర్స్ యస్.కె మార్బుల్స్,** ప్రొప్రైటర్: నజీరూన్ షేక్, **2) శ్రీ కరీముల్లా షేక్,** తండ్రి: నన్నే సాహెబ్, **3) నజీరూన్ షేక్,** భర్త: కరీముల్లా షేక్, ఫ్లాట్ నెం:303, స్వర్ణ అపార్ట్‌మెంట్స్, వి.టి.పి.యస్ రోడ్, ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. ఆస్తి వివరములు: కృష్ణాజిల్లా-521456, ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం గ్రామం & గ్రామపంచాయతి, వెటర్నరి హస్పిటల్ దగ్గర, మసీదు వీధి, ఆర్.యస్.నెం.91/11, డి.నెం.21-170లో 242 చ॥గ॥లలో గల నివాస ఫ్లాట్ ఈ దిగువ హద్దులలో **తూర్పు:** యం. సరస్వతి గారి ఆస్తి, **పడమర:** షేక్ మీర షరీఫ్ ఇతరులకు అమ్మిన ఆస్తి, **ఉత్తరం:** సి.హెచ్. ఆనందరావు, **దక్షిణం:** రోడ్డు. **రిజర్వు ధర : రూ. 50,09,000/- (అక్షరాల యాభై లక్షల తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)** **డిమాండ్ నోటీసు తేది: 16-06-2021,** **స్వాధీనత నోటీసు తేది: 16-04-2022.**
4)	ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) మెస్సర్స్ కార్తిక జనరల్ స్టోర్స్,** ప్రొ: శ్రీ కన్న విజయ శంకర్, **2) శ్రీ కన్న విజయ శంకర్,** తండ్రి: రామకృష్ణ, డి.నెం.14-193, ఫెర్రి మెయిన్ రోడ్డు, ఇబ్రహీంపట్నం-521456. **3) శ్రీ చింతా కోటేశ్వరరావు,** తండ్రి: శివశంకర్ రావు, డి.నెం. 14-125/2, ఫెర్రీ ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్ర ప్రదేశ్-521456. ఆస్తి వివరములు: కృష్ణాజిల్లా-521456, ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం గ్రామం & గ్రామపంచాయతి, పి.యస్.బి ఏటియం దగ్గర, ఆర్.యస్.నెం. 207/3ఏ, డి.నెం.14-193లో 535 చ॥గ॥లలో గల నివాస షెడ్డ్ ఈ దిగువ హద్దులలో **తూర్పు:** తూర్పు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** శృంగారపు వెంకట సుబ్బారావు గారి ఆస్తి, **దక్షిణం:** రోడ్డు. **రిజర్వు ధర : రూ. 66,68,000/- (అక్షరాల అరవై ఆరు లక్షల అరవై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)** **డిమాండ్ నోటీసు తేది: 08-04-2021,** **స్వాధీనత నోటీసు తేది: 11-01-2022.**

విషయం: SARFAESI Act (Act 54 of 2002) క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు తనఖా పెట్టిన మీకు చెందిన పైన వివరించిన ఆస్థి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.
పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద **డిమాండ్ నోటీసు** పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.
పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, పై ఆస్థిని స్వాధీనపరచుకోవడమైనది.ఆస్థిని స్వాధీనం చేసుకొన్నప్పటికీ, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇబ్రహీంపట్నం శాఖ** కు మీరు బకాయి పడిన మొత్తమును చెల్లించలేదు.
అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 దినముల తర్వాత పై ఆస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా **రిజర్వు ధర** కు గాని అంతకంటే ఎక్కువకు గాని విక్రయించబడును.
వేలం తేది, సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరములు అమ్మకం ప్రకటన ద్వారా విడిగా జారీచేయబడును మరియు అత్యధిక ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తిని విక్రయించబడును. ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్ పొందడం ద్వారా ఎవరైనా వ్యక్తులకు ఆస్తిని విక్రయించే ప్రతిపాదన మీకు ఏదైనా ఉన్నచో, ఆ విషయమును లెటర్ / ప్రకటన స్వీకరించిన తేది నుండి 07 దినములలోగా మాకు తెలియపరచవలెను. మీరు అట్లు తెలియపరచినచో మీకు అటువంటి ప్రతిపాదన ఏది లేదని భావించి, పైన సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా సదరు ఆస్థిని విక్రయించుటకు సిద్ధపడి తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ మీరు చెల్లించవలసిన బకాయి మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతరత్రా వ్యయములు **పైన తెలిపిన డిమాండు నోటీసు** తేదిలలో సూచించబడినవి. అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీ లోగా చెల్లించనిచో, ఇందు షెడ్యూలులో తెలిపిన ఆస్థిపై అమ్మకమునకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవని ఇందుమూలముగా మీకు సూచించడమైనది. (సెక్షన్ 13 (8) చట్టం ప్రకారం విడిపించుకునే హక్కు కలదు)

తేది : 25-11-2022
ప్రదేశం : ఇబ్రహీంపట్నం

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రయివేటీకరణతో
రిజర్వేషన్ల ఎత్తివేతకు కేంద్రం అడుగులు

మతతత్వ బిజెపి విధానాలను వ్యతిరేకంగా కేరళలో పోరాటాలు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

'ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణతో రిజర్వేషన్ల ఎత్తివేతకు బిజెపి ప్రభుత్వం అడుగులు వేసింది. మతతత్వ అజెండాతో ముందుకు పోతుంది. మతతత్వ విధానాలను కేరళ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. డిజిటల్ ఎడ్యుకేషన్ లోనూ కేరళ ముందుంది. సాంకేతిక విద్యను పేదలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడుతోంది' అని కేరళ రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, దళిత సోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ అధ్యక్షులు కె.రాధాకృష్ణన్ అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ సందర్భంగా కర్నూలు విచ్చేసిన ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు.

డిఎస్ఎంఎం పోరాటాలు ఎలా ఉన్నాయి?

మంత్రి : డిఎస్ఎంఎం ఒక సంఘం కాదు. ప్రతి రాష్ట్రంలో కుల వివక్ష వ్యతిరేక సంఘాలు ఉన్నాయి. వాటన్నిటినీ కలిపే వేదికే డిఎస్ఎంఎం. జాతీయ స్థాయి ఆందోళనలను డిఎస్ఎంఎం చేపడుతుంది. బీహార్‌లోని బొగుసొరయాలో వచ్చే నెలలో ఆలిండియా రెండో కాన్ఫరెన్స్ జరగనుంది. అందులో ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నారు.

దేశంలో ఎలాంటి వివక్ష ఉంది?

మంత్రి : దేశంలో కులం అనేది అంతరాలను సూచిస్తోంది. 75 ఏళ్ల స్వాతంత్రం తరువాత కూడా ఇప్పటికీ కులవివక్ష కొనసాగుతోంది. చివరికి నీటి పాత్రలను తాకడానికి కూడా కులం అడ్డు వస్తోంది. వివక్షను తీవ్రం చేసేందుకు బిజెపి ప్రయత్నాలు సాగిస్తోంది. హిందూ దేశ సాధనే ఆర్ఎస్ఎస్ అజెండా. మనుస్మృతి ఆధారంగా పాలన సాగుతోంది. ఒకే దేశం, ఒకే భాష, ఒకే నాయకుడు, ఒకే విధానం ఇవన్నీ మనుస్మృతి అమలులో భాగమే. మనుస్మృతి అమలుకు రాజ్యాంగం అడ్డు వస్తుండడంతో రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారు.

రిజర్వేషన్ల ఎత్తివేతకు ఎలాంటి ప్రయత్నాలు సాగుతున్నాయి?

మంత్రి : రిజర్వేషన్లు ఎత్తేయాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చెబుతున్నారు. రిజర్వేషన్ల వల్లే దళితులు, గిరిజనులు విద్య, ఉద్యోగం, ఎన్నికల్లో ముందుకు వెళ్లేందుకు సాధ్యమవుతోంది. ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణతో రిజర్వేషన్ల ఎత్తివేతకు తొలి అడుగు పడింది. ప్రయివేటు సంస్థల్లో రిజర్వేషన్లు ఉండవు. అలా క్రమంగా రిజర్వేషన్లు తీసేస్తారు.

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం నిర్వీర్యం అవుతోంది కదా. దాని గురించి ఏమంటారు?

మంత్రి : 1989లో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం పార్లమెంట్‌లో ఆమోదం పొందితే అది చట్టంగా 1995లో వచ్చింది. అట్రాసిటీ చట్టంలోని కొన్ని క్లాజులను తీసివేశారు. అది మతతత్వ శక్తులకు అనుకూలంగా మారనుంది. వివక్ష చూపేవారిని చట్టం నుంచి శిక్షపడకుండా తప్పించేందుకు ప్రయత్నం జరుగుతోంది. దానిపై దేశ వ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఎన్‌డిఎలోని కొన్ని పార్టీలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. కేరళలో అట్రాసిటీ లేకుండా కొనసాగుతోంది.

కేరళలో వివక్ష నిర్మూలన ఎలా సాధ్యం అయింది?

మంత్రి : ఒకప్పుడు దేశంలో ఎక్కడా లేనంతగా కేరళలో వివక్ష ఉండేది. ఆ సమయంలో చాలామంది సంస్కర్తలు సమాజాన్ని వివక్ష లేకుండా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు చేశారు. పలు రాష్ట్రాల నుండి కూడా వచ్చి కేరళలో ఉద్యమాలు నిర్వహించారు. అదే సమయంలో స్వాతంత్ర పోరాటంతో కమ్యూనిస్ట్ ఉద్యమం రావడంతో వివక్ష లేకుండా పోయింది. ఎస్‌సి, ఎస్‌టిలు తమ పిల్లలకు చదువు చెప్పించకపోతే పనులకు రామని నిరసన తెలిపారు. దీంతో, అట్టడుగు వర్గాల పిల్లలు కూడా చదువులో రాణిస్తున్నారు. అందరూ అక్షరాస్యులయ్యారు.

'ప్రజాశక్తి'తో కేరళ సంక్షేమ శాఖ మంత్రి, డిఎంఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణన్

కేరళలో ఎలాంటి పథకాలు అమలవుతున్నాయి? అభివృద్ధి ఎలా ఉంది?

మంత్రి : ఎప్పుడు వామపక్ష ప్రభుత్వం వచ్చినా కొత్త ప్రణాళికలతో ముందుకు వెళుతోంది. పేదలకు విద్య, భూమి, ఇల్లు, ఉపాధి వంటి వాటి కోసమే ఒక శాఖ పని చేస్తోంది. కేరళలో గిరిజన ప్రాంతాల్లోనూ డిజిటల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. కనెక్టివిటీలేని ప్రాంతాలను గుర్తించి కనెక్టివిటీ సౌకర్యం కల్పించాం. ఇంకా 204 ప్రాంతాలకు కనెక్టివిటీ సౌకర్యం ఇవ్వాల్సి ఉంది. ఆరు నెలల్లో అది కూడా పూర్తవుతుంది. రాష్ట్రంలో 33 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు నడుస్తున్నాయి. ఎస్‌సి, ఎస్‌టిల కోసం పైలట్, సివిల్ సర్వీస్, విదేశీ విద్య కోసం శిక్షణ ఇస్తున్నాం. పైలట్, విదేశీ విద్య కోసం ఒకొక్కరికి రూ.25 లక్షలు ఖర్చు చేస్తున్నాం. గతేడాది గిరిజనులు ఆరుగురు పైలట్లుగా ఎంపికయ్యారు.

కేరళలో దళితులు కూడా పూజారులుగా ఉన్నారు. దానిపై మీరేమంటారు?

మంత్రి : దళితులకు దేవాలయ ప్రవేశం కృష్ణ పిళ్లై కల్పించారు. ఆయన నాయర్ కులానికి చెందిన వారు కావడంతో నాయర్ కులస్తులు ఆయనను తీవ్రంగా కొట్టారు. 'నేను దమ్మున్న నాయర్‌ను ఆలయంలో గంట కొడతాను. ఎంగిలి తినే నాయర్లు నా వీపును కొడుతున్నారు' అని చేసిన వ్యాఖ్యలకు వారు కొట్టడం ఆపేశారు. ఆ కాలంలో దళితులను గుడి ముందు కూడా నడవనిచ్చేవారు కాదు. ఇప్పుడు అదే గుడిలో వారు పూజారులుగా ఉన్నారు. సమాజ మార్పుతో ఇది కేరళలో సాధ్యమైంది.

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

Finkurve Financial Services LTD. through his facilitated partner **Augmont Gold Tech Pvt. Ltd.** వారి వద్ద తనఖా పేట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: **02.12.2022** వ సమయం **10** గంటలకు **CMS INFO SYSTEMS LTD. Ground Floor, DR. No. 4-4-156, Chandhra Mauli Nagar, 6th Length, Guntur - 522 007.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

NARSARAOPET BALAJI : LRKTT418.
RSR ASSOCIATE : RSR -04287, RSR -77625.

For More Details, Contact:
Ramprasad Nandipati, Mob. 9246482477
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

చిట్‌ఫండ్స్‌లో లోపాలు గుర్తించాం

- రిజిస్ట్రేషన్లశాఖ ఐజి రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చిట్‌ఫండ్ కంపెనీలు రెగ్యులర్‌గా నడుస్తున్నాయా లేదా అని నిరంతరం తనిఖీలు జరుగుతూ ఉంటాయని రిజిస్ట్రేషన్లశాఖ ఐజి రామకృష్ణ తెలిపారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. తనిఖీల్లో భాగంగా అక్టోబరులో మూడు విడతలుగా 35 చిట్‌ఫండ్ కంపెనీల్లో తనిఖీలు చేశామని తెలిపారు. ఈ తనిఖీల్లో ప్రధాన తప్పిదాలు కొన్ని వెలుగులోకి వచ్చాయని వివరించారు. రిజిస్ట్రేషన్ లేకుండా కొన్ని చిట్‌ఫండ్ కంపెనీలు నడుపుతున్నారని వివరించారు. రిజిస్ట్రేషన్ లేకుండా కొన్ని కంపెనీలు నడుస్తున్నట్లు తెలిపారు భీమవరంలో ఒక కంపెనీకి రిజిస్ట్రేషన్ లేదని తెలిసిందన్నారు. 1982 చిట్‌ఫండ్ కంపెనీ రూల్స్‌లో సెక్షన్ 12లో ప్రకారం చిట్ కంపెనీ మరో వ్యాపారం చేయడానికి వీల్లేదని పేర్కొన్నారు. డబ్బును ఆ సంస్థకు మాత్రమే వాడాలని, పక్క చిట్‌ఫండ్‌కు వాడటానికి వీల్లేదని పేర్కొన్నారు. కంపెనీ డబ్బును అనుమతి పొందిన అకౌంటులోనే ఉంచాలని పేర్కొన్నారు. చాలా సందర్భాల్లో డబ్బును వేర్వేరు బ్రాంచీలకు, చిట్ గ్రూపులకు వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వివరించారు. పాట పాడిన తరువాత ఏడు రోజుల్లో డబ్బులు ఇవ్వాలని, ఇవ్వని పక్షంలో సెకండ్ ఎకౌంట్లో ఉంచి నెలవారీ జమలకోసం వాడుకోవాల్సి ఉంటుందని వివరించారు. ష్యూరిటీ చూపించినా డబ్బు ఇవ్వడం లేదని తెలిపారు. నవంబరు 15న మార్గదర్శి చిట్‌ఫండ్‌లో తనిఖీలు చేశామని వివరించారు. 2354 రన్నింగ్ చిట్ గ్రూపులు ఉన్నాయని, 1,04,789 సభ్యులు ఉన్నారని వివరించారు. మొత్తం రూ.272 కోట్ల చిట్స్ నడుస్తున్నాయని పేర్కొన్నారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్ మేనేజర్లకు ఎటువంటి పవర్లు లేవని, చెక్‌పవర్ లేదని, బ్యాంకు ఎకౌంట్, సెకండ్ ఎకౌంట్ వివరాలూ తెలియదని చెప్పారని, ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని తెలిపారు. సిబ్బంది సహకరించక పోవడంతో ఎటువంటి సమాచారమూ సేకరించ లేకపోయామని వివరించారు. డాక్యుమెంట్లు ఏమిటని అడిగితే తమకు తెలియదని సమాధానం ఇస్తున్నారని పేర్కొన్నారు. పూర్తిగా సమాచారం లేకపోవడం అంటే ప్రజల డబ్బుకు భద్రత లేనట్లేనని వివరించారు. చిట్‌డబ్బుకు రిసీప్ట్ ఇస్తున్నారని, దీనిపైనా ఫోర్‌మెన్లకు పూర్తి సమాచారం లేదని పేర్కొన్నారు. మార్గదర్శి చిట్స్ హెడ్ క్వార్టర్ ఎపిలో లేదని తెలిపారు. చిట్‌ఫండ్స్‌లో ప్రతిఏడాది తనిఖీలు చేస్తున్నామని, వచ్చిన సమాచారం మేరకు ముందుకు వెళుతున్నామని అవసరమైతే సుమోటోగా కూడా చర్యలు తీసుకుంటామని వివరించారు.



టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి విక్రయానికి సంబంధించిన విక్రయ నోటీసు
(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1) క్రింద)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1)కు సంబంధించిన నిబంధనలతో పాటు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క ఆధీకృత అధికారి తీసుకున్న భౌతిక స్వాధీనం 20.12.2022న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం 20.12.2022న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎండి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ ఆధీకృత అధికారికి 19.12.2022, సా.5గం.ల లోపు సమర్పించాలి. బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.
క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత (లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు (లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ ధర	బయానా మొత్తం
1.	10056428	శ్రీ బల్లి వికాస్ (రుణగ్రహీత) శ్రీ. బల్లి నాగేశ్వరరావు (సహ-రుణగ్రహీత)	రూ. 23,28,905/- (ఇరవై మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే) మరియు 27.04.2021	రూ.15,02,000/- (పదిహేను లక్షల రెండు వేల రూపాయలు మాత్రమే)	రూ.1,50,200/- (ఒక లక్షా యాభై వేల రెండు వందల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్: ఎపి., కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ మైలవరం-521 230, రెడ్డిగూడెం మండలం, పటనగులూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఎస్‌సి వీధి వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.125/2, సబ్ డివిజన్ తర్వాత ఆర్.ఎస్.నం.125/2సి, డో.నం.1-153/ఎ వద్ద ఒక మేరకు ఎసి. 0.14 సెంట్లు బయటకు ఎసి. 0.33 సెంట్లతో అన్నీ సౌలభ్య హక్కులు. ఆర్‌సిసి రూఫ్ భవనంతో గ్రౌండ్ మరియు 1వ అంతస్తు ఉన్న కట్టుదిట్టమైన: అంశం నం.1: పరిధి 150 చ.గజాలు కట్టుదిట్టమైన: తూర్పు: డ్రైనేజి కాలువ, దక్షిణం: బల్లి ఫ్రాన్సిస్ మరియు ఇతరుల ఆస్తి, పడమర: బస్ షెల్టర్, ఉత్తరం: ఎన్‌జిఎస్‌వై రోడ్డు, అంశం నం.2: పరిధి 150 చ.గజాలు. కట్టుదిట్టమైన: తూర్పు: ఆరెటమ్మ కాలువ, దక్షిణం పిఎన్‌జిఎస్‌వై రోడ్డు, పడమర: కొల్లు కొనమ్మ స్థలం, ఉత్తరం: మిక్కిలి జాన్ స్థలం. అంశం నం.1 మరియు 2 మొత్తం 300 గజాలు. ప్రతిపాదిత నిర్మాణంతో కూడిన స్థలం.

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు అహ్వానించడమైనది
రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'అధీకృత ఆఫీసర్‌కు టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.
ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను:
నోట్: ఇ-వేలం 20.12.2022న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ https://bankauctions.in ద్వారా జరుగుతుంది.

నియమాలు మరియు నిబంధనలు:
1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లి ఒకసారి వేలం కొరకు ఉంచబడును. **2)** ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. **3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయాలు) 4)** ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎంపిఎస్ ద్వారా ఇఎండి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును. **5)** అధికృతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షిణత అనుమతించుట అధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. 6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకంను వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'అధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. **7)** ఆస్తి యొక్క తనిఖీ **13-12-2022న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో** చేపట్టవచ్చును. **8)** కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'అధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటి ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది. 9) పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను అస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా అధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను. 10) పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటి ద్వారా ఆస్థిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్థి దావాలు కోల్పోవలసి ఉంటుంది. **11)** ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు: నిల్. ఆస్తికి పెట్టబడిన క్లైయింలు ఏవేని ఉన్నట్లయితే మరియు దీని స్వభావం మరియు విలువపై కలిగియున్న ఏదేని ఇతర తెలిసిన వివరాలు : లేవు. పైవి కాక ఇతరములు ఏవీలేవు. **12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్. 4క్లోజర్, బ్లాక్ నం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038, దీని కోర్డినేటర్స్ శ్రీ. యు సుబ్బారావు, మొబైల్ నం.8142000061** subbarao@bankauctions.in **లేదా మనీష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి-** Manish.Bansal@tatacapital.com ని సంప్రదించవచ్చు. ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం.9999078669 లో పంపండి. **13)** 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది. 14) **పై వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్** https://bit.ly/3AR0RLB **లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.** దయచేసి గమనించండి టిసిహెచ్ఎఫ్ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 29.11.2022
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఆర్థిక బకాయిలు చెల్లించాలని
30న రాష్ట్ర స్థాయి ధర్నా

- యుటియఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్, ఏపిజిఎల్ఐ, డిఏ అరియర్లు, సరెండర్ లీవులు, సిపిఎస్ ఉద్యోగుల కాంట్రిబ్యూషన్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ తదితర పెండింగ్ బకాయిలు చెల్లింపు 30వ తేదీన ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్‌లో రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహించనున్నట్లు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. పిఆర్‌సి చర్చల సందర్భంగా పిఎఫ్, ఏపిజిఎల్ఐ, డిఏ అరియర్లు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలు సుమారు రూ.650 కోట్లు పెండింగ్ బకాయిలు ఉన్నాయని, వాటిని సత్వరమే చెల్లించాలని ఉద్యోగ సంఘాలు కోరగా దశలవారీ చెల్లింపు చేపడతామని ప్రభుత్వ ప్రతినిధులు హామీనిచ్చారని తెలిపారు. మొత్తం బకాయిలు 2022 మార్చిలోగా చెల్లిస్తామని మంత్రివర్గ ఉపసంఘం సమక్షంలో ఆర్థికశాఖ అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. మార్చి 2022 వరకు ఉన్న పిఎఫ్ బకాయిలను మాత్రమే చెల్లించారని, మరే బకాయీ చెల్లించలేదని పేర్కొన్నారు. ఉద్యోగులు వారి పిల్లల చదువులు, వివాహాలు, కుటుంబసభ్యుల వైద్యచికిత్స తదితర కారణాలతో దరఖాస్తు చేసిన పిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్లు, పార్ట్‌ఫైనల్స్ మంజూరైనప్పటికీ సకాలంలో ఖాతాలకు సొమ్ము జమకాకపోవడంతో అవసరాలు తీరక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మంజూరైన మొత్తాలు వెంటనే వారి ఖాతాల నుండి తగ్గించడం వల్ల లక్షలాది రూపాయలు వడ్డీ కోల్పోతున్నారని వివరించారు. అవసరాల నిమిత్తం క్లయిమ్ చేసిన సరెండర్ లీవులూ చెల్లించడం లేదని, చివరకు సిపిఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటాలూ చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు పెట్టిందని తెలిపారు. మార్చి 2022 నుండి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలన్నీ కలిపి రూ.1826 కోట్లకు పైగా పేరుకుపోయాయన్నారు. వాటిని వెంటనే విడుదల చేసి ఉద్యోగుల అవసరాలు తీర్చాలని పలుమార్లు ఆర్థికశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడంతో ఉద్యమబాట పట్టాల్సి వచ్చిందని వివరించారు.

ఈ నెల 22వ తేదీన అన్ని ఉమ్మడి జిల్లా కలక్టరేట్ల వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు చేసినా అధికారులలో స్పందన లేదని, దీంతో 30వ తేదీన వేలాదిమందితో రాష్ట్రస్థాయి ధర్నా చేపడుతున్నట్లు వారు తెలిపారు. అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం, ఆర్థిక శాఖ అధికారులు స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయక తప్పదని హెచ్చరించారు. ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమేనని వారి సంక్షేమమూ రాష్ట్ర ప్రభుత్వం చూడాల్సి ఉందని కోరారు.

నకిలీ సిబిఐ అధికారి అరెస్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిబిఐ అధికారిని అంటూ డబ్బులు వసూలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొవిరెడ్డి శ్రీనివాస్‌ను సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. ఆయన విశాఖపట్నంలో చిన వాల్తేరుకు చెందిన కొమిరెడ్డి శ్రీనివాస్‌ను సోమవారం సిబిఐ అధికారులు అరెస్టు చేసి, ఆయన రాజకీయ సంబంధాలను దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీలోని తమిళనాడు భవన్‌లో నకిలీ సిబిఐ అధికారిని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) అరెస్టు చేసింది. నిందితుడు తనను తాను సిబిఐ ప్రధాన కార్యాలయంలో సీనియర్ అధికారినని, రిటైర్డ్ ఐపిఎస్ అధికారిగా చెప్పుకుంటున్నారని తెలిపింది. కస్టడీలోకి తీసుకున్న నకిలీ సిబిఐ అధికారి కొవిరెడ్డి శ్రీనివాస్‌కి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాజకీయ కారిడార్లు, అధికార యంత్రాంగంలో మంచి పట్టు ఉందని సిబిఐ పేర్కొంది. నిందితులు లక్షలు, కోట్ల రూపాయల డీల్స్ చేసినట్లు వెలుగులోకి వచ్చిందని తెలిపింది. నిందితుడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు తన మొబైల్ ఫోన్, వాట్సాప్ ప్రొఫైల్ పిక్చర్‌లో సిబిఐ, ఐపిఎస్ లోగోను ఉంచినట్లు విచారణలో తేలింది. నకిలీ ఐపిఎస్, ఆయన కారుతో సహా పలు కీలక పత్రాలు, వస్తువులను సిబిఐ స్వాధీనం చేసుకుంది.

కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం కోర్టు నోటీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్‌ల ఇవ్వాలని దాఖలైన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. జయఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది.

FORM NO.14
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/54/2020 — 23-11-2022

Canara Bank (e-Syndicate Bank), Gandhi Nagar Branch, Vijayawada, Krishna District
Versus
M/s Ravi Supply And Co. & Others

To
(CD-4): **Sri T Nagamalleswara Rao, S/o Ramesh,** 41-24-5, Ganganamma Temple Street, Brahmarambapuram, Krishna Lanka, Vijayawada.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/100/2017 an amount of Rs.63,90.640.53ps. (Rupees Sixty Three Lakhs Ninety Thousand Six Hundred Forty and Paise Fifty Three Only) along with pendentellite and future interest @ 15.75% p.a. with yearly rests w.e.f. 19/01/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **11/01/2023** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 23/11/2022
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖ కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక, భవానీపురం, విజయవాడ-520012.

అనుబంధం IV రూల్ 8(1) చూచుట
స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువసంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద మరియు యొక్క సెక్షన్ 13(12) (3) & ఆర్/డబ్ల్యు రూల్ 8 & 9 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం, **16.09.2022 తేదీన డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. **లోను ఎ/సి నం. 4440573,** పిలువబడిన దరఖాస్తుదారులు/సహ-దరఖాస్తుదారులు/హామీదారులు, **1. హోటల్ అన్నపూర్ణ,** 54-9-6 100 అడుగుల రోడ్డు, 2వ క్రాస్, సాయి హోటల్ వద్ద, ఆటోనగర్, విజయవాడ- 520007, ఆంధ్రప్రదేశ్. **2) మనోహర్ మువ్వ,** 59ఎ-21/6-1/1, 2ఎఫ్-301, శ్రీ సిరి మాన్‌సూన్ అపార్ట్‌మెంట్, ఆర్‌ఆర్ గార్డెన్స్, విజయవాడ-520007, ఆంధ్రప్రదేశ్. **3) ఓగిరాల జ్యోతి,** 59ఎ-21/6-1/1, 2ఎఫ్-301, శ్రీ సిరి మాన్‌సూన్ అపార్ట్‌మెంట్, ఆర్‌ఆర్ గార్డెన్స్, విజయవాడ-520007, ఆంధ్రప్రదేశ్. నోటీసులో పేర్కొన్న ఎమొత్తాన్ని చెల్లించడానికి రూ॥ **48,56,612/- (నలభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల ఆరు వందల పన్నెండు రూపాయలు మాత్రమే)** 12.09.2022 నాటికి పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని నోటీసు జారీ చేయడమైంది.
దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారులు/హామీదారుడు, మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యు రూల్ 8 మరియు 9 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థిని **25 నవంబర్, 2022** వ తేదీన దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకున్నాడు.
ముఖ్యంగా దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్‌కు 12.09.2022 నాటికి **రూ. 48,56,612/- (నలభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల ఆరు వందల పన్నెండు రూపాయలు మాత్రమే)** మరియు దానిపిమ్మట వడ్డీ చెల్లించి జరుపవచ్చు.
దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారులు/హామీదారుడు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.
స్థిరాస్తి వివరణ: సెక్యూరిటీస్ యొక్క షెడ్యూల్-1: కృష్ణాజిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ పరిధిలో, పటమట వద్ద ఉన్న అవిభక్త మరియు పేర్కొబడని ఉమ్మడి వాటా 41.17 చ.గజాలు. మొత్తం పరిధి 411.7 చ.గజాలు. ఆర్.ఎస్. 149/2, 165/1, డో.నం.59ఎ-21/6-1/1 దానికి అనుబంధమైన అన్నీ సౌలభ్య హక్కులతో సహా షెడ్యూల్-ఎ సరిహద్దులు: ఉత్తరం: శ్రీ బాలాజీ టవర్స్ యొక్క ఆస్తి-75.0 చ.అడుగులు., దక్షిణం: మండవ రామకోటేశ్వరరావు యొక్క ఆస్తి-75.0 చ.అడుగులు., తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు-49.5 చ.అడుగులు., పడమర: తంగిళ్లమూడి సత్యనారాయణ మరియు తంగిళ్లమూడి వీర రాఘవయ్య యొక్క ఆస్తి-49.5 చ.అడుగులు.
సెక్యూరిటీస్ యొక్క షెడ్యూల్ 2: కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికారపరిధిలో ఉన్న శ్రీ సిరి మాన్షన్ పేరు మరియు శైలి ఉన్న రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్ ఫ్లాట్ నం.301 (2 బెడ్‌రూం) లో నిర్మించబడిన పరిధి 936 చ.అడుగులు., 2వ అంతస్తు కామన్ ఏరియా 50 చ.అడుగులు.తో పాటు, పార్కింగ్ ఏరియా 60 చ.అడుగులు. మరియు కామన్ మెట్లతో కలిసి దానికి అనుబంధమైన అన్నీ సౌలభ్య హక్కులు ఉన్న కట్టుదిట్టమైన: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.

తేది: 25.11.2022
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
आन्ध्रा Andhra | कार्पोरेशन Corporation
(A Govt. of India Undertaking)
పసుమర్రు బ్రాంచి
కళామందిర్ సెంటర్ దగ్గర, చికలూరిపేట-522616
టెలిఫోన్ నెం.08647-253043

(సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/రూల్ 8(6)మేరకు)
రుణగ్రహీతకు (30 రోజుల గడువుతో) స్థిరాస్తి విక్రయ నోటీసు

ఫ్రమ్:
ఛీఫ్ మేనేజర్, అధీకృత అధికారి
పసుమర్రు బ్రాంచి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రుణగ్రహీత **1. మెస్సర్స్ వాసీ ఫిట్‌నెస్ అండ్ బ్యూటీ (తరపున దాని భాగస్వాములు,** ఫ్లాట్ నెం.56-సి, 56-డి, 2వ ఫ్లోర్, ఇండస్ట్రియల్ పార్క్, పల్నాడు రోడ్, నరసావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్, 522601, **తనఖాదారులు/హామీదారులు: 2: గద్దె మనోజ్‌కుమార్ (మేనేజింగ్ పార్ట్‌నర్),** తండ్రి సత్యనారాయణ, డోర్ నెం. 4-230/1, పండరిపురం, 4వ లైన్, చిలకలూరిపేట శివారు పురుషోత్తమపట్నం, పల్నాడు జిల్లా ఎపి 522616, **3. నాంపల్లి రమేష్‌బాబు (భాగస్వామి),** తండ్రి మస్తాన్‌రావు, డోర్ నెం.15-288, పెద్ద మసీదు వీధి, పోలీస్ స్టేషన్ వద్ద, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఎపి. 522616, **4. గుమ్మడిల వెంకటేశ్వర్లు (భాగస్వామి),** తండ్రి యలమంద, డోర్ నెం.10-267/1, గుర్రాల చావిడి, హెచ్‌పి గ్యాస్ గోడౌన్ వదద, చిలకలూరిపేట శివారు పురుషోత్తమపట్నం, పల్నాడు జిల్లా ఎపి 522616, **5. గద్దె సత్యనారాయణ,** తండ్రి అమరయ్య, డోర్ నెం.9-230/2, జకీర్ హుస్సేన్ వీధి, చిలకలూరిపేట మున్సిపాలిటీ, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా ఎపి.
విషయం: మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి పడిన సొమ్ము రికవరీ కోసం (సర్ఫేసీ చట్టం 2002 కింద) మీకు చెందిన ఆస్తుల విక్రయం గురించి..
పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(2) కింద నా/బ్యాంకు ద్వారా డిమాండ్ నోటీసు పంపినప్పటికీ మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్మును చెల్లించటంలో విఫలమయ్యారు. పైన పేర్కొన్న చట్ట నిబంధనల ప్రకారం సంక్రమించిన అధికారాల మేరకు ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తిని నేను **04-08-2022**న స్వాధీనం చేసుకున్నాను. ఆస్థిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు పసుమర్రు బ్రాంచ్‌కు బకాయి పడిన సొమ్మును చెల్లించలేదు. అందువల్ల దిగువ పేర్కొనబడిన ఆస్తులను వాటికి ఎదురుగా పేర్కొన్న రిజర్వ్ ధరకు పైగా విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ ఆస్తులను ఈ నోటీసు ప్రచురితమైన 30 రోజుల తరువాత ఇ-వేలం ద్వారా విక్రయించటం జరుగుతుంది. వేలం తేదీ, సమయం వంటి వివరాలను సర్వీస్ ప్రొవైడర్ ద్వారా తరువాత జారీ అయ్యే విక్రయ నోటీసు ద్వారా తెలియపర్చబడతాయి. వేలంలో ఎక్కువ ధర ఆఫర్ చేసిన వారికి ఈ ఆస్తులు విక్రయించబడతాయి. ఈ ఆస్తులను ప్రైవేటు విక్రయం లేదా కొటేషన్లు ఆహ్వానించటం ద్వారా కూడా విక్రయించేందుకు వీలున్నందున ఆసక్తి కలిగిన వారు ఇందుకు సంబంధించిన విధి విధానాలను బ్యాంకు నుండి పొందవచ్చు. ఈ ఆస్తులను ప్రైవేటుగా విక్రయించాలన్న ప్రతిపాదన మీ వద్ద ఏదైనా వుంటే ఈ నోటీసు ప్రచురితమైన వారం రోజుల్లోగా దానిని బ్యాంకుకు తెలియపర్చగలరు. లేనియెడల మీ వద్ద అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని భావించి ఇ-వేలం ద్వారా ఆస్తుల విక్రయానికి నేను తదుపరి చర్యలు తీసుకుంటాను. మీరు **10-5-2022** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న ప్రకారం బకాయి మొత్తమును తదుపరి జమ అయిన వడ్డీ, వర్తించే ఇతర ఖర్చులు, ఛార్జీలతో కలిపి చెల్లించి వుంటే దిగువ పేర్కొనబడిన ఆస్తులపై బ్యాంకు ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబోదని గమనించగలరు. (పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తులను విడిపించుకునే హక్కు మీకు వుంది)

ప్రోపర్టీ షెడ్యూలు
ఐటెం నెం.1: రిజర్వ్ ధర రు.38.20 లక్షలు
(ముప్పయ్ ఎనిమిది లక్షల ఇరవై వేలు)
ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లాలో వున్న చిలకలూరి పేట మున్సిపాల్టీ నరసరావుపేట రోడ్ బ్యాంక్ కాలనీ, మొదటి లైన్‌లో టిఎస్ నెం.193/83, అసెస్మెంట్ నెం.37తో చిలకలూరి పేట డోర్ నెం.124/సి, బ్లాక్ నెం.1, ఎల్‌పి నెం.193-83లో నాంపల్లి రమేష్‌బాబు పేరిట వున్న 146.94 చ.గజాల ఖాళీ నివేశన స్థలం. హద్దులు: ఎన్ఎస్‌పి కాలనీకి చెందిన ఆస్తి, దక్షిణం. కె సీతారత్నంకు చెందిన ఆస్థి, పశ్చిమం. కోటికి చెందిన ఆస్థి, ఉత్తరం. రోడ్డు మార్జిన్.
ఐటెం నెం.2: రిజర్వ్ ధర రు.19.33 లక్షలు
(పంధొమ్మిది లక్షల ముప్ఫయ్ మూడు వేలు)
ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపల్ లిమిట్స్‌లో బ్రహ్మంగారి ఆలయం, ఆర్‌టిఎ ఆఫీస్‌కు సమీపంలో కోటప్పకొండ రోడ్‌లో డోర్ నెం.305/2తో గుమ్మడీల వెంకటేశ్వర్లు పేరిట 193.33 చ.గజాల విస్తీర్ణంలో వున్న నివేశన స్థలం, అందులో వున్న పాత భవనం. హద్దులు: ఎన్ హైమవతికి చెందిన ఆస్థి, దక్షిణం. వై రంగారెడ్డి, ఇతరులకు చెందిన ఆస్థి, పశ్చిమం. కె లింగారెడ్డికి చెందిన ఆస్థి, ఉత్తరం. ఎస్ఎల్ వీరపద్మజకు చెందిన ఆస్థి. (గమనిక పై సరిహద్దులలో దారులపై వున్న ఈజ్‌మెంట్ హక్కులతో కలిపి వున్న 193.33 చ.గజాల ఖాళీ స్థలం)
ఐటెం నెం.3: రిజర్వ్ ధర: రు.26.25 లక్షలు,
(ఇరవై ఆరులక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రము)
ప్రస్తుతం పల్నాడు జిల్లాలో వున్న చిలకలూరిపేట మున్సిపాలిటీ పండరిపురం 3వ లేన్, బ్లాక్ నెం. 4, మున్సిపల్ అసెస్మెంట్ నెం. 1020004873, మున్సిపల్ డోర్ నెం.4-231, పురుషోత్తమపట్నం గ్రామం డోర్‌నెం.146/ఎతో 63.33 చ.గజాల విస్తీర్ణంలో గద్దె సత్యనారాయణ పేరుతో వున్న ఆర్‌సిసి డాబా ఇల్లు. హద్దులు: తూర్పు. మున్సిపల్ బజారు, దక్షిణం. సిహెచ్ సుబ్బారావుకు చెందిన ఆస్థి, పశ్చిమం. వి సత్యనారాయణకు చెందిన ఆస్థి, ఉత్తరం. కె పూర్ణచంద్రరావుకు చెందిన ఆస్థి.

తేదీ: 14-11-2022
స్థలం: చిలకలూరిపేట
ఛీఫ్ మేనేజర్, అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పసుమర్రు బ్రాంచి

సంపాదకీయం

మతోన్మాద సంకల్పం

ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షా సొంత ఇలాకా గుజరాత్. ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. 'సంకల్ప్ పత్ర్' పేరిట శనివారం బిజెపి ప్రకటించిన మేనిఫెస్టో ఆసాంతం మతోన్మాద ఎజెండాతో నిండిపోయింది. తిరిగి అధికారంలోకొస్తే ఉమ్మడి పౌర స్మృతి (కామన్ సివిల్ కోడ్- యుసిసి) అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఉగ్రవాద కార్యకలాపాల అంతానికి యాంటీ ర్యాడికలైజేషన్ సెల్‌ను నెలకొల్పుతామన్నారు. ఉత్తరప్రదేశ్‌లో వలే ఆందోళనల నిర్వాహకుల నుంచి నష్ట పరిహారం వసూలు చేసే విధంగా రికవరీ డ్యామేజి ఆఫ్ పబ్లిక్, ప్రైవేటు ప్రాపర్టీస్ యాక్ట్ తెస్తామన్నారు. ద్వారకలో ప్రపంచంలోనే ఎత్తయిన శ్రీకృష్ణుడి విగ్రహాన్ని పెడతామన్నారు. ఈ హామీల వెనుక ఉన్న అసలు కథ స్పష్టం. ముస్లిం మైనార్టీలు లక్ష్యంగా హిందూ మతోన్మాదాన్ని ప్రజల మెదళ్లకు ఎక్కించి తద్వారా ఆ వర్గం ఓట్లు సమీకరించే వ్యూహం.

1995 మొదలు ఇప్పటి వరకు మధ్యలో ఒకటి రెండేళ్లు మినహా రెండున్నర దశాబ్దాలు బిజెపినే గుజరాత్‌లో అధికారం వెలగబెడుతోంది. 13 ఏళ్లకు పైన మోడీ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారు. అభివృద్ధిపథంలో దూసుకెళుతున్న గుజరాత్ నమూనాను దేశ వ్యాప్తంగా పాదుకొల్పుతామని మోడీతో సహా బిజెపి నాయకులు ఊదరకొడుతుండగా పలు కీలక అభివృద్ధి సూచీల్లో గుజరాత్ బాగా వెనకబడి ఉందని పలు సర్వేలు ఘోషిస్తున్నాయి. ఎన్నికల వేళ ఆ వాస్తవాలు చర్చనీయాంశాలయ్యాయి. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే తాజా నివేదిక ప్రకారం ఐదేళ్లలోపు చిన్నారుల్లో వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలు గుజరాత్‌లో 39 శాతం. దేశ సగటు 35.5 శాతం. ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలు గుజరాత్‌లో 19 శాతం కాగా ఆలిండియా సగటు 25 శాతం. ఆ రాష్ట్రంలోని 6-23 నెలల లోపు చిన్నారుల్లో ఐదు శాతానికే పౌష్టికాహారం లభిస్తోంది. దేశ సగటు 11.3 శాతం. దేశ సగటులే ఆందోళనకరంగా ఉండగా గుజరాత్ మరీ అధ్వాన్నంగా ఉంది. దేశంలో ఐదేళ్లలోపు పిల్లల్లో 67 శాతం మంది రక్తహీనతతో బాధ పడుతుండగా గుజరాత్‌లో 80 శాతం. గర్భిణీలు, మహిళల్లో 65 శాతం మంది రక్తహీనతను ఎదుర్కొంటున్నారు. పారిశ్రామికీకరణ జరిగిన అహ్మదాబాద్, సూరత్, వడోదర, దాహోడ్‌లలో సమస్య ఎక్కువగా ఉందని నీతిఆయోగ్ వెల్లడించింది. గుజరాత్ మోడల్ విఫలమైందని రుజువు చేసే ఎన్నో పరిణామాలు ఈ కాలంలో చోటు చేసుకున్నాయి. పంట పెట్టుబడి ఖర్చు పెరిగి, గిట్టుబాటు ధరలు పడిపోయిన రైతుల అసంతృప్తి నుంచి పటీదార్ ఉద్యమం లేచింది. రైతుల ఆత్మహత్యలకు అంతే లేదు. వ్యవసాయ కూలీలు, పారిశ్రామిక కార్మికులు అతి తక్కువ వేతనాలు, ఉద్యోగ అభద్రతతో సతమతమవుతున్నారు. కోవిడ్ నియంత్రణా వైఫల్యం సరేసరి.

బిజెపి హిందూ మతతత్వ పాలనా నమూనాను రూపొందించి నిర్మించిన ప్రయోగశాల గుజరాత్. 2002 మారణకాండ తర్వాత కూడా ఎన్నికలొచ్చిన ప్రతి సారీ మతోన్మాద ఎత్తుగడలు ప్రయోగిస్తోంది. నాటి బిల్కిస్ బానో కేసులో గ్యాంగ్ రేప్, హత్యలకు పాల్పడిన 11 మంది నేరస్తులను కేంద్రం సమ్మతితో గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది అందుకే. గుజరాత్ మోడల్ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు మరోమారు ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలో కామన్ సివిల్ కోడ్ వంటి వాటిని వండి వారుస్తోంది. మరో వైపు ప్రజల్లో, దళిత, గిరిజనుల్లో గూడుకట్టుకుంటున్న ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించేందుకు ముఖ్యమంత్రి మార్పు, కాంగ్రెస్ నుంచి వలస వచ్చిన 38 మందికి టిక్కెట్లు, సిట్టింగ్‌లలో 38 మందికి టిక్కెట్ల నిరాకరణ, ప్రధాని సుడిగాలి పర్యటనలు, ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలకు ఏకరువు పెట్టింది. హార్థిక్ పటేల్ వంటి వారిని ఆకర్షించడం మొదలుకొని ఇబిసిలకు రిజర్వేషన్ల వరకు సోషల్ ఇంజనీరింగ్‌కు పాల్పడుతోంది. గత ఎన్నికల్లో బిజెపి చావు తప్పి కన్నులొట్టపోయిన చందాన గెలిచాననిపించుకుంది. ఈ తడవ గెలుపు గండంగానే పరిణమించింది. బిజెపి కుతంత్రాలను లోను కాకుండా ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించి దేశాన్ని రక్షించే బృహత్ కర్తవ్యాన్ని గుజరాత్ ప్రజలు స్వీకరిస్తారని ఆశిద్దాం.

మంచి మాట



నిరసన తెలపడం
నీ కర్తవ్యం అయినప్పుడు
మౌనంగా వుండడం పాపం.
- అబ్రహం లింకన్,
అమెరికా పూర్వ అధ్యక్షుడు.

ఎఫ్.టి.ఎక్స్ పతనం

ప్రభాత్ పట్నాయక్

ఎఫ్.టి.ఎక్స్ (ఫ్యూచర్స్ ఎక్స్ఛేంజ్) నవంబర్ 11న మూతబడింది. ఎఫ్.టి.ఎక్స్ అతి పెద్ద క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్‌గా ఉంది. చాలామంది ఈ పరిణామాన్ని 2008 ఆర్థిక సంక్షోభం కాలంలో జరిగిన లెహ్‌మాన్ బ్రదర్స్ (పెట్టుబడుల బ్యాంకింగ్ సంస్థ) పతనంతో సరిపోల్చుతున్నారు. అధికారిక ఆర్థిక వ్యవస్థలో ఆనాడు లెహ్‌మాన్ బ్రదర్స్ సంస్థ పతనానికి ఎంత ప్రాముఖ్యత ఉండిందో, ఇప్పుడు (అనధికారిక) క్రిప్టో కరెన్సీ వ్యవస్థలో అంతటి ప్రాముఖ్యత ఉందని వారు భావిస్తున్నారు. నిజానికి నవంబర్ 11 కన్నా మునుపే క్రిప్టో కరెన్సీ విలువలు చాలా పెద్ద స్థాయిలో పడిపోయాయి. 2021 చివరికి అన్ని రకాల క్రిప్టో కరెన్సీల మొత్తం విలువ రెండు లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని అంచనా. 2022 సెప్టెంబర్ వచ్చేసరికి అది కాస్తా సగానికి సగం పడిపోయింది. ఇప్పుడు తాజాగా ఎఫ్‌టిఎక్స్ పతనం మొత్తం వ్యవస్థని మరింతగా దెబ్బ తీయనుంది.

శామ్ బ్యాంక్‌మాన్ ఫ్రైడ్ అనే ఎంఐటి విద్యార్థి (మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) 2019లో ఈ ఎఫ్.టి.ఎక్స్ ను స్థాపించాడు. అందులో ఒక తరహా క్రిప్టో కరెన్సీని ఇంకో క్రిప్టో కరెన్సీతో మార్పిడి చేసుకోవడం, క్రిప్టో కరెన్సీని గ్యారంటీ పత్రాలతో మార్పిడి చేసుకోవడం (ఫియట్ మనీ) వంటివి చేపట్టారు. అంతే కాక ఎఫ్.టి.టి అనే తమ స్వంత క్రిప్టో కరెన్సీని జారీ చేయడం, క్రిప్టో కరెన్సీతో ఫ్యూచర్లు, డెరివేటివ్‌ల వంటి స్టాక్ ఆధారిత లావాదేవీలను నిర్వహించడం వంటి కార్యకలాపాలు కూడా చేపట్టారు. ఆ విధంగా చాలా విధాలుగా ఆ సంస్థ బ్యాంక్ మాదిరిగా వ్యవహరించింది. డాలర్లు గాని, యూరోలు గాని అక్కడ జమ చేస్తే భవిష్యత్తులో ఎక్కువ మొత్తాలను చెల్లిస్తామన్న హామీతో లావాదేవీలు చేపట్టారు. దాంతో ఈ సంస్థను స్థాపించిన మూడేళ్లలోనే ప్రపంచంలో అయిదవ అతి పెద్ద క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్‌గా ఎదిగింది. సమకూర్చుకున్న సంపద ప్రకారం రెండవ అతి పెద్ద క్రిప్టో సంస్థగా తయారైంది.

ఇంత అసాధారణ రీతిలో ఎదగడానికి వెనుక ఆ సంస్థ చేసిన అనేక రకాల ప్రయత్నాలు ఉన్నాయి. డెమాక్రటిక్ పార్టీకి అతి పెద్ద మొత్తంలో (ఒక్క జార్జ్ సోరోస్ విరాళమే అంతకన్నా ఎక్కువ) విరాళం ఇచ్చింది. పలు క్రీడా కార్యక్రమాలను స్పాన్సర్ చేసింది. షాకిల్ ఓ నీల్ (ప్రముఖ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు), నోమీ ఒసాకా (ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి) లతో కార్యక్రమాలు నిర్వహించింది. "ఉక్రెయిన్ సహాయ నిధి" పేరుతో క్రిప్టో కరెన్సీ రూపంలో విరాళాలను స్వీకరించింది. ఆ విరాళాలు అనంతర కాలంలో కీవ్ (ఉక్రెయిన్ రాజధాని) లోని నేషనల్ బ్యాంక్‌లో గ్యారంటీల రూపంలోకి మార్చడం జరుగుతుందన్న హామీ ఇచ్చింది.

ఎంత నాటకీయంగా ఎదిగిందో, అంతే నాటకీయంగా ఈ ఎఫ్.టి.ఎక్స్ పతనం చెందింది. శామ్ బ్యాంక్‌మాన్ ఫ్రైడ్ యజమానిగా ఉన్న ఆలమెదా అనే సంస్థ ఎఫ్.టి.ఎక్స్ సంస్థ విడుదల చేసిన ఎఫ్‌టిటి అనే క్రిప్టో కరెన్సీని పెద్ద మొత్తంలో కొనుగోలు చేసింది. ఈ ఆలమెదా బ్యాలెన్స్ షీట్ వివరాలు బైటకు పొక్కడంతో ఆ ఎఫ్.టి.టి విలువ పెద్దగా పడిపోనున్నది అన్న భయాందోళన మార్కెట్ లో కలిగింది. ఎఫ్.టి.ఎక్స్ కి పోటీదారుగా ఉన్న బైనాన్స్ అనే మరో క్రిప్టో కరెన్సీ నిర్వాహక సంస్థ తనవద్ద ఉన్న ఎఫ్.టి.టి నిల్వలను ఈ భయాందోళనల కారణంగా అమ్మడం మొదలెట్టింది. దాంతో అసలు పతనం మొదలైంది. ఒక బ్యాంక్ విషయంలో ఏ విధంగా పతనం సంభవిస్తుందో, అదే విధంగా ఇక్కడా జరిగింది. పతనం వెనుక కారణం కూడా ఒకేమాదిరిగా ఉంది. ఎఫ్.టి.టి ల విలువ పడిపోకుండా నిలబెట్టాలంటే వాటిని ఎఫ్.టి.ఎక్స్ స్వయంగా కొనుగోలు చేయాల్సి వుంటుంది. అలా కొనుగోలు చేయడానికి తనవద్ద ఉండే రిజర్వు ఆస్తులను అమ్మాల్సి వుంటుంది. ఆ విధమైన రిజర్వు ఆస్తులు తగిన మోతాదులో ఎఫ్.టి.ఎక్స్ వద్ద లేవు. నిజానికి శామ్ బ్యాంక్‌మాన్ ఫ్రైడ్ నడుపుతున్నది ఒక తరహా చీటీ కంపెనీ వంటిదే. ప్రజల నుండి డిపాజిట్లు సేకరించి వేరే మార్గాలకు ఆ సొమ్మును మళ్ళించడం దాని సారాంశం.

ఎఫ్.టి.ఎక్స్ కు పోటీదారుడైన బైనాన్స్ తొలుత ఎఫ్.టి.ఎక్స్ ను కొనివేయాలనే అనుకుంది. కాని, తర్వాత వెనక్కి తగ్గింది. ఇక ఎఫ్.టి.ఎక్స్ ను పతనం నుండి కాపాడడానికి జోక్యం చేసుకోమని (2008 సంక్షోభంలో అమెరికన్ ప్రభుత్వం ప్రకటించిన బెయిల్ అవుట్ ప్యాకేజి మాదిరిగా) జో బైడెన్ ను కోరడం ఈ సందర్భంలో సాధ్యం కాదు. ఎందుకంటే అసలు క్రిప్టో కరెన్సీ రంగం మీదకు వచ్చిందే ప్రభుత్వం జోక్యం గాని, అదుపు గాని ఆర్థిక లావాదేవీలపై ఉండకూడదనే వాదనతో కదా. దాంతో ఇక ఎఫ్.టి.ఎక్స్ దివాలా ఎత్తిందని ప్రకటించడం వినా వేరే మార్గం లేకపోయింది. శామ్‌బ్యాంక్‌మాన్ ఫ్రైడ్ నవంబర్ 11న చేసిందదే.

> ప్రభుత్వం ఏ విధంగానూ తన వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదని చెప్పిన క్రిప్టో వ్యాపారంలో దివాలా ఎత్తినప్పుడు మాత్రం ప్రభుత్వ జోక్యం కోరడం ఆ సంస్థకు ఏ విధంగా సాధ్యం అవుతుంది? ప్రభుత్వం కూడా ఏ విధంగా జోక్యం చేసుకోగలుగుతుంది?

> చైనా ప్రభుత్వం కొంతకాలం క్రితమే క్రిప్టో కరెన్సీని నిషేధించింది. మన భారత ప్రభుత్వం కూడా క్రిప్టో కరెన్సీని నిషేధించే చట్టాన్ని తీసుకురానున్నట్టు 2021లో ప్రకటించింది. కాని ఇంతవరకూ తీసుకురాలేదు. అవినీతిపరుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న మక్కువ సంగతి అందరికీ తెలిసినదే.

లెహ్‌మాన్ బ్రదర్స్ ఉదంతానికి, ఎఫ్.టి.ఎక్స్ వ్యవహారానికి ఉన్న పోలిక సరిగ్గా ఇక్కడే ఆగిపోతుంది. గృహ నిర్మాణ రంగంలో వృద్ధి నిరంతరం కొనసాగుతుందన్న అతి అంచనాలు, మరోపక్క గృహ రుణాల పారు బకాయిలను కప్పిపుచ్చే విధంగా సాగిన స్టాక్ లావాదేవీలు అమెరికాలో "హౌసింగ్ బబుల్" పెరగడానికి, ఆ తర్వాత అది పేలిపోడానికి కారణమయ్యాయి. ఆ హౌసింగ్ రుణాల స్టాక్ లలో పెట్టుబడులు పెట్టిన లెహ్‌మాన్ బ్రదర్స్ పతనానికి అది దారి తీసింది. అటువంటి స్టాక్ లలో లెహ్‌మాన్ బ్రదర్స్ సంస్థ ఏ బాధ్యతా లేకుండా అజాగ్రత్తగా పెట్టుబడులు పెట్టిందని అనుకోడానికి లేదు. ఎందుకంటే పారుబకాయిలలో ఏవి తిరిగి వస్తాయో, ఏవి రావో తెలుసుకోవడం కష్టం. అన్నింటినీ కలగలిపి స్టాక్ లు గా మార్కెట్ లో విడుదల చేయడమే దానికి కారణం.

> నిజానికి శామ్ బ్యాంక్‌మాన్ ఫ్రైడ్ నడుపుతున్నది ఒక తరహా చీటీ కంపెనీ వంటిదే. ప్రజల నుండి డిపాజిట్లు సేకరించి వేరే మార్గాలకు ఆ సొమ్మును మళ్ళించడం దాని సారాంశం.

ఈ రియల్ ఎస్టేట్ మార్కెట్ పతనం వ్యవస్థలో తలెత్తిన లోపం అని ఆ తర్వాత ఉదారవాద ఆర్థికవేత్తలు చెప్పబూనుకున్నారు. అంటే భవిష్యత్తులో ఆ విధంగా జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించినట్టు అనుకోవాలి. కాని అసలు విషయాన్ని వారు కప్పిపుచ్చడానికే ఆ విధంగా చెప్పారు. నిజానికి నయా ఉదారవాద వ్యవస్థలో పెట్టుబడిదారీ విధానం ఆ తప్పుడు పాలసీని అనుసరించబట్టే ఆర్థిక రంగంలో ఒక ఊపును తీసుకు వచ్చింది (రియల్ ఎస్టేట్ లో ఆస్తుల విలువను కృత్రిమంగా పెంచడం) అంటే లెహ్‌మాన్ బ్రదర్స్ పతనం నయా ఉదారవాద విధానం అమలులో అంతర్భాగమే.

క్రిప్టో కరెన్సీ వ్యవహారం మాత్రం నయా ఉదారవాద విధాన వ్యూహంలో అంతర్భాగం కాదు. అది ఆ విధానానికి వెలుపల నుంచి వచ్చి తగులుకున్న ఒక వ్యవహారం. అందుచేత ఇప్పుడు క్రిప్టో కరెన్సీ లేకుండా పోతే నయా ఉదారవాద విధానానికి వచ్చే నష్టం ఏమీ లేదు. లెహ్‌మాన్ బ్రదర్స్ పతనం మాదిరిగా ఇది నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదులను కుదిపివేయదు. క్రిప్టో కరెన్సీ అనేది ప్రభుత్వం ప్రమేయం లేకుండా మార్కెట్ లోకి వచ్చిన ఒక సరుకు లాంటిది. నిజానికి ప్రభుత్వ జోక్యం ఏమీ లేకుండా ఉండడమే దానికి ఆ ఆకర్షణ తీసుకొచ్చింది. చట్టానికి దొరకకుండా సాగే పలు లావాదేవీలకు ప్రభుత్వ జోక్యం ఒక అవరోధం. ఈ క్రిప్టో వ్యవహారం జోలికి ప్రభుత్వం రాదు. నిజానికి ఆలమెదా అనే ఒక సంస్థ ఉన్నట్టు, దానికి శామ్‌బ్యాంక్‌మాన్ అధిపతిగా ఉన్నట్టు ఎఫ్.టి.టి లను కొనుగోలు చేసిన చాలామందికి తెలియనే తెలియదు. ఎఫ్.టి.ఎక్స్ అకౌంట్లను కూడా చాలాకాలం ఆడిట్ చేయడం జరగలేదు. అందుకే శామ్ బ్యాంక్‌మాన్ ఆటలు అడ్డూ ఆపూ లేకుండా సాగిపోతూ వచ్చాయి. ఆలమెదా సంస్థ బ్యాలెన్స్ షీట్ వివరాలు బైటకు పొక్కడంతో వ్యవహారం బైటపడింది.

పెట్టుబడిదారీ వ్యవస్థ చట్రానికి వెలుపల, ఆ వ్యవస్థ నియంత్రణ లేకుండా సాగే చీకటి వ్యాపారంలో ఒక అంతర్భాగమే ఈ క్రిప్టో కరెన్సీ వ్యవహారం. ఈ చీకటి వ్యవహారాల నుండి పెట్టుబడిదారులు వ్యక్తిగతంగా చాలా ప్రయోజనాలు పొందుతూ వుంటారు. తమ తమ తప్పుడు వ్యవహారాలకు కావలసిన నిధులను ఈ చీకటి వ్యాపారం నుండే సమకూర్చుతూవుంటారు. అయితే, ఈ చీకటి లావాదేవీలు పెట్టుబడిదారీ విధానంతో విడదీయలేనంతగా పెనవేసుకుపోయిందని భావించకూడదు. ఇటువంటి చీకటి వ్యవహారాలతో ముడిపడి వున్నందువల్లనే పెట్టుబడిదారీ విధానం చెడిపోయిందని, ఇటువంటి వ్యవహారాలు లేకుండా పోతే అంతా సవ్యంగానే నడుస్తుందని అనుకోవడం తప్పు. మార్క్స్ చెప్పినట్టు పెట్టుబడిదారీ విధానమే అక్రమ ప్రాతిపదికన ఏర్పడిన వ్యవస్థ.

ఎఫ్.టి.ఎక్స్ దివాలా ఎత్తినట్టు ప్రకటించాక అమెరికన్ ప్రభుత్వం దానిని ఆదుకోడానికి ఎటువంటి చర్యలనూ ప్రకటించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించదు. గతంలో లెహ్‌మాన్ బ్రదర్స్ పతనం అయినప్పుడు ఒబామా ప్రభుత్వం ఏకంగా 13 లక్షల కోట్ల డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీని ప్రకటించింది. ఇప్పుడు ఆ విధంగా జరగలేదు. ప్రభుత్వం ఏ విధంగానూ తన వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదని చెప్పిన క్రిప్టో వ్యాపారంలో దివాలా ఎత్తినప్పుడు మాత్రం ప్రభుత్వ జోక్యం కోరడం ఆ సంస్థకు ఏ విధంగా సాధ్యం అవుతుంది? ప్రభుత్వం కూడా ఏ విధంగా జోక్యం చేసుకోగలుగుతుంది? అధికార పార్టీకి భారీ విరాళాలను ఇచ్చినంతమాత్రాన జోక్యం చేసుకోడం సాధ్యమేనా?

నిజానికి ఇటువంటి మోసపూరిత లావాదేవీలే ఆ చీకటి వ్యాపారం పట్ల ఆకర్షణ... లెహ్‌మాన్ బ్రదర్స్ పతనం నయా ఉదారవాద విధానం అనుసరించే వ్యూహంలో అంతర్భాగం. అదే ఎఫ్.టి.ఎక్స్ దివాలా తీయడం అక్రమ పద్ధతులలో నడిచే ఒక చీకటి వ్యాపారంలో జరిగిన మోసం. అదే ఆ వ్యాపారం పట్ల ఆకర్షణ కలగడానికి కారణం.

"ఉక్రెయిన్ సహాయ నిధి" పేర ఎఫ్.టి.ఎక్స్ సేకరించిన నిధులలో వాస్తవంగా ఎంత భాగం ఉక్రెయిన్ కు చేరిందో, ఆ నిధిని స్థాపించిన అసలు లక్ష్యం కోసం ఖర్చు జరిగిందో, లేదో తెలియాలని ఇప్పుడు కొంతమంది ప్రశ్నిస్తున్నారు. ఏ విధమైన పారదర్శకతా లేకుండా, ఏ విధమైన జవాబుదారీ తనమూ లేకుండా సాగిన ఈ వ్యవహారం గురించి ముక్కలు ముక్కలుగా అక్కడక్కడా తెలిసిన మేరకు సమాచారం వెబ్ పేజీలలో కనిపిస్తూవుంది. ఇంకా ఇటువంటి ప్రశ్నలు ఇకముందూ రాకమానవు. నిజానికి ఆ ఉక్రెయిన్ ప్రభుత్వం ఎటువంటి శక్తుల ఆధ్వర్యంలో నడుస్తోందో, దానిని సమర్థించే పశ్చిమ దేశాల మద్దతుదారుల స్వభావం ఏమిటో, ఎఫ్.టి.ఎక్స్ వంటి అక్రమ సంస్థలు ఉక్రెయిన్‌కు సహాయం చేయాలనే పేరుతో నిధులు సేకరించడానికి ఆ పశ్చిమదేశాల ప్రభుత్వాలు ఎందుకు అనుమతించాయో ఊహించుకోవచ్చు.

ఎఫ్.టి.ఎక్స్ పతనం క్రిప్టో కరెన్సీ వ్యవస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది. ఎఫ్.టి.ఎక్స్ పతనం వలన చాలామంది నష్టపోయి వుంటారు. కాని అంతమాత్రాన్నే మొత్తం క్రిప్టో కరెన్సీ వ్యవస్థే అంతరించిపోతుందని అనుకోవద్దు. ఈ ఉదంతం తర్వాత ప్రభుత్వాలు ఏ విధమైన పాలసీని క్రిప్టో కరెన్సీ వ్యవహారంలో చేపడతాయో చూడాల్సివుంది. చైనా ప్రభుత్వం కొంతకాలం క్రితమే క్రిప్టో కరెన్సీని నిషేధించింది. మన భారత ప్రభుత్వం కూడా క్రిప్టో కరెన్సీని నిషేధించే చట్టాన్ని తీసుకురానున్నట్టు 2021లో ప్రకటించింది. కాని ఇంతవరకూ తీసుకురాలేదు. అవినీతిపరుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న మక్కువ సంగతి అందరికీ తెలిసినదే. బ్యాంకు అప్పుల్ని ఎగ్గొట్టిన ప్రైవేటు వ్యక్తులను ఏ విధంగా క్షమించిందో మనం చూశాం. అందుచేత క్రిప్టో కరెన్సీని నిషేధించే చట్టాన్ని తీసుకువస్తుందా అన్నది అనుమానమే. ఆ అనుమానమే గనుక నిజం అయితే అంతకన్నా బాధాకరమైనది ఇంకొకటి ఉండబోదు.

(స్వేచ్ఛానువాదం)

అంతర్జాతీయం

పాలస్తీనాను అడ్డుకుంటున్న అమెరికా

సత్య

ఏడున్నర దశాబ్దాలుగా మాతృదేశం లోనే బందీలుగా, కొలువులు నెలవులు తప్పిన వారిగా, ఇరుగు పొరుగు దేశాల్లో శరణార్థుల శిబిరాల్లోనే పుట్టి పెరిగి, మరణించిన వారెవరైనా వర్తమాన ప్రపంచంలో ఉన్నారంటే వారే పాలస్తీనా అరబ్బులు. ఐరాస చరిత్రలోని ఘోర వైఫల్యాల్లో తాను చేసిన పాలస్తీనా తీర్మానాన్ని అమలు జరపలేని అసమర్థత ఒకటి. జోర్డాన్, లెబనాన్, సిరియా, సౌదీ అరేబియా, ఇరాక్ లలో లక్షలాది మంది పాలస్తీనియన్లు శరణార్థులుగా ఉన్నారు. 1947 నవంబరు 29న ఐక్య రాజ్యసమితి సాధారణ అసెంబ్లీ ఆమోదించిన 181వ తీర్మానం ప్రకారం పాలస్తీనాను రెండుగా చీల్చి ఒక ముక్కను ఇజ్రాయిల్‌గా ప్రకటించారు. చారిత్రాత్మక జెరూసలెం పట్టణం, పరిసరాలను ఎవరికీ చెందకుండా వాటికన్ మాదిరి ప్రత్యేక ప్రాంతంగా ఉంచాలని ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని అరబ్బులు తిరస్కరించారు. 1948 మే 14న అధికారికంగా ఇజ్రాయిల్ ఏర్పాటు ప్రకటన జరగ్గానే అరబ్బులు తిరుగుబాటు చేశారు. అప్పటికే బ్రిటన్, అమెరికా తదితర సామ్రాజ్యవాదులు కుట్ర చేసి ఇతర దేశాల్లోని యూదులను రప్పించటమే గాక విభజిత ప్రాంతంలో వారికి ఆయుధాలు, డబ్బు అందచేసి సిద్ధంగా ఉంచారు. ఎప్పుడైతే అరబ్బులు తిరుగుబాటు చేశారో దాన్ని సాకుగా తీసుకొని. యూదు సాయుధ మూకలు మొత్తం పాలస్తీనా ప్రాంతాన్ని ఆక్రమించేందుకు పూనుకున్నాయి. ఆ క్రమంలో ఇజ్రాయిల్ దురాక్రమణను నివారించేందుకు ఇరుగు పొరుగు అరబ్బు దేశాలు పాలస్తీనా ప్రాంతాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నాయి. తరువాత జరిగిన అనేక పరిణామాల్లో అమెరికా రంగ ప్రవేశం చేసి పాలస్తీనాకు గుర్తింపు రాకుండా అడ్డుపడుతున్నది. దాని అండ చూసుకొని ఇరుగు పొరుగు దేశాలపై ఇజ్రాయిల్ దాడులకు దిగి కొన్ని ప్రాంతాలను తన ఆక్రమణలోకి తెచ్చుకుంది. పాలస్తీనాకు కేటాయించిన ప్రాంతాలను ఆక్రమించుకుంది. ఇతర చోట్ల నుంచి యూదులను రప్పించి అక్కడ శాశ్వత నివాసాలను ఏర్పాటు చేసి అరబ్బులను మైనారిటీలుగా మార్చివేసి అవి కూడా తనవే అనే అడ్డగోలు వాదనకు దిగింది. జెరూసలెం పట్టణాన్ని కూడా ఆక్రమించి అది కూడా తనదే అని ప్రకటించుకుంది. తన రక్షణకు హామీగా మరికొన్ని ప్రాంతాలను తనకు అప్పగించాలని విపరీత కోర్కెలను ముందుకు తెస్తున్నది.

మధ్య యుగాల్లో జరిగిన మత యుద్ధాలలో యూదులను పాత ఇజ్రాయిల్, జుడా దేశాల నుంచి తరిమివేశారు. ఆ క్రమంలో వారంతా అనేక దేశాలకు వెళ్లారు. చరిత్రలో వారికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే పేరుతో ఇజ్రాయిల్‌ను పునరుద్ధరించాలనే వాదాన్ని ముందుకు తెచ్చారు. పశ్చిమాసియాలో కనుగొన్న చమురు నిల్వలను సొంతం చేసుకోవటం కూడా దాని వెనుక ఉంది. తమకు విశ్వాసపాత్రధారిగా ఉండేందుకు బ్రిటన్ సామ్రాజ్యవాదులు పన్నిన ఎత్తుగడలో భాగంగా మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఏర్పడిన పాలస్తీనాను రెండు ముక్కలుగా చేసి ఇజ్రాయిల్‌ను ఏర్పాటు చేశారు. అడ్డగోలుగా చేసిన తీర్మానాన్ని యూదులు అంగీకరించగా అరబ్బులు తిరస్కరించారు. ఒక పరిష్కారాన్ని కనుగొనే పేరుతో ఐరాస కొత్త వివాదాన్ని ముందుకు తెచ్చింది. పాలస్తీనాను మూడు ముక్కలుగా చేసి వాటి చుట్టూ ఉన్న ప్రాంతాలను ఇజ్రాయల్‌కు కేటాయించింది. జెరూసలెం నగరం పాలస్తీనా మధ్యలో ఉంది. పాలస్తీనా పౌరులు తమ దేశంలోని ప్రాంతాలకు వెళ్లాలంటే ఇజ్రాయిల్ అనుమతి అవసరం. 1948 దాడులలో యూదులు జెరూసలెంను ముట్టడించారు. దాన్ని ఎదుర్కొనేందుకు రంగంలోకి దిగిన జోర్డాన్ పాలకులు జోర్డాన్ నదికి పశ్చిమాన ఉన్న (దాన్నే పశ్చిమ గట్టు ప్రాంతం అంటారు) పాలస్తీనా ప్రాంతాలు, తూర్పు జెరూసలెంను అదుపులోకి తీసుకొని తరువాత వాటిని విలీనం చేసుకున్నట్లు ప్రకటించారు. తరువాత వాటి మీద తమ హక్కును వదులుకున్నట్లు ప్రకటించింది. అంతకు ముందు పశ్చిమ జెరూసలెం పట్టణాన్ని ఆక్రమించుకున్న ఇజ్రాయిల్ తరువాత అసలు మొత్తం నగరాన్ని స్వంతం చేసుకుంది. రాజధానిగా టెల్‌అవీవ్ ఉన్నప్పటికీ ఐరాస తీర్మానం, అరబ్బుల అభిప్రాయాలకు విరుద్ధంగా పార్లమెంటుతో సహా ప్రభుత్వ శాఖలన్నింటినీ అక్కడ ఏర్పాటు చేసింది. దేశ అధ్యక్షుడు, ప్రధాని నివాసాలు, సుప్రీం కోర్టును కూడా అక్కడే ఏర్పాటు చేశారు. దీన్ని అంతర్జాతీయ సమాజం ఆమోదించలేదు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 2017 డిసెంబరులో జెరూసలెంను ఇజ్రాయిల్ రాజధానిగా గుర్తిస్తూ టెల్ అవీవ్ లోని తమ రాయబార కార్యాలయాన్ని అక్కడికి తరలిస్తున్నట్లు ప్రకటించాడు. వివాదాస్పద ప్రాంతంలోని ఒక భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఇటీవలనే శాశ్వత భవనానికి స్థలం కేటాయించినట్లు అక్కడి మేయర్ ప్రకటించాడు. ఈ విధంగా ఐరాస తీర్మానాన్ని అమెరికా కూడ ఉల్లంఘించింది.

> పూర్తి స్థాయిలో ఐరాసలో సభ్యత్వం ఇస్తే ఐరాస 181వ తీర్మానం ప్రకారం అన్ని ప్రాంతాలను పాలస్తీనాకు అప్పగించాల్సి ఉంటుంది. జెరూసలెం సమస్యనూ పరిష్కరించాల్సి ఉంటుంది. అది జరగకుండా అమెరికా తన వీటో హక్కుతో అడ్డుపడుతున్నది. అందువలన ఇజ్రాయిల్‌తో పాటు దానికి మద్దతు ఇస్తున్న అసలైన నేరస్థురాలు అమెరికా, మద్దతు ఇస్తున్న దేశాల వైఖరిని నిరసిస్తూ నవంబరు 29న ప్రపంచమంతటా పాలస్తీనాకు మద్దతుగా జన సమీకరణ జరుగుతున్నది.

పశ్చిమ గట్టు ప్రాంతం పాలస్తీనాది కాగా అక్కడ 167 అరబ్బుల నివాస ప్రాంతాలు మాత్రమే పాలస్తీనా ప్రభుత్వ నియంత్రణలో ఉన్నాయి. ఇజ్రాయిల్ తన పౌరులతో నింపేందుకు నిర్మించిన 200 నివాస ప్రాంతాలు దాని ఆధీనంలో ఉన్నాయి. ఈ ప్రాంతాలలో మిలిటరీ,యూదు దురహంకార శక్తులు నిత్యం అరబ్బులతో గిల్లి కజ్జాలకు పాల్పడుతుంటాయి. వారు ప్రతిఘటిస్తే దాడులు జరుపుతాయి. గాజా ప్రాంతంలో పాలస్తీనా విముక్తి కోసం పోరాడే హమస్ సంస్థ అధికారంలోకి వచ్చిన తరువాత 2007 నుంచి ఆ ప్రాంతం మొత్తాన్ని ఇజ్రాయిల్ దిగ్బంధనం గావించింది. గతంలో దాడులు కూడా చేసింది.

పాలస్తీనా ప్రాంతాలన్నింటితో కూడిన ప్రభుత్వాన్ని 1948 సెప్టెంబరు 22న అరబ్‌లీగ్ నాడు ఈజిప్టు రక్షణలో ఉన్న గాజా ప్రాంతంలో ఏర్పాటు చేసింది. దాన్ని ఒక్క జోర్డాన్ తప్ప అన్ని అరబ్ దేశాలూ గుర్తించాయి. 1988లో పాలస్తీనా ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అల్జీర్స్‌లో పిఎల్‌వో నేత యాసర్ అరాఫత్ ప్రకటించాడు. 1993లో ఓస్లో ఒప్పందాల తరువాత పశ్చిమ గట్టు, గాజా ప్రాంతాల్లో పరిమిత అధికారాలు గల ప్రభుత్వం ఏర్పడింది. ప్రస్తుతం పాలస్తీనాను ఐరాస లోని 193కు గాను 138 దేశాలు గుర్తించాయి. 2012లో ఐరాస ఆమోదించిన తీర్మానం ప్రకారం సభ్యురాలు గాని పరిశీలక దేశ హోదాను కల్పించారు. ప్రస్తుతం అరబ్ లీగ్, ఇస్లామిక్ దేశాల సంస్థ, జి77, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, యునెస్కో, అంక్టాడ్, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో ప్రతినిధిగా ఉంది. పూర్తి స్థాయిలో ఐరాసలో సభ్యత్వం ఇస్తే ఐరాస 181వ తీర్మానం ప్రకారం అన్ని ప్రాంతాలను పాలస్తీనాకు అప్పగించాల్సి ఉంటుంది. జెరూసలెం సమస్యనూ పరిష్కరించాల్సి ఉంటుంది. అది జరగకుండా అమెరికా తన వీటో హక్కుతో అడ్డుపడుతున్నది. అందువలన ఇజ్రాయిల్‌తో పాటు దానికి మద్దతు ఇస్తున్న అసలైన నేరస్థురాలు అమెరికా, మద్దతు ఇస్తున్న దేశాల వైఖరిని నిరసిస్తూ నవంబరు 29న ప్రపంచమంతటా పాలస్తీనాకు మద్దతుగా జన సమీకరణ జరుగుతున్నది. మన దేశంలో అఖిల భారత శాంతి సంఘీభావ సంస్థ ఈ మేరకు పిలుపునిచ్చింది.

కవిత్వం

రైతున్నాడు...

ఎలా మరచిపోతాం
మట్టి పొరల్లోంచి తొంగి చూస్తున్న
ప్రతి మొక్క హృది భాగంలో
గుండెగా ఒదిగిపోయి వున్నాడు
చిగురు చిగురు పరిపక్వత వెనకాల
మెతుకు మెతుకుగా విప్పార్చుతూ
ప్రతి ఉదరపు పేగుల తిత్తుల్లో
ప్రాణవాయువులా పదిలమైనాడు
ఎవరో రైతు లేడంటే ఎలా
మేఘాల్లో తాను సగమైపోతూ
చినుకు చుక్కల సాక్షిగా
రైతు పైరులా ఊగిపోతున్నాడు
గింజ గింజగా పోగైపోతూ
రాశిగా నిండు హృదయంతో
ఓర్పుతో బతుకు వెళ్ళదీస్తున్నాడు
ఎవరు పట్టించుకోకపోయినా
అందరి కోసం తాను
భారాన్ని తలపై మోస్తూనే
మట్టి కుండలో బియ్యంలా
తాను ఉడికిపోతూనే ముద్దగా
చేతిలో ఇమిడిపోతున్నాడు
కోరు భూమి కోతల మధ్య
రేటుకు రాని విత్తుల పిప్పి మధ్య
బిక్కుబిక్కుమంటూ తొంగిచూస్తూ
అక్కడక్కడే తచ్చాడుతున్నాడు
రైతు లేడని ఎవరన్నారు
చీడ తొలిచిన వేర్ల నడుమన
ఎరువుల అధిక ధరల మధ్యన
గిట్టుబాటు కాని
ఎద్దుల గిట్టల నడిమధ్యన
ఇరుక్కుపోయి ఎరక్కపోయాడు
రైతున్నాడు సుమీ.

- నరెద్దుల రాజారెడ్డి
సెల్: 9666016636

భూముల రీ సర్వేలో ఎస్‌ఓపి నిబంధనలకు తూట్లు

- గవర్నర్‌కు వడ్డే, కేశవరావు బృందం వినతి
- రికార్డులన్నీ తప్పుల తడక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైఎస్‌ఆర్ జగనన్న స్వచ్ఛ భూహక్కు , భూరక్ష పథకంలో చేపట్టిన భూముల రీసర్వేలో పాటించాల్సిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్(ఎస్‌ఓపి) నిబంధనలు అమలు జరగడం లేదని, రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు తెలిపారు. సర్వేలో లోపాలపై సోమవారం ఉదయం ఎఐఎకెఎస్ నాయకులు పి.వి.సుందరరామరాజు, రైతు నాయకులు ఎర్నేని నాగేంద్రనాథ్, తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా నరేంద్రతో కలిసి గరవ్నర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. భూముల రీ సర్వే అనంతరం రైతుల భూములకు సంబంధించిన వివరాలు రికార్డుల్లో సక్రమంగా నమోదు కాకపోతుండటంతో రైతులు కోర్టును ఆశ్రయించాల్సి వస్తోందని పేర్కొన్నారు. భూముల రీసర్వేతో పక్కాగా రికార్డులు తయారవుతాయని రైతులు ఆనందపడ్డారని, అమలులో అనుకున్నట్లు జరగడం లేదని తెలిపారు. ప్రభుత్వం టార్గెట్లు నిర్ణయించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడంతో అధికారులు నిబంధనలు పాటించడం లేదన్నారు. రెవెన్యూ రికార్డులు, అడంగల్‌ను సరిచూడాలని, రెండోదశలో డ్రోన్‌లో తీసిన ఫోటోలు అప్‌లోడ్ చేయాలని, అనంతరం రైతులకు నోటీసు ఇచ్చిన తరువాత వారి వద్ద ఉన్న ఆధారాలు, వివరాలు సేకరించాలని, నాలుగోదశలో గ్రౌండ్ వ్యాల్యుడేషన్‌లో రైతులకు వివరాలు తెలపాలని అన్నారు. రికార్డుల్లో ఏవైనా తేడాలుంటే మండల మొబైల్ మేజిస్ట్రేట్ తప్పులను సరిచూసిన అనంతరం రికార్డులు తయారు చేయాల్సి ఉందన్నారు. ఆచరణలో ఇందుకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారని నేతలు పేర్కొన్నారు. ఇదే సమయంలో రైతులకు ఎటువంటి సమాచారమూ లేకుండా అధికారులు ఫైనల్ నోటిఫికేషన్ ఇస్తున్నారని, ఫలితంగా రికార్డుల్లో ఏదైనా తేడా ఉంటే కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉంటున్నాయన్నారు. సర్వే జరిగిన గ్రామాల్లో రికార్డులు తప్పులు తడకగా ఉంటున్న విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. 1971 ఆర్‌ఓఆర్ యాక్ట్ ప్రకారం తహసీల్ధార్ రికార్డులు చేయాల్సి ఉండగా విఆర్‌ఓలు నమోదు చేయడం వల్ల తప్పులు జరుగుతున్నాయన్నారు. 22 లక్షల మంది పేదలు సాగుచేసుకుంటున్న భూములు 22(ఎ) , చుక్కల భూములు నేడు 34 లక్షలకు వెళ్లాయన్నారు. 1954కు ముందు ఇచ్చిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయాలని జిఓలు ఇచ్చినప్పటికీ అమలు కావడం లేదన్నారు. ధాన్యం దిగుబడులు పెరిగాయని, ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేసే ప్రక్రియలో 26 క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటారని, 26 నుంచి 30 క్వింటాళ్లకు పెంచాలని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. 1318 రకాన్ని మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని 1061 రకం కొనుగోలు చేస్తున్నారన్నారు. ఫలితంగా కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, సంబంధిత మంత్రులు, సివిల్ సప్లై కమిషనరుతో ఈ విషయం గురించి మాట్లాడాలని కోరినట్లు తెలిపారు. తేమ శాతాన్ని ఆర్‌బికెలో కాకుండా మిల్లర్లు వద్ద పరిగణలోకి తీసుకోవడం ద్వారా రైతులకు నష్టం జరుగుతోందన్నారు.

తప్పుల తడక

- లోపభూయిష్టంగా వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకం ఎల్‌పిఎంలు
- ప్రభుత్వ, ప్రయివేటు భూములు ఒకే ఎల్‌పిఎం
- భూ విస్తీర్ణంలోనూ వ్యత్యాసాలు
- లబోదిబోమంటున్న రైతులు

ప్రజాశక్తి- కృష్ణా, శ్రీకాకుళం ప్రతినిధులు

- కృష్ణా జిల్లా పామర్రు మండలం కనుమూరులో పర్చూరి కృష్ణమూర్తికి 3 ఎకరాల 30 సెంట్లు భూమి ఉంది. రీ సర్వేలో మూడు సెంట్లలో వ్యత్యాసం చోటు చేసుకుంది. సెంటు రూ.27 వేలు చొప్పున మూడు సెంట్లకు మొత్తం రూ.81 వేల విలువైన స్థిరాస్తి కోల్పోవాల్సి వచ్చిందని ఆయన వాపోతున్నారు.
- కృష్ణా జిల్లా గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరులో అట్లూరి శేషగిరి కుటుంబానికి 5.91 ఎకరాల్లో కొంత వ్యవసాయ భూమి, మరికొంత ఆక్వా చెరువుగా ఉంది. రీ సర్వేలో 70 సెంట్లు కోల్పోయినట్లు బాధితుడు వాపోతున్నాడు. మళ్లీ సర్వే చేసి లోపాలు సవరించాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు - భూ రక్ష పథకం కింద చేపట్టిన సర్వే తప్పుల తడకగా సాగుతోంది. ల్యాండ్ పార్శిల్ మ్యాప్‌లలో (ఎల్‌పిఎం) తీవ్ర లోపాలు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వ, ప్రయివేటు భూములు ఒకే ఎల్‌పిఎంలో నమోదయ్యాయి. మరోపక్క రీ సర్వే చేసే క్రమంలో భూ విస్తీర్ణంలో వస్తున్న వ్యత్యాసాలు భూ యజమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మొదటి, రెండో దశల్లో కృష్ణా జిల్లాలోని వంద గ్రామాలకు సంబంధించిన 77,172 ఎకరాల 80 సెంట్లు విస్తీర్ణంలో భూముల రీ సర్వే పూర్తయినట్లు జిల్లా యంత్రాంగం ప్రకటించింది.

ఈ గ్రామాల్లో సర్వే సంఖ్యలను మార్చి 52,092 ల్యాండ్ పార్శిల్ మ్యాప్ (ఎల్‌పిఎం)లు కేటాయించారు. ప్రభుత్వ, ప్రయివేటు భూములకు ఒకే ఎల్‌పిఎం ఇచ్చారు. దీంతో, ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్లు జరిగిపోయే ప్రమాదం ఉందని అధికార యంత్రాంగం ఆందోళన చెందుతోంది. వివిధ రిజిస్ట్రేషన్ విలువలున్న భూములను ఎల్‌పిఎంలో కలిపివేశారు. భూముల రిజిస్ట్రేషన్ల విలువలు నిర్ధారించడం సంక్లిష్టంగా మారింది. భూముల విలువల ఆధారంగానే నిర్దేశించిన ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి వీలవుతుంది.

సర్వే సంఖ్య ఆధారంగానే రిజిస్ట్రేషన్లు

రీ సర్వే పూర్తయిందని 13 నోటిఫికేషన్ ఇచ్చిన గ్రామాల్లో పూర్వపు సర్వే సంఖ్యలను పక్కనపెట్టి ఎల్‌పిఎం ఆధారంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిర్వహించాలని రిజిస్ట్రేషన్ శాఖ రాష్ట్ర అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సర్వే పూర్తయిన వంద గ్రామాలకుగానూ 51 గ్రామాల్లో ఎల్‌పిఎం ఆధారంగా రిజిస్ట్రేషన్లు నిర్వహించేందుకు జిల్లా అధికారులు సన్నద్ధమయ్యారు. ఎల్‌పిఎంలలో ఉన్న లోపాలను గుర్తించి విరమించుకున్నారు. వీటిని సవరించే పనిలో ఉన్నారు. రీ సర్వేకు ముందు పూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్సు (రెవెన్యూ రికార్డుల్లో లోపాలు సవరించడం) చేయాలి. ఆ తర్వాత గ్రామ సరిహద్దులను నిర్ణయించి భూ యజమానులకు నోటీసులు ఇవ్వాలి. చాలా గ్రామాల్లో నోటీసులు ఇవ్వకుండానే రీ సర్వే పూర్తి చేస్తున్నారు. ఈ క్రమంలో సమస్యలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి.

శ్రీకాకుళం జిల్లాలోనూ

శ్రీకాకుళం జిల్లా కవిటి మండల కేంద్రానికి చెందిన బెందాళం వేణుకు పుటియాదల రెవెన్యూ పరిధిలో 52 సెంట్లు ఉంటే సర్వేలో 48 సెంట్లు ఉన్నట్లుగా తేల్చారు. ఆన్‌లైన్‌లో 44 సెంట్లు నమోదు చేశారు. వారసత్వంగా తమ అనుభవంలో ఉన్న భూమి వేరే వ్యక్తి పేరు మీద ఉందని, ఆ వ్యక్తిని తీసుకురమ్మని సర్వే సిబ్బంది చెప్తున్నారని, తాను ఎక్కడి నుంచి తీసుకురావాలని ఆయన ఆవేదన చెందుతున్నాడు. సర్వే చేస్తున్నప్పుడు చుట్టుపక్కన ఉన్న రైతులను పిలిచి వారి అభిప్రాయాలు, అభ్యంతరాలు తీసుకోకుండా సర్వే సాగిస్తున్నారని ఆయన వాపోయారు. బూర్జ మండలం మదనాపురానికి చెందిన జి.ఆదినారాయణకు ఎకరా 86 సెంట్ల భూమి ఉంది. తరతరాలుగా అందులోనే వ్యవసాయం చేస్తున్నారు. సర్వే చేసిన తర్వాత 86 సెంట్లే ఉందని అధికారులు నోటీసు ఇవ్వడంతో ఆయన షాక్ తిన్నారు. పలుమార్లు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లినా ఆ సమస్య పరిష్కారం కాలేదు.

వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

- ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోమని ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. సోమవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం కార్యకర్తగా పనిచేస్తానని పేర్కొన్నారు. మంగళవారం ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఎపిసిసి నేతలు కలుస్తామని అన్నారు. ఏపిలో కాంగ్రెస్ బలోపేతానికి తీసుకోవాల్సిన నిర్ణయాలపై అధిష్టానం సలహాలు తీసుకుంటామని తెలిపారు. భారత్ జోడో యాత్రకు మంచి స్పందన వచ్చిందని చెప్పారు. రాష్ట్ర విభజన వల్ల కాంగ్రెస్‌కి నష్టం జరిగిందని, చంద్రబాబు, జగన్ పాలన చూసిన తరువాత కాంగ్రెస్ పార్టీనే మేలు చేయగలదని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. అంశాల వారీగా కలిసొచ్చే పార్టీలతో కలిసి పోరాటం చేస్తామన్నారు.

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

Finkurve Financial Services LTD. through his facilitated partner **Augmont Gold Tech Pvt. Ltd.** వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: **02.12.2022** వ సమయం **10** గంటలకు **Augmont Gold For Alld No. 26-25-29, 1st Floor, Gnavoluvari Street, Gandhi Nagar, BRTS Junction, Vijayawda - 520003.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

VIJAYWADA : LRKVGLWI, LRKVQR60, LRKXF37Y, VIJA-4T93, VIJA-KC2A, VIJA-PT11, VIJA-NMCF, VIJA-BD4H, VIJA-BYGI, VIJA-KSZY, VIJA-2IOR, VIJA-U1F8, VIJA-K7KQ, VIJA-HYMH, VIJA-03756, VIJA-88053, VIJA-25952, VIJA-45408, VIJA-60734, VIJA-67785.

For More Details, Contact: Ramprasad Nandipati, Mob. 9246482477

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

కులవివక్షకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమం

- కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలో డిఎస్‌ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

కులవివక్షకు వ్యతిరేకంగా అందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాడాలని దళిత సోషన్ ముక్తి మంచ్ (డిఎస్‌ఎంఎం) జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరగనున్న కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర మహాసభ కర్నూలులోని గోల్డెన్ ఫంక్షన్ హాలు (పి.షడ్రక్, ఆర్‌పి.రాజు, వీరన్న నగర్‌లో)లో సోమవారం ప్రారంభమైంది. ముందుగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.రాజగోపాల్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం అమరవీరులకు నాయకులు, ప్రతినిధులు నివాళు లర్పించారు. గత మహాసభ నుండి అమరులైన విప్లవ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ప్రకృతి విపత్తులలో మరణించిన వారికి సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని కెవిపిఎస్ నాయకులు కృష్ణమోహన్ ప్రవేశపెట్టగా మహాసభ ఆమోదించింది. అమరులకు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో వి.శ్రీనివాస రావు ప్రారంభోపన్యాసం చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీయాలని బిజెపి చూస్తోందన్నారు. కెవిపిఎస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. వివక్ష రూపాలను నిర్దిష్టంగా అధ్యయనం చేసి పాలకుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. రాజ్యాంగంలో దళితుల కోసం రూపొందించిన చట్టాలు, హక్కుల అమలుకు కృషి చేయాలన్నారు. అనంతరం కార్యదర్శి నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి ప్రవేశపెట్టారు. దీనిపై జిల్లాల వారీగా చర్చల్లో పాల్గొన్నారు. మహాసభ అధ్యక్షవర్గంగా రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, జి.నటరాజ్, ఎండి ఆనంద్‌బాబు, బి.లక్ష్మి వ్యవహరించారు. మహాసభకు 22 జిల్లాల నుండి 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభలో ప్రజానాట్య మండలి కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. దళితుల సమస్యలు, దళితులపై జరుగుతున్న దాడులు వంటి వాటిపై 12 తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు. నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోనున్నారు.

కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రకటన

మహారాజ శ్రీ విజయవాడ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No.1841/2019

బిట్వీన్ :
కరూర్ వైశ్యా బ్యాంక్ లి., కంకిపాడు బ్రాంచ్ ... వాది
మరియు
పిన్నమనేని పూర్ణచంద్ర రావు & ఇతరులు ...ప్రతివాదులు
1) పిన్నమనేని పూర్ణ చంద్రరావు, తండ్రి : వెంకట కృష్ణా రావు, డి.నెం. 2-84, తెన్నేరు పోస్టు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా.
2) పిన్నమనేని కరుణ కుమారి, భర్త : పూర్ణచంద్ర రావు, డి.నెం. 2-84, తెన్నేరు పోస్టు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా.
3) వజ్జా సూరి బాబు, తండ్రి : నారాయణ రావు, నివాసం : డి.నెం. 2-138, తెన్నేరు గ్రామం, తెన్నేరు పోస్టు, కంకిపాడు మండలం.

వాది **రూ.2,42,983.43** పై॥ ప్రతివాదుల నుండి రాబట్టుకునే నిమిత్తము పై నెంబరు దావా వేసియున్నారు. కావున ప్రతివాదులు అయిన 1,2,3 **ది.15.12.2022** ఉదయం గం॥ **10.30** ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారిచే మీ వరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.15/12/2022

ఎమ్.ఎస్. ఖలీద్, బికాం., అడ్వకేట్,
54-18-39, రోడ్ నెం.1, రేడియోకాలనీ, ఐటిఐ కాలేజ్ రోడ్, విజయవాడ - 520008. ఫోన్: 9392111319

ఈస్ట్ కోస్ట్ రైల్వే

1. టెండరు ప్రకటన నెం. eT-Central-WAT-38-2022, తేదీ. 23.11.2022
పని పేరు: వాల్తేరు డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/అరకు వారి పరిధీలో KK లైను నందు అరకు వద్ద రెస్ట్‌హౌస్‌లు (ఆఫీసర్స్ రెస్ట్ హౌస్/ వివిపి & పాత SRH మరియు హాలిడే హోమ్) 24 నెలల కాలంనకు అవుట్ సోర్సింగ్ ద్వారా అప్ కీపింగ్ మరియు మెయింటెనెన్స్ చేయుట.
సుమారు పని విలువ: ₹ 33,21,552.10, బయానా: ₹ 66,400/-.

2. టెండరు ప్రకటన నెం. eT-Central-WAT-39-2022, తేదీ. 23.11.2022
పని పేరు: డివిజనల్ ఇంజనీరు (సెంట్రల్) / వాల్తేరు వారి పరిధీలో KK లైను నందు గ్యాంగ్ టూల్ కమ్ విశ్రాంతి గదులు నిర్మించుట.
సుమారు పని విలువ: ₹ 1,46,90,312.03, బయానా: ₹ 2,23,500/-.

3. టెండరు ప్రకటన నెం. eT-Central-WAT-40-2022, తేదీ. 23.11.2022
పని పేరు: వాల్తేరు డివిజన్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/కోరాపుట్ వారి పరిధీలో KK లైను నందు కొత్తవలస-కోరాపుట్ రైల్వే స్టేషన్లు మధ్యన వంతెన నెంబర్లు 169, 200, 243, 249, 361, 364, 176 & 116 పైన బీటలు పడిన స్టీల్ చానెల్స్ స్లీపర్లు యొక్క TBCSR (H-బీమ్) మరియు క్యాజువల్ రిన్యువల్ & వంతెన నెం. 446, 491, 506, 519, పైన చానెల్ స్లీపర్లు యొక్క త్రూ ఫిట్టింగ్ రిన్యువల్ మరియు వంతెన నెం. 380, 381, 393, 396, 442, 451, 462, 468పైన చెక్కర్డ్‌ప్లేట్ యొక్క రీప్లేస్‌మెంట్ చేయుట.
సుమారు పని విలువ: ₹ 1,40,72,324.84, బయానా: ₹ 2,20,400/-.

పని పూర్తి చేయు కాలం: (వ.నెం. 1 కొరకు) 24 (ఇరవై నాలుగు) నెలలు, (వ.నెం. 2 కొరకు) 10 (పది) నెలలు & (వ.నెం. 3 కొరకు) 12 (పన్నెండు) నెలలు.
టెండరు ముగింపు తేదీ & సమయం: (అన్ని టెండర్లకు) 15.12.2022న 1330 గంటలకు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు
PR-750/N/22-23

క్యాన్సర్‌పై వైద్యంలో దేశానికి ఎపి ఆదర్శవంతం

- రాష్ట్ర వైద్య శాఖ మంత్రి విడదల రజిని
- ఎపికి సహకరిస్తాం : నాట్ హెల్త్ ఇండియా ప్రతినిధులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

క్యాన్సర్ రోగానికి సంబంధించి వైద్యం అందించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతంగా పనిచేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఏపిలో వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతస్థాయి కమిటీని నాట్ హెల్త్ ఇండియా సంస్థ రౌండ్ టేబుల్ సమావేశం కోసం ఆహ్వానించింది. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ఏపి నుంచి వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత స్థాయి కమిటీ ప్రపంచస్థాయి సంస్థల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైంది. ఏపి నుంచి మంత్రి విడదల రజినితోపాటు వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిఎస్ నవీన్ కుమార్ పాల్గొన్నారు. నాట్ హెల్త్ ఇండియా ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పేదలందరికీ వైద్యం అత్యంత వేగంగా, ఉచితంగా, సులువుగా అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. క్యాన్సర్ వల్ల ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక ఆస్పత్రులు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. సమావేశానికి హాజరైన నాట్ హెల్త్ ఇండియాతోపాటు ఆయా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ఏపిలో అందుబాటులోకి తీసుకొస్తున్న నూతన వైద్య కళాశాలలకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. పరికరాలు, మందులు, సాంకేతిక సేవలు అందించే విషయంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు. సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

రెడ్ క్రాస్ ఉద్యమంలో కలెక్టర్లదే కీలక భూమిక : గవర్నర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రెడ్‌క్రాస్ ఉద్యమంలో జిల్లాస్థాయిలో కలెక్టర్లదే కీలక భూమికని, స్వచ్ఛంధ సంస్థల మధ్య సమన్వయం చేసుకుంటూ పేదలకు సేవలు అందేలా చూడాలని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. అవసరమైన వనరులను సమకూర్చి రెడ్‌క్రాస్ ఉద్యమం పెద్దఎత్తున సాగేలా సహకరించాలన్నారు. సోమవారం రాజ్‌భవన్‌లో రెడ్‌క్రాస్ సేవలకు విభిన్న రూపాల్లో తోడ్పాటు అందించిన సీనియర్ ఐఎఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్లకు గవర్నర్ అవార్డులు అందజేశారు. రెడ్‌క్రాస్ నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రకృతి విపత్తు ప్రతిస్పందన దళాన్ని గవర్నర్ ప్రారంభించారు. ఇందుకోసం నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.45 లక్షలు అందించడంతో కొనుగోలు చేసిన రెండు వాహనాలను గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విపత్తులు, ప్రకృతి వైపరీత్యాలు సమయంలో ప్రజల ఇబ్బందులను తగ్గించడంలో ప్రభుత్వయంత్రాంగం చేస్తున్న కృషికి అనుబంధంగా రెడ్‌క్రాస్ మానవతా సేవలను అందించడంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ సందర్భంగా పలువురు కలెక్టర్లకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు ఆర్‌పి సిసోడియా, రెడ్‌క్రాస్ ప్రధాన కార్యదర్శి ఎకె ఫరీధా పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన సమాచార కమిషనర్లు

రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనరు పి.శ్యామ్యూల్ జోనాథన్, సమాచార కమిషనరు ఆర్ మహబూబ్ భాష సోమవారం గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను రాజ్‌భవన్‌లో కలిశారు.

POONAWALLA HOUSING FINANCE Apna Ghar, Apni Pehchan

పూనవాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
రిజిష్టర్డ్ కార్యాలయం: 602, 6వ అంతస్తు, జీరో వన్ ఐటి పార్క్, సర్వే నం.79/1, ఘోర్పడి, ముంధ్వా రోడ్, పూణే-411036

అనుబంధం-4 (రూల్ 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు పై కార్పొరేట్/రిజిష్టర్డు ఆఫీసు యొక్క **పూణావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి "చట్టం"గా పేర్కొనబడును) మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **25 నవంబర్, 2022న** స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **పూణావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)** కి బకాయి మొత్తాలను మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. స్వాధీనంలోని తీసుకున్న ఆస్తి వివరాలు ఇందు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం	రుణగ్రహీతల పేరు	ఆస్తి వివరణ	స్వాధీనతా తేది	చట్టబద్ధ డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసులో మొత్తాలు (రూ)
1.	కొండేటి లూథెర్‌సాంసన్, గుండాలా, వనిత రాణి, కొండేటి వరుణ్ కుమార్.	కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పాయకపురం, విజయవాడలో గల శ్రీ లక్ష్మి నరసింహ ఎంక్లేవ్ లో 2వ అంతస్తులోని ఫ్లాట్ నం.ఎస్ఎఫ్2, ప్లాట్ నం.55గల ఆరుఎస్సు నం.లు18/1, 19/2సి తో 80చ.అ.ల కారు పార్కింగు మరియు ఉమ్మడి ఏరియా, బాల్కనితోసహా 1021చ.అ.ల ప్లింతు ఏరియాలో 2వ అంతస్తులో దానిపై ఫ్లాటుతోపాటు 223.66 చ.గ.లు లేదా 187.00చ.మీ.ల పూర్తి విస్తీర్ణంకుగాను సూచించని మరియు విడదీయలేని ఉమ్మడి హక్కులతో 37చ.గ.లు లేదా 30.93చ.మీ.ల తాకట్టుపెట్టిన ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు:** సైటు కొరకు: **తూర్పు:** ప్లాటు నం.77; **దక్షిణం:** ప్లాటు నం.56; **పడమర:** 33అ.ల వెడల్పు రోడ్డు; **ఉత్తరం:** ప్లాటు నం.54; ఫ్లాటు కొరకు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై; పడమర: మెట్లు మరియు ఉమ్మడి కారిడార్; ఉత్తరం: ఓపెన్ టు స్కై.	25/11/2022	7-May-22	హెచ్ఎం/0053/హెచ్/18/100304, చెల్లించాల్సిన తేదీ వరకు 14.00%తో వార్షికానికి వడ్డీతోపాటు 07.05.2022 నాటికి రూ.24,92,480.74పై.లు (రూపాయలు ఇరువై నాలుగు లక్షల తొంబై రెండు వేల నాలుగు వందల ఎనభై మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే)

ప్రదేశం: విజయవాడ
తేది: 29.11.2022

సం/- అధీకృత అధికారి
పూనవాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)

SHRIRAM City MONEY WHEN YOU NEED IT MOST

శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: ఆఫీసు నం.123, అంగప్ప నైకెన్ స్ట్రీట్, చెన్నై-600001.
అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు: తెలంగాణ రాష్ట్రం కొరకు- నం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్, లిబర్టీ రోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029.
ఆఫీసు చిరునామా: డోర్ నం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు-534002.

డిమాండ్ నోటీసు.
ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహరుణగ్రహీతలు/హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయబడునది ఏమనగా,మీరు **శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్** నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము మీకు ఆర్థిక సహాయం చేశామని గుర్తించుకోండి, రుణగ్రహీతలు/హామీదారులు వాయిదా తేదీ ప్రకారం వడ్డీ మరియు అసలును తిరిగి చెల్లించుటలో వివిధ రకాలుగా డిఫాల్ట్‌చెందారు. అందుకుగాను**శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి ఉద్దేశ్యంతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన ఆదేశాలు/మార్గదర్శకాలతో అనుసరించి ఖాతాను నాన్‌పెర్ఫామింగ్ అసెట్స్ గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసు జారీచేసి, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులను నోటీసులు స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలు పై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోసహా మరియు ఇన్సిడెంటల్ చార్జీలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటిని తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
చివరగా తెలిసిన వారి చిరునామాలకు వారికి నోటీసులు జారీచేయబడినవి అవి బట్వాడా కాకుండానే వెనుదిరిగినవి మరియు అట్టి విషయంలో వారిని బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలకు రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర.సం.	రుణ ఖాతా నం. & రుణగ్రహీత(ల)/హామీదారుల పేరు & చిరునామా	ఎన్‌పిఏ తేదీ & రుణ మొత్తాలు	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తాలు
1.	**1. రుణ ఖాతా నం. ఇఎల్‌ఆర్‌యుబిటిఎఫ్2102230003: 1) రమేష్ దుర్గాసి, తండ్రి రాంబాబు, హిందు,** వయస్సు 50 సం॥లు, డోర్ నం.9-31-19, రాయన చిట్టిబాబు విధి, విజయవాడ, కృష్ణా. **2) దుర్గాసి రాధిక, భర్త రమేష్,** హిందు, వయస్సు 40 సం॥లు, డోర్ నం.9-31-19, రాయన చిట్టిబాబు విధి, విజయవాడ, కృష్ణా. **3) బొంతు వర ప్రసాద్, తండ్రి కిరీటం,** హిందు, వయస్సు 45సం॥లు, డోర్ నం.59ఎ-18-13, టీచర్స్ కాలని, విజయవాడ, కృష్ణా. **4. బొంతు రజని, భర్త వర ప్రసాద్,** హిందు, వయస్సు 40సం॥లు, డోర్ నం.59ఎ-18-13, టీచర్స్ కాలని, విజయవాడ, కృష్ణా. **5. షేక్ అల్లాబక్ష్ అఫ్రోజ్, తండ్రి సయ్యద్ హుసేన్,** హిందు, వయస్సు 55సం॥లు, ఎఫ్ఎఫ్15, 1వ అంతస్తు, ఎ-బ్లాక్, విజయవాడ, కృష్ణా.	05-10-2021 Rs. 50,00,000/-	16-09-2022 & 16.09.2022 నాటికి రూ.89,00,244/- + తదుపరి వడ్డీ + చార్జీలు, ఖర్చులు, వ్యయాలు మొ॥నవి.
	ఆస్తులు/సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: కృష్ణా జిల్లా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట సబ్-డిస్ట్రిక్ట్, పటమట గ్రామ ఖాతాల మెట్ట భూమి, ఆర్.ఎస్.నం.134/5చేత కవరుచేయబడిన మరియు దీని ప్లాన్ ప్రకారం లేఅట్‌గా అభివృద్ధిచేయబడిన ప్లాట్ నం.20, ఆర్‌సిసి భవనము నం.59ఎ-18-13, అసెస్మెంట్ నం.1073135378తోపాటు 258.67చ.గ.లు లేదా 216.197చ.మీ.ల ఆస్తి బదలాయింపు తరువాత, సైటు యొక్క విస్తీర్ణం 259.67చ.గ.లు లేదా 217.033చ.మీ.లు. **సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నం.9, **దక్షిణం:** ఆర్.ఎస్.నం.134/5లో స్థలం, **పడమర:** బజారు, **ఉత్తరం:** ప్లాటు నం.19 సైటు.		

పై చెప్పిన పరిస్థితిల్లో, ఇందుమూలంగా పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినచోట)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల్లోగా పై పేర్కొన్న బకాయి మొత్తాలును తదుపరి వడ్డీ& వర్తించబడు చార్జీలుతోసహా చెల్లించలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు దాని క్రింది వర్తించు రూల్స్ తో రుణగ్రహీతలు మరియు తాకట్టుదారుల సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకొనుటతో పాటు సెక్యూర్డ్ అసెట్స్ పై ఈ నోటీసు తేదీ యొక్క 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న వారి సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర రూపాల్లో రుణగ్రహీత బదిలీచేయు అధికారాలను కోల్పోతారని దయచేసి గమనించగలరు.

తేది: 28.11.2022, ప్రదేశం: ఏలూరు
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్.

ADITYA BIRLA CAPITAL PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరవాల్, గుజరాత్ 362266
బ్రాంచ్ ఆఫీస్: జి కార్పొరేషన్ టెక్ పార్క్, కాసరవడవలి, ఘోడ్‌బందర్ రోడ్, థానే 400607 (మహారాష్ట్ర)

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 3(1) కింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002
సెక్షన్ 13(2) కింద ప్రత్యామ్నాయ నోటీసు

ఆదిత్యబిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్ఎఫ్ఎల్) నుండి పొందిన రుణసౌకర్యమునకు సంబంధించిన బకాయిలను సకాలంలో చెల్లించటంలో ఈ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు విఫలమైనందున, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణఖాతాలను నిరర్థక అస్తులుగా ప్రకటించబడినట్లు ఈ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియచేయటమైనది. పైన పేర్కొనబడిన సర్ఫేసీ చట్టం సెక్షన్ 13(2) ప్రకారం బకాయి సొమ్మును చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే వరకూ జమ అయ్యే వడ్డీ, వర్తించే ఇతర ఖర్చులు, ఛార్జీలతో కలిపి మొత్తం సొమ్మును నోటీసు అందిన 60 రోజుల్లోగా పూర్తిగా చెల్లించాలని కోరుతూ ఎబిహెచ్ఎఫ్ఎల్ చివరిగా తెలిసిన వారి చిరునామాలకు డిమాండ్ నోటీసులు జారీ చేసింది. దీనితో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 3 ప్రకారం పత్రికా ప్రచురణ ద్వారా కూడా ఈ నోటీసు జారీ చేయటమైనది.

క్ర.సం	రుణగ్రహీత/సహరుణగ్రహీత మరియు హామీదారు/సహ హామీదారు పేరు, రుణఖాతా నెం.	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు ప్రకారం ఆ తేదీ నాటికి బకాయి పడిన సొమ్ము
1	1. శనగపాటి సోమశేఖర్, డోర్ నెం.8-82/3, వార్డు నెం.12, ఫ్లాట్ నెం.101, 1వ ఫ్లోర్, శ్రీవిద్యా స్కూల్ వద్ద, పాత కరెంట్ ఆఫీస్ లేన్, ట్రెండ్‌సెట్ టవర్స్, శ్రీవిద్యా స్కూల్ వద్ద, ఆర్ఎస్ నెం.834/4, 823, 829, 830, 834/3, 834/2, నందిగామ నగర పంచాయితీ, నందిగామ, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521366. 2. శనగపాటి కుమారస్వామి, డోర్ నెం.8-82/3, వార్డు నెం.12, ఫ్లాట్ నెం.101, 1వ ఫ్లోర్, శ్రీవిద్యా స్కూల్ వద్ద, పాత కరెంట్ ఆఫీస్ లేన్, ట్రెండ్‌సెట్ టవర్స్, శ్రీవిద్యా స్కూల్ వద్ద, ఆర్ఎస్ నెం.834/4, 823, 829, 830, 834/3, 834/2, నందిగామ నగర పంచాయితీ, నందిగామ, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521366. 3. శనగపాటి ధనలక్ష్మి, డోర్ నెం.8-82/3, వార్డు నెం.12, ఫ్లాట్ నెం.101, 1వ ఫ్లోర్, శ్రీవిద్యా స్కూల్ వద్ద, పాత కరెంట్ ఆఫీస్ లేన్, ట్రెండ్‌సెట్ టవర్స్, శ్రీవిద్యా స్కూల్ వద్ద, ఆర్ఎస్ నెం.834/4, 823, 829, 830, 834/3, 834/2, నందిగామ నగర పంచాయితీ, నందిగామ, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521366. 4. సోమశేఖర్ కాంట్రాక్ట్ వర్క్స్, డోర్ నెం.8-82/3, వార్డు నెం.12, ఫ్లాట్ నెం.101, 1వ ఫ్లోర్, శ్రీవిద్యా స్కూల్ వద్ద, పాత కరెంట్ ఆఫీస్ లేన్, ట్రెండ్‌సెట్ టవర్స్, శ్రీవిద్యా స్కూల్ వద్ద, ఆర్ఎస్ నెం.834/4, 823, 829, 830, 834/3, 834/2, నందిగామ నగర పంచాయితీ, నందిగామ, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521366. 6. శనగపాటి కుమారస్వామి, డోర్ నెం.18-94, ఆంధ్రాబ్యాంక్ రోడ్ వద్ద, విటిసి నందిగామ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 521185, 6. శనగపాటి ధనలక్ష్మి, 28-125/1, చిన్న మసీదు పక్కన, నందిగామ కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521185, 7. శనగపాటి ధనలక్ష్మి, 119 ఉమా కాలనీ, నందిగామ మండలం, నందిగామ, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521185, 8. సోమశేఖర్ కాంట్రాక్ట్ వర్క్స్, 119 ఉమా కాలనీ, నందిగామ మండలం, నందిగామ, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521185, 9. శనగపాటి కుమారస్వామి, కేరాఫ్ శ్రీ బాలాజీ కోటింగ్స్, శ్రీ విఘ్నేశ్వర కాంప్లెక్స్, షాప్ నెం.3, భాస్కర్ జ్యూయలరీ పక్కన, నందిగామ, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521185. రుణఖాతా నెం. LNVIJ0HL-10210104076 & LNVIJ0HL-10210104077	01-11-2022	22-11-2022	Rs. 20,08,498/- (ఇరవై లక్షల ఎనిమిది వేల నాలుగు వందల తొంభైతొమ్మిది రూపాయలు మాత్రము) తో పాటు 09-11-2022 నాటి వరకూ బకాయి పడిన అసలు బకాయిలు (వర్తించిన లేట్ ఛార్జీలతోకలిపి) మరియు జమ అయిన వడ్డీ.

స్థిరాస్థి వివరములు: ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా నందిగామ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, నందిగామ నగర పంచాయితీ ఏరియా, నందిగామ మండలం నందిగామ టౌన్ ఆర్ఎస్ నెం.834/3లో మొత్తం 1161.6 చ.గజాల విస్తీర్ణంలో 730చ.అడుగుల విస్తీర్ణంలో 'ట్రెండ్‌సెట్ టవర్స్' పేరుతో నిర్మితమైన భవనం, 17 చ.గజాల విస్తీర్ణం కలిగిన అవిభక్త, అనిర్దేశిత స్థలంతో పాటు భవనం బి బ్లాక్‌లో 1వ ఫ్లోర్‌లో 900 చ.అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన ఫ్లాట్ నెం.101 మొత్తం. హద్దులు: తూర్పు. ఓపెన్ టు స్కై, పశ్చిమం. ఓపెన్ టు స్కై, ఉత్తరం. జాయింట్ కారిడార్, దక్షిణం. ఓపెన్ టు స్కై.

ఈ నోటీసు ద్వారా లభించిన 60 రోజుల గడువులోగా బకాయి మొత్తమును (చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే వరకూ జమ అయ్యే వడ్డీ, వర్తించే ఇతర ఖర్చులు, ఛార్జీలతో కలిపి) చెల్లించి తనఖా ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా రుణగ్రహీతలకు సూచించటమైనది. ఇందులో విఫలమైతే సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్ట నిబంధనల ప్రకారం ఆస్తిని స్వాధీనం చేసుకోవటంతో పాటు రుణగ్రహీతల స్వంత ఖర్చులపైనే ఆస్తులను విక్రయించి బకాయిలను రికవరీ చేసుకునేందుకు ఎబిహెచ్ఎల్ అధికారం కలిగి వున్నది. ఇందుకు విరుద్ధంగా ఏం జరిగినా సర్ఫేసీ చట్టం సెక్షన్ 29 /లేదా మరే ఇతర చట్ట నిబంధనల ప్రకారం మీపై చర్యలు తీసుకోబడతాయి. పైన పేర్కొన్న చట్టం లోని సెక్షన్ 13(8) ప్రకారం పైన పేర్కొన్న గడువులోగా మీరు ఎబిహెచ్ఎల్‌కు బకాయి పడిన మొత్తాన్ని తీర్చివేసినట్లయితే మీ తనఖా ఆస్తులపై తదుపరి ఎటువంటి చర్యలూ వుండవని తెలియచేయటమైనది.

తేదీ: 29-11-2022
స్థలం: విజయవాడ

సం. అధీకృత అధికారి
(ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

జాతీయ రహదారిపై ధాన్యాన్ని పోసి రాస్తారోకో చేస్తున్న రైతులు

మిల్లర్ల వైఖరితో రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి - గుడివాడ (కృష్ణా)

రైతు భరోసా కేంద్రాల్లో పరీక్షించిన ధాన్యాన్ని తీసుకునేందుకు మిల్లర్లు నిరాకరించడంతో కృష్ణాజిల్లా పామర్రు మండలం జమీగొల్వేపల్లి గ్రామం వద్ద పామర్రు - గుడివాడ వెళ్లే కత్తిపూడి జాతీయ రహదారిపై ధాన్యాన్ని పోసి రైతులు బైఠాయించారు. ముందుగా పామర్రు మండలం అడ్డాడ పరిసర ప్రాంత గ్రామాల్లో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్‌బికె సిబ్బంది పరిశీలించారు. ఆ ధాన్యాన్ని ఏ మిల్లుకు తరలించాలో రైతులకు సూచించారు. అయితే రైతులు తీసుకువెళ్లిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు నిరాకరించారు. దీంతో ఆగ్రహించిన రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక ఆర్‌బికె అధికారులు, మిల్లర్ల మధ్య తాము నలిగిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కోత కోసి పదిరోజులైనా పంట కొనేవారు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యానికి సరిపడా సంచులను సొసైటీలో ఇవ్వడం లేదన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన వ్యవసాయ అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకుని.. రైతులతో చర్చించి ఆందోళన విరమింపజేశారు.

ధాన్యం సేకరణలో కిరికిరి

- ఎంటియు 1061ని 'ఏ' నుంచి కామన్ గ్రేడ్‌కు మార్పు
- క్వింటాలుకు రూ.20 నష్టపోతామని రైతుల ఆవేదన

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

ధాన్యం సేకరణలో ప్రభుత్వం కిరికిరి చేస్తోంది. అత్యధిక విస్తీర్ణంలో సాగైన వరి వంగడం గ్రేడింగ్‌లో మార్పులు చేస్తూ ఈ నెల 26న ఉత్తర్వులు జారీ చేసింది. 19 ఏళ్లుగా 'ఏ' గ్రేడ్‌గా సేకరిస్తోన్న ఎంటియు 1061 ధాన్యాన్ని కామన్ వెరైటీగా మార్పు చేసింది. ఆర్‌బికెలకు ఇచ్చిన ధాన్యం సేకరణ ఆప్షన్‌లో సార్టెక్స్, నాన్ సార్టెక్స్, కామన్ మూడు రకాలుగా గ్రేడింగ్ చేశారు. ఈ రకం ధాన్యాన్ని కామన్ ఆప్షన్లో నమోదు చేయాలని ఆర్‌బికెలకు తాజాగా ఈ నెల 26న ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. 'ఏ' గ్రేడ్ వెరైటీలకు క్వింటాలుకు రూ.2,060, కామన్ వెరైటీలకు రూ.2040 కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రేడ్‌లో మార్పు చేయడంతో ఎంటియు 1061 రకం వంగడాన్ని సాగు చేసిన రైతులు క్వింటాలుకు రూ.20 వరకు నష్టపోనున్నారు. ఈ సీజన్లో వాతావరణం అనుకూలించడంతో ఈ రకం వంగడం అత్యధిక దిగుబడులను ఇస్తోంది. ఎకరానికి 28 క్వింటాళ్లకుపైగా దిగుబడులు వస్తున్నాయి. కామన్ వెరైటీగా నిర్ణయించడంతో ఎకరానికి రూ.560 వరకు రైతుల ఆదాయానికి గండిపడనుంది. కృష్ణా జిల్లాలో మొత్తం 3.96 లక్షల ఎకరాల్లో వివిధ రకాల వరి వంగడాలు సాగు చేశారు. ఎంటియు 1061 వంగడాన్ని అత్యధికంగా 2.50 లక్షల ఎకరాల్లో వేశారు. గ్రేడ్‌లో మార్పుతో ఈ రకం సాగు చేసిన రైతులు రూ.14 కోట్ల మేర ఆదాయాన్ని కోల్పోనున్నారు. ఈ రకం ధాన్యాన్ని ఉమ్మడి గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో కూడా సాగు చేస్తున్నారు.

సాగుపైనా ప్రభావం చూపే అవకాశం

వరి సాగు పెట్టుబడి వ్యయం భారీగా పెరిగిపోయింది. ఎకరానికి రూ.40 వేల వరకు ఖర్చవుతోంది. చీడపీడలను, అధిక వర్షాల సమయంలో ముంపు బెడదను తట్టుకుంటూ తక్కువ పెట్టుబడితోనే ఎంటియు 1061 వరి వంగడం అధిక దిగుబడులు ఇస్తోంది. 'ఏ' గ్రేడ్‌గా ఉండడంతో కామన్ వెరైటీల కన్నా అధిక ధర లభిస్తోంది.

ఇతర వంగడాలతో పోలిస్తే సాగు ఖర్చు తక్కువగా ఉండడంతో 2003 సంవత్సరం నుంచి రైతులు అత్యధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ సీజన్లో ధాన్యం సేకరణ ప్రారంభమైన పది రోజుల తర్వాత ఈ రకం వంగడాన్ని కామన్ వెరైటీకి మార్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో, భవిష్యత్తులో ఈ రకం వంగడం సాగుపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

జగదాంబ జంక్షన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఐద్వా నేతలు

రాందేవ్ బాబా, గరికిపాటిలను అరెస్టు చేయండి

- ఐద్వా జాతీయ ఉపాధ్యక్షులు పుణ్యవతి డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన రాందేవ్ బాబా, గరికపాటి నరసింహారావులను తక్షణమే అరెస్టు చేయాలని ఐద్వా జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.పుణ్యవతి డిమాండ్ చేశారు. హింసకు వ్యతిరేకంగా ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, శ్రామిక మహిళ సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో విశాఖ జగదాంబ జంక్షన్‌లో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల పట్ల హింస రోజురోజుకూ పెరుగుతోందని, కట్టడి చేయాల్సిన ప్రభుత్వమే ఉత్తరప్రదేశ్ లాంటి చోట్ల బాధ్యులకు అండగా నిలుస్తూ బాధితులకు క్షోభ మిగులుస్తోందని అన్నారు. స్వామీజీలమని చెప్పుకుంటూ సెలబ్రిటీలుగా దేశంలో చలామణి అవుతున్న కొద్దిమంది.. మహిళల వస్త్రధారణనే ప్రధాన అంశంగా చూపెడుతూ అవమానపరచడం శోచనీయమని పేర్కొన్నారు. ఇటీవల మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహారావు, రాందేవ్ బాబాలను నిర్భయ, ఈవ్ టీజింగ్ చట్టం ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల జరుగుతున్న హింసకు మద్యం, మత్తు పదార్థాలు కారణమవుతున్నాయని తెలిపారు. వాటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతు న్నాయన్నారు. మహిళా చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధి కనబరచడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ జి.ప్రియాంక, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి, డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు యుఎస్ఎన్.రాజు, సంతోష్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు బి.కుసుమ, ఎల్.జె.నాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం కరక్టే

- మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర రాజధానిని విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కరక్టేనని సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో నిరూపణ అయ్యిందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. రాజధానుల విషయంలో హైకోర్టు జోక్యం సరికాదని సుప్రీం వ్యాఖ్యలను బట్టి తెలుస్తోందని, ఇప్పటికైనా టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు జ్ఞానోదయం కావాలని అన్నారు. సోమవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. రాజధాని అంశంలో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు. చంద్రబాబునాయుడు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు ఇకనైనా విరమించుకోవాలని సూచించారు. అమరావతి రాజధాని పెద్ద స్కామ్ అని తాము మొదటి నుండి చెబుతున్నామని, నిజమైన రైతులకు ఆందోళన అవసరం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ సినిమాల్లో మాత్రమే హీరో అని రాజకీయాల్లో జీరో అని విమర్శించారు. ఆయన జనసేన అమ్ముడిపోయిన రౌడీసేనగా మారిందన్నారు. పవన్‌కల్యాణ్‌కు రాజకీయాలపట్ల చిత్తశుద్ధి వుంటే 2024లో ఎన్నిస్థానాల్లో పోటీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఏప్రిల్ నుంచి విశాఖ కేంద్రంగా పాలన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సిఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖ కేంద్రంగా పాలన సాగించనున్నారని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఎపి హైకోర్టు తీర్పుపై సోమవారం సుప్రీంకోర్టు కొన్ని కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో విశాఖలోని ప్రభుత్వ అతిథి గృహంలో అమర్‌నాథ్ మీడియా సమావేశం నిర్వహించారు. సుప్రీం వ్యాఖ్యలు న్యాయ వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు, ఆయన తోక పార్టీలు బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతమైతే మిగిలిన ప్రాంతాలు నష్టపోతాయని, అందువల్లే తమ ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయం తీసుకుందని చెప్పారు. శాసనసభకు ఉన్న అధికారాలను ప్రశ్నిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా ఉందని అప్పుడే చెప్పామన్నారు.

భారత జిడిపికి ఎస్ అండ్ పి కోత

న్యూఢిల్లీ : భారత వృద్ధి రేటు అంచనాలకు గ్లోబల్ రేటింగ్ ఎజెన్సీలు, అంతర్జాతీయ సంస్థలు వరుసగా కోత పెడుతున్నాయి. తాజాగా స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్అండ్‌పి) ఇంతక్రితం వేసిన అంచనాలకు మరో 30 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23)లో భారత జిడిపి 7 శాతానికి పరిమితం కావొచ్చని పేర్కొంది. ఇంతక్రితం ఈ అంచనా 7.3 శాతగా ఉంది. కాగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టి 6 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. 2022 డిసెంబర్ ముగింపు వరకు కూడా భారత వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ 6 శాతం ఎగువనే చోటు చేసుకోవచ్చని తెలిపింది.

రేపటి నుంచే ఉద్యోగానికి రావొద్దు..!

- యునైటెడ్ ఫర్నీచర్స్ 2,700 మందికి ఉద్వాసన

వాషింగ్టన్ : అమెరికా ఆర్థిక వ్యవస్థలో మాంద్యం ప్రభావం తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలోనే అక్కడి టెక్, రిటైల్ కంపెనీలు తమ ఉద్యోగులను భారీగా తొలగిస్తూ ప్రకటనలు చేస్తున్నాయి. తాజాగా అమెరికాలోని మిస్సిస్సిప్పిలో రెండు దశాబ్దాల నుంచి ఫర్నీచర్ తయారీలో ఉన్న యునైటెడ్ ఫర్నీచర్ ఇండస్ట్రీస్ (యుఎఫ్ఐ) ఏకంగా 2,700 మంది ఉద్యోగులను ఇంటికి పంపించింది. రేపటి నుంచే పనుల్లోకి రావొద్దని సూచిస్తూ ఈ మెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా ఒక్క పూట ముందే సమాచారం ఇచ్చింది. మీమ్మల్ని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నామని.. సంస్థ అందించే అన్ని సౌకర్యాలు రద్దయ్యాయని మరో మెయిల్‌లో సమాచారం ఇచ్చింది. ఆ సంస్థ ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. తమకు న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

చాగంటికి గురజాడ పురస్కారం తగదు

- రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

గురజాడ పురస్కారాన్ని చాగంటి కోటేశ్వరరావుకు ఇవ్వడం గాంధీజీ శాంతి బహుమతిని నాథూరాం గాడ్సేకు ఇవ్వడంతో సమానమని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం పూర్వ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ అన్నారు. అభ్యుదయవాది గురజాడ అప్పారావు పేరిట ప్రతి ఏటా గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఇచ్చే పురస్కారాన్ని ఈ ఏడాది ఛాందసవాది, ప్రవచనకారుడైన చాగంటి కోటేశ్వరరావుకు ఇవ్వడంపై అసమ్మతిని తెలియజేస్తూ సోమవారం విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సాహితీ స్రవంతి, అల్లూరి విజ్ఞాన కేంద్రం సహా పలు సాహితీ, అభ్యుదయ సంస్థల ఆధ్వర్యాన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ.. గురజాడ అభ్యుదయ భావజాలానికు, చాగంటి కోటేశ్వరరావు ఛాందసవాద ప్రవచనాలకు ఎటువంటి పొంతనా లేదని తెలిపారు. చాగంటి తన ప్రవచనాల్లో మూఢనమ్మకాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారన్నారు. ఆధ్యాత్మికానికీ, నాస్తికత్వానికీ మధ్య పురస్కార వివాదం కాదని.. అభ్యుదయానికీ, మూఢ నమ్మకాలకు మధ్య వివాదం నడుస్తోందని స్పష్టం చేశారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గురజాడ అప్పారావు తన జీవితాంతం పోరాడారని, 'కన్యాశుల్కం, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, దిద్దుబాటు' రచనల ద్వారా అభ్యుదయ భావజాలాన్ని ప్రచారం చేశారని గుర్తు చేశారు. చాగంటికి గురజాడ పురస్కారంపై అసమ్మతిని తెలియజేస్తూ విజయనగరంలో తాము ప్రకటిస్తే మీరెవరూ గురజాల పుస్తకాలు చదవలేదు అని మీడియా ద్వారా అవార్డుల కమిటీ ప్రకటించడం సరికాదన్నారు. సమావేశంలో సాహితీ స్రవంతి జిల్లా కార్యదర్శి పి.రామారావు, అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, మిత్ర సాహితీ కన్వీనర్ వర్మ, విశాఖ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి అడపా రామకృష్ణ, సాహిత్య సురభి వ్యవస్థాపక అధ్యక్షులు కల్యాణ రామారావు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ అసమ్మతిని తెలియజేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం పత్రాన్ని విడుదల చేసింది.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంవిఎస్.శర్మ

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ

పేదల కొనుగోలు శక్తి పెంచాలి

- 'వ్యవసాయ సంక్షోభం-పరిష్కార మార్గాలు' సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పేదల కొనుగోలు శక్తిని పెంచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అన్నారు. ఉద్దరాజురామం 28వ వర్ధంతి సందర్భంగా 'వ్యవసాయ సంక్షోభం-పరిష్కార మార్గాలు' అనే అంశంపై పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలోనిఎంబి సోషల్ క్లబ్‌లో సోమవారం సదస్సు నిర్వహించారు. ఉద్దరాజు రామం ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎ.రవి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం, ఉద్దరాజు రామం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథరావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ పేదల ఆర్థిక స్థితిగతుల్లో ఎలాంటి మార్పూ లేదని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన ఎనిమిదేళ్ల కాలంలో అంబానీ, అదాని ఆస్తులు పెంచేలా ఊడిగం చేశారన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగ సంక్షోభంతో పాటు అన్ని రంగాలూ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని నివారించాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్లకు ప్రభుత్వాలు ఊడిగం చేస్తూ వ్యవసాయాన్ని కార్పొరేట్ వ్యవసాయంగా మార్చాలని చూస్తున్నాయన్నారు.

సుబ్బారావు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగ సంక్షోభాన్ని పరిష్కరించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి పెరిగితేనే ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని తెలిపారు. పేదలకు భూమిపై హక్కు కల్పించాలని, ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఐక్య పోరాటాలను నిర్వహించాలన్నారు. అదే ఉద్దరాజు రామంకు నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా నేతలు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయకుంటే అల్టిమేటం

- ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గుంటూరు

మీడియాతో మాట్లాడుతున్న బండి శ్రీనివాసరావు

ఉద్యోగులు ఇవ్వాల్సిన డిఎలు, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, లేదంటే త్వరలో అల్టిమేటం ఇస్తామని ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు అన్నారు. ఎన్‌జిఒ జిల్లా శాఖ ఎన్నికల సందర్భంగా గుంటూరు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. 2018 జులై ఒకటి నుంచి ఉద్యోగులకు రావాల్సిన డిఎలు, ఎరియర్స్ అన్నీ అమలు చేస్తామని 11వ పిఆర్‌సి ఉద్యమం సందర్భంగా ప్రభుత్వం అంగీకరించి ఇంత వరకూ అమలు చేయలేదని తెలిపారు. రెండేళ్ల నుంచి జిపిఎఫ్ డబ్బులు ఇవ్వట్లేదని, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐలు సకాలంలో ఇవ్వలేనప్పుడు వేతనాల నుంచి మినహాయించొద్దన్నారు. ఎపివిపిలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నాలుగైదు నెలలుగా జీతాలు రావడం లేదని తెలిపారు. గుండు పిన్నులు, పేపర్లు కూడా ఆఫీసులకు సరఫరా చేయట్లేదని, ప్రింటర్లు బాగు చేయించటానికి డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఒడిశా, తెలంగాణలో రెగ్యులర్ చేసిన విధంగా మన రాష్ట్రంలో కూడా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు తక్షణమే విడుదల చేయకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

కమిషనర్ దురుసు ప్రవర్తన

- పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి-దర్శి (ప్రకాశం జిల్లా)

కమిషనర్ బయటకు రాకుండా తాళం వేసిన కౌన్సిలర్లు

సరైన సమాధానం చెప్పకుండా, దురుసుగా ప్రవర్తించిన కమిషనర్‌ను పంచాయతీ కార్యాలయం నుంచి బయటకు రానివ్వకుండా కౌన్సిలర్లు తాళం వేశారు. దర్శి నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి కౌన్సిలర్లు తలారి కోటయ్య, గర్నెపూడి స్టీవెన్, వైసిపి కౌన్సిలర్లు విసిరెడ్డి, మోహన్‌రెడ్డి మాట్లాడారు. దర్శిలో అక్రమ కట్టడాలు జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, చింతలపాలెం చెరువుకు సంబంధించి కాంట్రాక్టర్ల నుంచి ఎందుకు డబ్బులు కట్టించుకోలేదని కమిషన్ మంజునాథ్‌గౌడ్‌ను ప్రశ్నించారు.' గతంలో నుంచే అక్రమ కట్టడాలు ఉన్నాయి. మీరు అనవసరంగా మాట్లాడుతున్నారు.. కౌన్సిలర్ హాలు నుంచి బయటకు వెళ్లండి' అని కమిషన్ దురుసుగా మాట్లాడారు. దీంతో కమిషనర్‌పై కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. సమావేశం హాలు నుంచి కమిషనర్ బయటకు వచ్చారు. కమిషనర్ బయటకు వెళ్లకుండా పంచాయతీ కార్యాలయానికి కౌన్సిలర్లు తాళం వేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చూసుకుంటానని కమిషనర్ క్షమాపణలు చెప్పారు. దీంతో కౌన్సిలర్లు గేటుకు తాళం తీశారు.

భూ సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - గుడ్లూరు (నెల్లూరు)

నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో పారిశ్రామిక హబ్ కోసం సేకరిస్తున్న భూములను సర్వే చేయడానికి సోమవారం రెవెన్యూ సిబ్బంది వెళ్లారు. భూ సేకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఈ సర్వేను అడ్డుకున్నారు. పరిశ్రమల కోసం తాము భూములు ఇస్తే జీవనాధారం కోల్పోతామంటూ ,కూలీలుగా మారి పనుల కోసం వలసెళ్లాల్సిన పరిస్థితి వస్తుందంటూ అధికారులకు విన్నవించుకున్నారు. భూములను సర్వే చేయనీయబోమని తేల్చిచెప్పారు. దీంతో అధికారులు వెనుదిరిగి పోయారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు పోటెళ్ల మురళి, యన్.వేంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు , ఉపేంద్ర హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎస్‌తో ఆర్‌టిసిలో మెరుగైన సేవలు

- బుక్‌లెట్ ఆవిష్కరించిన ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసిలో డ్రైవర్లు, కండక్టర్లందరికీ నగదు రహిత, పేపర్ రహిత టికెట్లను ఇచ్చేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన యూనిఫైడ్ టికెటింగ్ సొల్యూషన్(యుటిఎస్) మిషన్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని ఎపిఎస్ ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఇప్పటికీ ఈ యుటిఎస్ మిషన్‌లు 65 శాతం సిబ్బందికి అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ మిషన్ పనితీరును సులభంగా కండక్టర్లకు, డ్రైవర్లకు అర్థం అయ్యేలా రూపొందించిన బుక్‌లెట్‌ను సోమవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. యుటిఎస్ మిషన్‌తోపాటు బుక్‌లెట్‌ను కూడా కండక్టర్లు, డ్రైవర్లకు అందజేస్తామని ఈ సందర్భంగా తిరుమలరావు తెలిపారు. ఆర్‌టిసిలో మొత్తం 40 వేల బుక్‌లెట్లను సిబ్బందికి అందజేస్తామని అన్నారు. యుటిఎస్ విధానంతో ఆర్‌టిసి సిబ్బందికేగాక ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా వుంటుందని తెలిపారు. ఈ మిషన్‌తో కాగిత రహిత టికెట్‌లు, బస్‌పాస్‌లు వుంటాయని వివరించారు. టికెట్ బుకింగ్, బస్ ట్రాకింగ్, గూడ్స్‌పార్శిల్ ట్రాకింగ్‌తో పాటు గ్రామీణ బస్‌లలో కూడా ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌలభ్యం వుంటుందని అన్నారు. నగదుతోపాటు యూపిఐ, డెబిట్, క్రెడిట్‌కార్డులు, వాలెట్‌లతో ప్రయాణికులు టికెట్‌లను పొందవచ్చని వివరించారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా టికెట్లను తీసుకునే సౌకర్యమూ వుందని వివరించారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు కోటేశ్వరరావు, కెఎస్ బ్రహ్మానందరెడ్డి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఫ్లకార్డులతో నిరసన తెలుపుతున్న బాధితురాలు

కార్పొరేటర్ నా స్థలాన్ని కబ్జా చేశారు

- కలెక్టరేట్ వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- నెల్లూరు

నెల్లూరు కార్పొరేటర్ తమ స్థలాన్ని కబ్జాచేశారని, అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ముస్లిం మైనార్టీకి చెందిన ఓ మహిళ కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలి మస్తానమ్మ వివరాల మేరకు.. 29వ డివిజన్ చాణక్యపురి ప్రాంతంలోని తమ ఇంటి స్థలాన్ని కార్పొరేటర్ సత్తార్ కబ్జాచేశారు. అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వాపోయారు. సిఎం కార్యాలయానికి వినతిపత్రాలు పంపించామని, ఎటువంటి స్పందనా లేదన్నారు. సమస్యను పరిష్కరించాలని కుటుంబసభ్యులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట ఫ్లకార్డులతో ఆందోళన చేపట్టారు. తనకు న్యాయం చేసే వరకు ఇక్కడ నుంచి తిరిగి వెళ్లేది లేదని, న్యాయం జరగకపోతే పురుగుల మందు సేవించి కుటుంబ సభ్యులందరం చనిపోతామంటూ ఒక్కసారిగా బాటిల్‌ను తెరిచి తాగేందుకు ప్రయత్నించారు. స్థానికులు గమనించి బాధితురాలి నుంచి పురుగుమందు డబ్బాను లాక్కున్నారు. ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

లక్షల్లో నష్టపోతే వేలల్లో ఇచ్చి చేతులు దులుపుకోవడం తగదు

- భారీ వర్షాలకు దెబ్బతిన్న రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలి
- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాలకు లక్షలాది మంది రైతులకు పంట నష్టం జరిగితే ప్రభుత్వం కేవలం వేలమంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఇచ్చి రైతులను ఆదుకున్నట్లు ప్రకటనలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడం తగదని ఎపి రైతు సంఘం పేర్కొంది. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో అధిక వర్షాలు, అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులు అందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం 2020-21 సంవత్సరానికి సంబంధించి సున్నా వడ్డీ డబ్బును, ఈ ఏడాది ఖరీఫ్‌లో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిని నష్టపోయిన 45,998 మంది రైతులకు రూ 39.39 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీని రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు భారీగా ప్రకటనలు ఇచ్చుకున్నారని పేర్కొన్నారు.

2022 ఖరీఫ్ సీజన్‌లో దెబ్బతిన్న పంటలకు ఆ సీజన్ ముగిసే లోగా పరిహారం చెల్లించడం అభినందనీయమని తెలిపారు. అయితే వర్షాలకు నష్టపోయిన పంటలను, రైతులను గుర్తించటంలో ప్రభుత్వం, వ్యవసాయశాఖ అధికారులు అనుసరించిన విధానాలతో లక్షలాది మంది రైతులు నష్టపోతే వేలమందికి మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి మొత్తం రైతులందరినీ ఆదుకున్నట్లు గొప్పలు చెప్పుకోవడం తగదని విమర్శించారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో అకాల వర్షాలు, అధిక వర్షాలతో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో దెబ్బతిన్న అన్నిరకాల పంటలకు ఆర్‌బికెల నుండి, సచివాలయాల నుండి సమగ్రమైన సమాచారం తీసుకుని రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ కింద నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోరంత చేసి కొండంత చేసినట్లు ప్రచారం చేసుకోవడం మానుకోవాలని సూచించారు.

సిహెచ్‌సిలు, ఏరియా ఆస్పత్రుల్లో ఎన్‌డిబి కోర్సులు

- సీట్ల కేటాయింపుపై అర్హతను పరిశీలిస్తున్న కేంద్రం

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

ఇకపై కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రుల్లో కూడా ఎన్‌డిబి (డిప్లొమో నేషనల్ బోర్డు) కోర్సుల ప్రవేశాలకు కేంద్రంలోని వైద్య, ఆరోగ్య శాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఏయే ఆస్పత్రుల్లో ఎన్నెన్ని ఏయే విభాగాలకు సంబంధించిన సీట్లు కేటాయించవచ్చనే కోణంలో అర్హతను పరిశీలించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఎపి వైద్య విధాన పరిషత్తు ఆధ్వర్యాన నడుస్తోన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రుల వైద్యాధికారులు, జిల్లా సమన్వయ అధికారులతో ఇటీవల ఆ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటి వరకూ ఎంబిబిఎస్ తరువాత స్పెషలైజేషన్ (ఎన్‌డిబి) కోర్సులు జిల్లా కేంద్రాస్పత్రుల్లో మాత్రమే ఉన్నాయి. ఈ తరహా ఆస్పత్రుల్లో అన్ని విభాగాలకూ సంబంధించిన సీనియర్ వైద్యులు తప్పనిసరిగా ఉండాలి. ఇటీవల ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ వైద్య పోస్టులు పెరిగాయి. అందుకు తగ్గట్టే చాలాచోట్ల ప్రతి విభాగంలోనూ ముగ్గురేసి వైద్యులు ఉన్నారు. మన రాష్ట్రంలో నాడు-నేడు పేరిట చేపడుతున్న భవన నిర్మాణ పనుల వల్ల వసతులు కూడా మెరుగుపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తరగతి గది, హాస్టల్ సదుపాయంతోపాటు ఒక విభాగంలో కనీసం ముగ్గురు వైద్యులు, అందులో ఒక సీనియర్ వైద్యులు ఉంటే ఎడిబి ప్రవేశాలకు అవకాశం కల్పించే యోచనలో కేంద్రం ఉన్నట్టు పలువురు వైద్యులు విశ్లేషిస్తున్నారు. అందుకు తగ్గట్టే అన్ని ఆస్పత్రుల నుంచీ కేంద్రంలోని వైద్య, ఆరోగ్య శాఖ సమగ్రమైన డేటాను సేకరిస్తోంది. ఇప్పటి వరకూ జిల్లా కేంద్రాస్పత్రుల్లో ఎన్‌డిబి ప్రవేశాలు 20 వరకు ఉన్నాయి. నూతన విధానం అమలైతే ప్రతి జిల్లాలోనూ ప్రవేశాలు రెట్టింపవుతాయని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఫలితంగా అభ్యర్థులు స్పెషలైజేషన్ కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్లకుండా స్థానికంగా పూర్తి చేసేందుకు అవకాశం కలగనుందని అంటున్నారు.

హద్దులు దాటుతున్న ఇడి : చత్తీస్‌ఘడ్ సిఎం

రాయ్‌పూర్ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)పై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ సోమవారం విమర్శలు కురిపించారు. ఇడి హద్దులు దాటుతోందని, రాష్ట్రంలో ప్రజల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తోందని విమర్శించారు. చారణలతో ఇడి ప్రజలను హింసించి వేధింపులకు గురి చేస్తోందని, ఇలాంటి చర్యలు 'దురదృష్టకరం'గా ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఐఎఎస్ అధికారి సమీర్ విష్ణోయ్, ఇద్దరు బొగ్గు వ్యాపారులతో సహా ఇటీవల ఇడి నలుగురిని అరెస్టు చేసింది. సోమవారం ఈ విషయంపై రాయ్‌పూర్‌లోని పోలీస్ లైన్స్ వద్ద విలేకరులతో భూపేశ్ బఘేల్ మాట్లాడారు. "ఇది చాలా తప్పు. ఇడి అధికారులు తమ పరిధికి మించి వ్యవహరిస్తున్నారు. అరెస్టు చేసినవారిని రాడ్లతో కొట్టారని, తాగడానికి నీళ్లు ఇవ్వలేదని, అనేక గంటల పాటు కూర్చోనివ్వకుండా, నిద్రపోనివ్వకుండా చేశారని సమాచారం" అని తెలిపారు. 'ఇలాంటి అమానవీయ చర్యలను ఏ ప్రభుత్వమూ లేదా న్యాయస్థానం అనుమతించదని నేను భావిస్తున్నాను. ఇడి తన హద్దులు దాటడం చాలా దురదృష్టకరం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం కూడా ఇడికి వ్యతిరేకంగా బఘేల్ వరస ట్వీట్లు చేశారు.

శ్రద్ధా వాకర్ హత్య తరహాలోనే మరో హత్య !

- ఢిల్లీలో వెలుగులోకి వచ్చిన తాజా హత్య కేసు

న్యూఢిల్లీ : సహ జీవనం చేస్తున్న భాగస్వామిని ముక్కలుగా నరికి, ఫ్రిజ్‌లో పెట్టి వరుసగా 18రోజుల పాటు అటవీ ప్రాంతాల్లో విసిరేసి సంచలనం రేకెత్తించిన శ్రద్ధా వాకర్ కేసు తరహాలోనే జరిగిన మరో కేసు తాజాగా వెలుగులోకి వచ్చింది. గత జూన్‌లో నగరం తూర్పు భాగంలో పోలీసులు ఓ మృతదేహం అవశేషాలను గుర్తించారు. ఇవి పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో గుర్తించేందుకు అవకాశం లేకపోయింది. ఇటీవల శ్రద్ధావాకర్ కేసు వెలుగులోకి రావడంతో ఈ అవశేషాలు ఆమెవే అయి ఉంటాయని పోలీసులు అనుమానించారు. దర్యాప్తు చేపట్టిన తర్వాత, ఇది ఆ తరహాలోనే జరిగిన మరో హత్య కేసుగా పేర్కొన్నారు. ఢిల్లీలోని పాండవ్ నగర్‌కు చెందిన అంజన్ దాస్ అనే వ్యక్తిని హత్యచేసి, 10 ముక్కలుగా నరికి, రిఫ్రిజరేటర్‌లో ఉంచి, అనంతరం ఆ ముక్కలను వివిధ ప్రాంతాల్లో పడేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పూనమ్ అనే మహిళను, ఆమె కుమారుడు దీపక్‌లను ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. దీపక్ అర్ధరాత్రి సమయంలో చేతిలో బ్యాగ్‌తో ఆ ప్రాంతంలో వెళుతుండగా, వెనుక అతని తల్లి పూనమ్ అనుసరిస్తున్న దృశ్యాలు అక్కడే ఉన్న సిసిటివి కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. అంజన్‌దాస్‌కు పూనమ్ భార్యే అని పోలీసులు పేర్కొన్నారు. అప్పటికే పెళ్లయి, పిల్లలున్న అంజన్‌దాస్, పూనమ్‌ను రెండో పెళ్లి చేసుకున్నారు. పూనమ్‌కు కూడా అప్పటికే పిల్లలు వున్నారు. ఆమె కుమార్తె, కోడలితో అంజన్‌దాస్ అసభ్యంగా వ్యవహరించడమే ఈ హత్యకు కారణమని తెలుస్తోంది.

వారు రాత్రంతా వేధించారు !

- అస్సాం ర్యాగింగ్ ఉదంతంలో విద్యార్థి పరిస్థితి విషమం

గువహటి : ర్యాగింగ్ వేధింపులను తట్టుకోలేక ఓ విద్యార్థి హాస్టల్ భవనంపై నుంచి దూకేశాడు. అస్సాంలోని దిబ్రూఘర్ యూనివర్శిటీలో సోమవారం ఉదయం ఈ ఘటన జరిగింది. గత నాలుగు నెలలుగా కామర్స్ డిపార్ట్‌మెంట్‌కి చెందిన ముగ్గురు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో సీనియర్లు తీవ్రంగా వేధిస్తున్నారు. ఆదివారం రాత్రంతా వారి వేధింపులను భరించిన ఆనంద్ శర్మ తట్టుకోలేక తనను తాను కాపాడుకునే యత్నంలో యూనివర్శిటీ హాస్టల్ రెండో అంతస్థు నుండి కిందకి దూకేశాడు. దీంతో తీవ్ర గాయాల పాలైన అతనిని ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. తన కుమారుడిని సీనియర్లు మానసికంగా, శారీరకంగా తీవ్రంగా వేధించడంతో పాటు హత్య చేసేందుకు యత్నించారని ఆనంద్ తల్లి సరితా శర్మ ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బు, మొబైల్ ఫోన్‌ను లాక్కునే వారని అన్నారు. ఈ కేసు నుండి తప్పించుకునేందుకు సీనియర్లు ముందస్తుగా తన కుమారుడు మద్యం సేవిస్తున్నట్లు, గంజాయి తీసుకుంటున్నట్లు పలు అభ్యంతరకర ఫొటోలు తీశారని అన్నారు. నాలుగునెలలుగా తనను సీనియర్లు వేధిస్తున్నారంటూ తమకు చెప్పి తన కుమారుడు బాధపడ్డాడని, యూనివర్శిటీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. గత రాత్రి ఫోన్ చేసి, హాస్టల్‌కు వెళుతున్నానని చెప్పాడని, శనివారం రాత్రంతా తనను హింసించారని చెప్పాడని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. వారి వేధింపులు తట్టుకోలేక భవనంపై నుండి దూకేశాడని, ఇప్పుడు తన కుమారుని చేయి విరగడంతో పాటు ఛాతీలో గాయమైందని, ఇందుకు వారే బాధ్యత వహించాలని అన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్‌పై ఆనంద్ శర్మ యూనివర్శిటీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 17న పద్మనాథ్ గోహైన్ బారూహ్ చత్ర నివాస్ (పిఎన్‌జిబిసిఎన్ హాస్టల్) సి బ్లాక్ వార్డెన్‌కు ఫిర్యాదు చేశాడని .. తనను సీనియర్లు తీవ్రంగా వేధిస్తున్నారని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు ఆ వర్గాలు స్పష్టం చేశాయి. ర్యాగింగ్‌కు పాల్పడిన ఐదుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. నలుగురు సీనియర్లతోపాటు మాజీ విద్యార్థి రాహుల్ శెట్టి కూడా వారిలో ఉన్నాడని చెప్పారు.

విళింజంలో సాధారణ పరిస్థితులు

- ఐదు డిమాండ్లను అంగీకరించామన్న మంత్రి
- హింసాత్మక ఘటనలను ఖండించాలి : సిపిఎం

తిరువనంతపురం : లాటిన్ ఆర్చ్ డియోసెస్ నాయకుల నేతృత్వంలోని అదానీ పోర్ట్ వ్యతిరేక కార్యాచరణ మండలి చేపట్టిన పలు హింసాత్మక సంఘటనల అనంతరం రాజధాని తిరువనంతపురంలోని తీర ప్రాంత గ్రామమైన విళింజంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం నిరసనకారులు విళింజం పోలీసు స్టేషన్‌పై దాడి చేశారు. 35 మంది పోలీసులు గాయపడ్డారు. ఐదు జీపులు, 20 మోటార్‌సైకిళ్లు, కంప్యూటర్లు, వైర్‌లెస్ సెట్‌లను కూడా ఆందోళనకారులు తగలబెట్టారు. అంబులెన్సులను కూడా ఆందోళనకారులు ముందుకు కదలనివ్వకపోవడంతో తీవ్రంగా గాయపడిన తమ సహచరులు ఎనిమిది మందిని పోలీసులు ఆస్పత్రికి తీసుకెళ్లలేకపోయారు. శనివారం నాడు పోలీసులు అదుపులోకి తీసుకున్న ఐదుగురు ఆందోళనకారులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మత పెద్దలతో సహా ఆందోళనకారులు డిమాండ్ చేయడంతో పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు.

ఈ పరిస్థితి హింసాత్మక ఘటనలకు దారి తీసింది. రూ.పది కోట్లకు పైగా విలువైన ఆస్తులు ధ్వంసమయ్యాయి. దాదాపు మూడు వేల మందిపై కేసులు నమోదయ్యాయి. లాటిన్ ఆర్చ్ డియోసెస్ ఆర్చ్ బిషప్ థామస్ జె.నెట్టో, ఆక్సిలరీ బిషప్ ఆర్.క్రీస్తుదాస్‌లపై కేసు నమోదు చేసి మొదటి, రెండవ నిందితులుగా పేర్కొన్నారు.

ఉమెన్ చాందీ నేతృత్వంలోని యుడిఎఫ్ ప్రభుత్వం మంజూరు చేసిన అదానీ పోర్టు నిర్మాణానికి మద్దతునిస్తామని హామీ ఇస్తూ గతంలో ఆర్చ్ డియోసెస్ అఫిడవిట్ దాఖలు చేసింది. రెండు రోజుల క్రితం నిరసన మండలి వేసిన శిబిరాన్ని పోర్టు నిర్మాణానికి మద్దతునిచ్చిన వారు ధ్వంసం చేశారు. పోర్టు నిర్మాణానికి మద్దతునిస్తూ మాజీ ఆర్చ్ బిషప్ సుశేపాక్యమ్ విడుదల చేసిన పాత వీడియోను మీడియాలోని ఒక వర్గం సోమవారం విడుదల చేశారు.

ఐదు డిమాండ్లను ఆమోదించాం : మంత్రి దేవర్‌కోవిల్

ఆందోళనకారులు ఏడు డిమాండ్లను లేవనెత్తుతున్నారు. వాటిల్లో ఐదు డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించిందని ఓడరేవుల శాఖ మంత్రి అహ్మద్ దేవర్‌కోవిల్ చెప్పారు. ప్రతిసారీ సమావేశాల్లోనూ ఆందోళనకారులు కొత్త డిమాండ్లను లేవదీస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని లౌకికవాద కూర్పును విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం అనుమతించబోదని స్పష్టం చేశారు. ఓడరేవు నిర్మాణాన్ని విరమించాలన్న డిమాండ్ మినహా అన్ని డిమాండ్లను అంగీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు.

హింసాత్మక ఘటనలను ఖండించాలి : సిపిఎం

హింసను సృష్టించడానికి చేసే ఏ ప్రయత్నాన్నయినా అడ్డుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గం ఒక ప్రకటనలో కోరింది. విళింజం గ్రామంలో జరిగిన సంఘటనలు ఖండించదగినవని పేర్కొంది. ఆందోళనకారులు ప్రజల నుండి వేరయ్యారు. ఈ కోస్తా తీర ప్రాంతంలో అల్లర్లు సృష్టించడానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఈ ఓడరేవు నిర్మాణానికి సిపిఎం ఎల్లప్పుడూ మద్దతిస్తుందని, దీనివల్ల రాష్ట్ర అభివృద్ధి మెరుగుపడగలదని ఆశిస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొంది.

తీవ్రవాదాన్ని ఓటు బ్యాంక్ దృష్టితో చూస్తోంది

కాంగ్రెస్‌పై మోడీ విమర్శలు

గాంధీనగర్ : తన ఓటు బ్యాంక్‌ను కాపాడుకునే లక్ష్యంతో తీవ్రవాదంపై కాంగ్రెస్ మెతక ధోరణితో వ్యవహరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖేదా జిల్లాలో బహిరంగ సభలో నరేంద్ర మోడీ ప్రసంగించారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ తీవ్రవాదుల్ని లక్ష్యంగా చేసుకోవడానికి బదులుగా తనను లక్ష్యంగా చేసుకునేదని విమర్శించారు. తమ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడం కోసం తీవ్రవాదుల పట్ల మెతకగా వ్యవహరించే కాంగ్రెస్ వంటి పార్టీల నుంచి గుజరాత్‌ను, దేశాన్ని రక్షించడం చాలా ముఖ్యమని మోడీ అన్నారు. మోడీ తన ప్రసంగంలో 26/11 ముంబయి దాడులను, బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ ఘటనలను గుర్తు చేశారు. ఢిల్లీలో జరిగిన బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌లో తీవ్రవాదులు మరణిస్తే అనేక మంది కాంగ్రెస్ నాయకులు కన్నీళు పెట్టుకున్నారని చెప్పారు. కాంగ్రెస్‌తో పాటు కొన్ని కొత్త పార్టీలు కూడా తీవ్రవాదాన్ని ఒక ఎన్నికల సాధనంగా చూస్తున్నాయంటూ ఆప్‌నుద్దేశించి మోడీ వ్యాఖ్యానించారు. పంజాబ్‌లో ఖలిస్తాన్‌కు అనుకూలంగా ఆప్ వ్యవహరించిందని ఆరోపించారు. తాము తీవ్రవాదులపై సర్జికల్ దాడులకు దిగితే, కాంగ్రెస్ మాత్రం సర్జికల్ దాడులపై సైన్యాన్నే విమర్శించిందని ఆరోపించారు.

తీవ్రవాదంపై పోరులో కాంగ్రెస్ ఇద్దరు ప్రధానుల్ని కోల్పోయింది : ఖార్గే

అహ్మదాబాద్ : తీవ్రవాదంపై పోరులో కాంగ్రెస్ ఇద్దరు ప్రధానమంత్రుల్ని కోల్పోయిందని ఆ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తీవ్రవాదాన్ని ఓటు బ్యాంక్‌గా చూస్తుందంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన విమర్శలకు స్పందిస్తూ ఖార్గే ఈ వ్యాఖ్యలు చేశారు. అహ్మదాబాద్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఖార్గే మాట్లాడుతూ, తీవ్రవాదంపై పోరులో కాంగ్రెస్ పార్టీ ఇద్దరు ప్రధానుల్ని కోల్పోయిందని, బిజెపి నుంచి కనీసం ఒక్క నాయకుడైనా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారా అని ప్రశ్నించారు. 'తీవ్రవాదులతో పోరాటం చేశాం. దేశంలో శాంతిభద్రతలను కాపాడేందుకు మా నాయకులను త్యాగం చేశాం. దేశాన్ని సమైక్యంగా ఉంచేందుకు ఇందిరాగాంధీ తన ప్రాణాలను అర్పించారు. దేశ సమైక్యత కోసం రాజీవ్‌గాంధీ అమరుడయ్యారు. కనీసం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన బిజెపి నాయకుడు ఉన్నారా?' అని ఖర్గే ప్రశ్నించారు. అయినా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు పార్లమెంట్‌కు కాదు రాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్నాయని, ఇక్కడ రాష్ట్ర సమస్యలు గురించి మాట్లాడితే మంచిదని ఖార్గే సూచించారు. గుజరాత్‌లో యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలు చేస్తామనే బిజెపి హామీని కూడా ఖార్గే విమర్శించారు. ఇది సమాజాన్ని విభజించి, ఓట్ల కోసం వివాదాలు సృష్టించే ప్రయత్నమని ఖార్గే అన్నారు. గుజరాత్ రాష్ట్ర అప్పులు భారీగా పెరిగిపోతున్నాయని విమర్శించారు.

సోమాలియాలో హోటల్‌ను దిగ్బంధించిన తీవ్రవాదులు

- కాల్పులు, పేలుళ్లలో నలుగురు మృతి, పలువురికి గాయాలు

మొగదిషు : సోమాలియా రాజధాని మొగదిషులో పేరున్న ఒక హోటల్‌ను తమ ఆధీనంలోకి తీసుకుని అల్-షాబాబ్ తీవ్రవాదులు రాత్రంతా జరిపిన కాల్పుల్లో నలుగురు మరణించారని, చాలామంది గాయపడ్డారని భద్రతా సంస్థ అధికారులు సోమవారం తెలిపారు. తెల్లవారిన తర్వాత కూడా అప్పుడప్పుడూ కాల్పులు, పేలుళ శబ్దాలు వినిపిస్తున్నాయని భద్రతా అధికారి మహ్మద్ దహీర్ తెలిపారు. వీరిలో ప్రభుత్వ అధికారులు కూడా వున్నారని చెప్పారు. రాజధానిలో అత్యంత భద్రతా ఏర్పాట్లు వుండే ప్రాంతంలో సోమాలియా అధ్యక్ష భవనానికి కొన్ని గజాల దూరంలో ఉండే 'విల్లా రోజ్' హోటల్‌లో ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. తీవ్రవాదులను ఒక గదిలో బంధించగలిగామని ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున రెండుసార్లు పేలుళ్లు చోటు చేసుకున్నాయని, ఆ తర్వాత కాల్పులు జరిగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ తర్వాత ప్రజలు అక్కడ నుండి చెల్లాచెదురుగా పారిపోవడం కనిపించిందన్నారు. సోమాలియా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి అల్‌ఖైదా చాలా కాలంగా ప్రయత్నిస్తోంది.

వ్యవస్థనే నిరాశపరిచింది

- కొలీజియం సిఫార్సుల జాప్యంపై సుప్రీం కోర్టు
- న్యాయ శాఖ మంత్రి వ్యాఖ్యలపై అభ్యంతరం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడం మొత్తం వ్యవస్థను నిరాశపరిచిందని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి సుప్రీం కోర్టు కొలీజియం చేసిన సిఫార్సులను నెలల తరబడి కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎలాంటి కారణం లేకుండా కొలిజియం సిఫార్సు చేసిన పేర్లు పెండింగ్‌లో ఉంచకూడదని, అయినప్పటికీ కొన్ని పేర్లు ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉన్నాయంటూ ధర్మాసనం మండిపడింది. ఈ ఆలస్యం అసహనానికి గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. కొలీజియం ప్రతిపాదిత పేర్ల ఆమోద జాప్యాన్ని సవాల్ చేస్తూ బెంగళూరు న్యాయవాదుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకాలతో కూడిన దిసభ్య ధర్మాసనం విచారించింది. అత్యున్నత న్యాయ వ్యవస్థలో నియామకాలను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని విమర్శించింది. "అసలు సమస్య ఏంటి? పేర్లను ఎందుకు క్లియర్ చేయటం లేదు? వ్యవస్థ ఎలా పని చేస్తుంది? మేము మా ఆవేదనను వ్యక్తం చేస్తున్నాం. జాతీయ న్యాయ నియామకాల కమిషన్ (ఎన్‌జెఎసి)ని ఆమోదించనందుకు ప్రభుత్వం సంతోషంగా లేనట్లు కనిపిస్తోంది. పేర్లను క్లియర్ చేయకపోవడానికి అదే కారణమా?" అని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. జైతోష్ మజుందార్ పేరును కొలీజియం రెండోసారి కూడా సిఫార్సు చేసిందని, 2021 సెప్టెంబర్ 4 నుంచి ఆయన నియామకం పెండింగ్‌లో ఉందని తెలిపింది. చివరకు ఆయన ఇటీవల మరణించారని, కొలీజియం సిఫార్సు చేసిన మరో వ్యక్తి ఆలస్యం కారణంగా తనంతట తానే వెనక్కి తగ్గారని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ప్రస్తుతానికి ఈ కేసులో నోటీసులు మాత్రమే జారీ చేస్తున్నామని, కోర్టు మనోభావాలను కేంద్రానికి తెలియజేయాలంటూ ప్రభుత్వం తరపు వాదనలు వినిపించిన అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌లకు ధర్మాసనం సూచించింది.

30టన్నుల కొకైన్ స్వాధీనం

- పలు దేశాల్లో 49మంది అరెస్టు

ది హేగ్ : యూరప్ దేశాల్లో జరిగే కొకైన్ వ్యాపారంలో మూడో వంతు భాగాన్ని నియంత్రించే బడా మాదకద్రవ్యాల బృందాన్ని పోలీసులు ఛేదించారు. మొత్తంగా వివిధ దేశాల్లో 49మందిని అరెస్టు చేశారు. వీరిలో ఆరుగురిని దుబాయ్‌లో అదుపులోకి తీసుకున్నట్లు యూరోపోల్ సోమవారం తెలిపింది. అతి పెద్దదైన అంతర్జాతీయ ఆపరేషన్‌లో మొత్తంగా 30 టన్నుల మత్తుమందును స్వాధీనం చేసుకున్నారు. ఫ్రాన్స్, స్పెయిన్, బెల్జియం, నెదర్లాండ్స్‌ల్లో పలువురిని అరెస్టు చేసినట్లు ఇయు పోలీసు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. వివిధ దేశాల్లో పనిచేస్తున్న వీరందరూ కలిసి సూపర్ బృందంగా ఏర్పడ్డారని, కొకైన్ వాణిజ్యంలో మూడో వంతు వీరి అదుపాజ్ఞల్లోనే నడుస్తోందని యూరోపోల్ తెలిపింది. వీరి నియంత్రణలో జరిగే కొకైన్ దిగుమతుల స్థాయిలో చాలా ఎక్కువగా వుందని, ఇప్పటివరకు దర్యాప్తుల్లో భాగంగా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 30టన్నులకు పైగా మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపింది. దుబాయ్‌లో అరెస్టయిన వారు చాలా ఉన్నత స్థాయిలో వున్నవారని వారికి నెదర్లాండ్స్‌తో సంబంధాలు వున్నాయని, మరో ఇద్దరికి స్పెయిన్‌తో, మరో ఇద్దరికి ఫ్రాన్స్‌తో సంబంధాలున్నాయని పేర్కొంది. డచ్ అనుమానితుల్లో ఒక వ్యక్తి అందరికన్నా చాలా 'పెద్ద తిమింగలం' అని యూరోపోల్ వర్గాలు పేర్కొన్నాయి. ఇదే ఆపరేషన్‌లో భాగంగా గతేడాది స్పెయిన్‌లో 13మందిని, ఫ్రాన్స్‌లో ఆరుగురిని, బెల్జియంలో 10మందిని, నెదర్లాండ్స్‌లో 14మందిని అరెస్టు చేశామని ఆ వర్గాలు తెలిపాయి. దుబాయ్ నుండి అనుమానితుల అప్పగింత కోసం కోరతామని డచ్ ప్రాసిక్యూటర్లు తెలిపారు.

నేడు రోదసీలోకి చైనా వ్యోమగాములు

బీజింగ్ : చైనా రోదసీ స్టేషన్ నిర్మాణంలో చిట్టచివరి కర్తవ్యంగా షెంఝూ-15 మానవ సహిత రోదసీ మిషన్‌లో భాగంగా ముగ్గురు వ్యోమగాములను మంగళవారం రోదసీలోకి పంపుతున్నట్లు చైనా రోదసీ సంస్థ సోమవారం తెలిపింది. షెంఝూ-15 మిషన్ కమాండర్‌గా ఫెయి జున్‌లాంగ్ (57) వ్యవహరిస్తారు. 2005 అక్టోబరులో షెంఝూ-6 ఫ్లైట్‌లో కూడా ఆయన భాగస్వామిగా వున్నారు. హీరో ఆస్ట్రోనాట్ అనే బిరుదును కూడా ఆయన అందుకున్నారు. ఇక మరో వ్యోమగామి డెంగ్ కియాంగ్‌మింగ్ (56) చైనాలో శిక్షణ పొందిన తొలి తరం బృందంలో సభ్యుడు. 24 ఏళ్ల పాటు వెనుక వుండి పనిచేసిన డెంగ్‌కు ఇప్పటివరకు ఎన్నడూ రోదసీలోకి వెళ్లే అవకాశం దక్కలేదు. ఇదే ఆయన మొదటి పర్యటన. ఇక మూడో వ్యోమగామి ఝాంగ్ లియూ (46) 2010లో శిక్షణ పొందిన రెండో బృందంలో సభ్యుడు. సోమవారం జరిగిన పత్రికా సమావేశంలో చైనా రోదసీ సంస్థ ప్రతినిధి జి క్విన్నింగ్ మాట్లాడుతూ, ఈ ప్రయాణంతో రోదసీ స్టేషన్ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ముగ్గురు వ్యోమగాములు ఆరు మాసాలపాటు అక్కడే వుంటారని తెలిపారు. రోదసీ స్టేషన్ సామర్థ్యాన్ని పరిశీలించి, నిర్ధారించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని చెప్పారు.

ఆస్ట్రియాలో రైల్వే కార్మికుల సమ్మె

- స్తంభించిన మెజారిటీ సర్వీసులు

వియన్నా : ఆస్ట్రియాలో రైల్వే కార్మికులు సోమవారం సమ్మెకు దిగడంతో మెజారిటీ రైల్వే సర్వీసులు స్తంభించిపోయాయి. దాదాపు 8వేల రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. పదిలక్షల మందికి పైగా ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. వేతనాల పెంపుపై ఎన్నిసార్లు చర్చలు జరిగినా ఫలితం లేకపోవడంతో 24గంటల సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. సోమవారం నాటి సమ్మెతో అన్ని స్థాయిల్లోనూ రవాణా దెబ్బతింది. పాసింజర్ సర్వీసులు, సరుకు రవాణా సర్వీసులు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. 50వేల మందికి పైగా గల ఉద్యోగులకు నెలవారీ వేతనాన్ని 400 యూరోలకు పెంచాలని ప్రధాన రైల్వే కార్మికుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దానికి బదులుగా 208 యూరోలు పెంచి, ఒకసారి చెల్లింపుగా వెయ్యి యూరోలు ఇస్తామని ప్రభుత్వం ప్రతిపాదించింది. కార్మిక సంఘాలు అందుకు ఒప్పుకోలేదు. ఆదివారం దీనిపై ఐదు దఫాలుగా చర్చలు జరిగినా ఏమీ తేలకపోవడంతో సోమవారం సమ్మెకు మెయిన్ రైల్ వర్కర్స్ యూనియన్ పిలుపిచ్చింది. చివరి నిముషంలో చర్చలు విఫలమై దేశవ్యాప్తంగా సమ్మె జరగడంతో ప్రధాన స్టేషన్లన్నీ ఖాళీగా కనిపించాయి. మంగళవారం నాటికి పరిస్థితి చక్కబడుతుందని భావిస్తున్నట్లు నేషనల్ రైల్ నెట్‌వర్క్ చీఫ్ చెప్పారు. యూరోపియన్ రైల్వే వ్యవస్థలో ఆస్ట్రియా చాలా కీలకమైనది.

బలవంతపు మత మార్పిడులపై తీసుకున్న చర్యలేంటి?

- మత మార్పిడిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్ర ప్రభుత్వం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బలవంతపు మత మార్పిడిని నిరోధించేందుకు రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని సుప్రీం కోర్టు తెలిపింది. బలవంతపు మత మార్పిడిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సోమవారం న్యాయమూర్తులు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. బలవంతపు మత మార్పిడి అంశం చాలా ముఖ్యమైన అంశమని ధర్మాసనం పునరుద్ఘాటించింది. బలవంతపు మత మార్పిడిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇతరులను మతం మార్చే ప్రాథమిక హక్కు ఎవరికీ లేదని కేంద్ర ప్రభుత్వం తన అఫిడవిట్‌లో పేర్కొంది. కేంద్రం కూడా సమస్య తీవ్రత, పరిధిని అర్థం చేసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ఇంప్లీడ్ అయిన పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే వాదనలు విపించారు. ఈ పిటిషన్‌ను త్రిసభ్య ధర్మాసనానికి బదిలీ చేయాలని కోరారు. ధర్మాసనం తదుపరి విచారణను డిసెంబర్ 5కి వాయిదా వేసింది.

చివరి వరకూ సినిమాల్లోనే ..

- ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న చిరంజీవి

పనాజీ : ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డును ప్రముఖ టాలీవుడ్ నటులు చిరంజీవి సోమవారం అందుకున్నారు. గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్‌ఎఫ్‌ఐ) ముగింపు రోజున అవార్డులను ప్రదానం చేశారు. ఈ నెల 20న ఐఎఫ్‌ఎఫ్‌ఐ ప్రారంభం రోజున చిరంజీవికి ఈ అవార్డును ప్రకటించిన సంగతి తెలిసిందే. అవార్డు అందుకున్న అనంతరం చిరంజీవి మాట్లాడుతూ జీవితాంతం సినిమా పరిశ్రమలోనే ఉంటానని తెలిపారు. గతంలో నిర్వహించిన చలన చిత్రోత్సవంలో ఒక్క దక్షిణాది నటుడి ఫొటో లేకపోవడంపై చాలా బాధపడ్డానని, ఇప్పుడు అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. 'ఈ అవార్డు ఇచ్చినందుకు ఇఫీ, భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఈ క్షణం కోసం దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్నా. ఇది నాకే కాదు నా అభిమానుల్లోనూ ఎనలేని ఉత్సాహాన్ని నింపింది. నేను ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించా. శివ శంకర్ వరప్రసాద్ అనే నాకు.. సినీ పరిశ్రమ చిరంజీవిగా మరో జన్మనిచ్చింది. రీ ఎంట్రీ సమయంలో ప్రేక్షకులకు ఎలా ఆదరిస్తారోననే సందేహం ఉండేది. కానీ, ఎప్పటిలానే నాపై ప్రేమ చూపారు. వారి ప్రేమకు నేను దాసుణ్ని. జీవితాంతం చిత్ర పరిశ్రమలోనే ఉంటా. గతంలో జరిగిన చలన చిత్రోత్సవ వేడుకలకు ఓసారి వచ్చా. దక్షిణాదికి చెందిన ఒక్క నటుడి ఫొటో కూడా లేదని చాలా బాధపడ్డా. సినిమా ఎక్కడైనా తీయొచ్చు. కానీ, అది భారతీయ సినిమా అని గుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడు ప్రాంతీయ భేదాలు పోయి భారతీయ సినిమా అనే రోజు వచ్చింది. నాకు యువ హీరోలు పోటీ కాదు. నేనే వాళ్లకు పోటీ. వాళ్లకు ఇప్పుడు కష్టకాలమే' అని చిరంజీవి పేర్కొన్నారు.

అఫ్తాబ్‌కు కొనసాగుతున్న పాలిగ్రాఫ్ పరీక్షలు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శ్రద్ధావాకర్ హత్య కేసులో నిందితుడు అఫ్తాబ్ అమిన్ పూనావాలాకు పాలీగ్రాఫ్ పరీక్షలు రోహిణిలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్‌ఎస్‌ఎల్)లో కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం 11 గంటలకు ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మంగళవారం కూడా ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. అఫ్తాబ్‌కు ఇప్పటికే మూడుసార్లు పాలిగ్రాఫ్ పరీక్షలు జరిగినట్లు ఎఫ్‌ఎస్‌ఎల్‌లోని క్రైమ్ సీన్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ హెడ్ సంజీవ్ గుప్తా తెలిపారు. ఈ నెల 26న అఫ్తాబ్ జ్యుడిషియల్ కస్టడీని మరో 13రోజులు పొడిగించిన సంగతి తెలిసిందే. ఈ నెల 28, 29 తేదీల్లో, డిసెంబరు 5వ తేదీన ఎఫ్‌ఎస్‌ఎల్ డైరెక్టరు ముందు అఫ్తాబ్‌ను ప్రవేశపెట్టాలని ఢిల్లీ పోలీసులను కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలతో సోమవారం 9:50 గంటలకే అఫ్తాబ్‌ను ఎఫ్‌ఎస్-ఎల్ వద్దకు పోలీసులు తీసుకుని వచ్చారు.

రైతు పోరాట స్ఫూర్తితో ప్రభుత్వ రంగ పరిరక్షణ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేట్లకు ఇవ్వడమే కాకుండా రుణాల రద్దు పేరుతో కోట్ల రూపాయలను దోచిపెడుతోందన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయమంతా ట్యాక్సులు, జిఎస్‌టిల రూపేణా వస్తుండగా పేదలకు సహాయం అందించకుండా కార్పొరేట్లకు రాయితీల పేరుతో మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. దేశ భద్రతకు సంబంధించిన ఆయుధాలు, సాంకేతికతను అందించే సంస్థలను సైతం ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. ఈ పరిణామాలతో దేశ భద్రత కూడా ప్రమాదంలో పడిందన్నారు. బహిరంగసభలో ఎఐఎల్‌ఆర్‌ఎస్‌ఎ సెక్రటరీ జనరల్ ఎంఎన్ ప్రసాద్, డిఆర్‌ఇయు జనరల్ సెక్రటరీ హరిలాల్, ఎఐఆర్‌ఎఫ్ కోశాధికారి సిహెచ్ శంకరరావు, ఎన్‌ఎఫ్‌ఐఆర్ జనరల్ సెక్రటరీ పిఎస్ సూర్యప్రకాశం. గార్డ్ కౌన్సిల్ నాయకులు కామేశ్వరరావు, బిఇఎఫ్‌ఐ జనరల్ సెక్రటరీ ఆర్.అజయ్‌కుమార్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు ప్రసంగించారు. ఉదయం జరిగిన ద్వైవార్షిక సమావేశంలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పారంభోపన్యాసం చేశారు. మోడీ పాలనలో రాజ్యాంగ లక్ష్యాలను దెబ్బతీశారన్నారు. లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్లకు అప్పనంగా అప్ప జెబుతున్నారన్నారు. సిఐఎల్‌డబ్ల్యు మాజీ జనరల్ సెక్రటరీ నిర్మల్ ముఖర్జీ మాట్లాడుతూ ఎన్‌పిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని, ప్రయాణీకుల భద్రతకు చర్యలు చేపట్టాలన్నారు. 8వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలని, ప్రయాణీకుల భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. ఉదయం తొమ్మిది గంటలకు మహాసభ జరుగుతున్న విజయవాడ ఎంబివికె వద్ద ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ పతకాన్ని సంఘం జాతీయ అధ్యక్షులు ఎల్.మోనీ, జాతీయ పతకాన్ని బాసుదేవ్ ఆచార్య ఆవిష్కరించారు.

హక్కుల పరిరక్షణకు పోరాటాలు

(మొదటి పేజీ తరువాయి)

కానీ రాజస్థాన్‌లో నీటి పాత్ర తాకాడని తొమ్మిదేళ్ల దళిత బాలుడిని ఉపాధ్యాయుడు చనిపోయే వరకూ కొట్టడం అమానుషమని పేర్కొన్నారు. జాతి, కుల వ్యవస్థను తిరిగి తీసుకురావాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. కేరళ ప్రభుత్వం ఎలాంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. కేరళలో ఒకప్పుడు ఘోరమైన కుల వ్యవస్థ ఉండేదని, పోరాటాల వల్ల ఇప్పుడు ఆ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. భూమిలేని పేదలందరికీ భూమిని పంచడంతో పాటు అందరికీ విద్య, ఉపాధి వంటి పథకాలే వామపక్ష ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాయన్నారు. దేశం నంబర్ వన్‌గా ఉందని మోడీ చెబుతున్నారని, ఆకలిలో దేశం ముందు స్థానంలో ఉందని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో 52 శాతం మంది అతి దారిద్ర్యంలో ఉన్నారని, వామపక్ష ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళలో ఆ శాతం 0.70 మాత్రమేనన్నారు. రాజ్యాంగం ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లు కల్పించిందని, ఆర్‌ఎస్‌ఎస్ నేత మోహన్ భగవత్ వీటిని తొలగించాలని అంటున్నారని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలు ఉన్నత స్థానాల్లో ఉంటే మనుస్మృతి అమలు కష్టం అవుతుందనే రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి : వి.శ్రీనివాసరావు

జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నాగరిక సమాజం సిగ్గు పడేలా నేటికీ కులవివక్ష కొనసాగుతోందన్నారు. దళితులు చనిపోయాక మృతదేహాన్ని పూడ్చడానికి కూడా స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు త్యాగం చేసిన అమరుల స్ఫూర్తితో కులవివక్షపై పోరాడాలని, కలిసొచ్చే అందరినీ కలుపుకుని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పాలకులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని, రిజర్వేషన్లను నీరుగారుస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వంలో దళితులకు న్యాయం జరగడం లేదన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని, ఆ కేసుల్లో రాజీకి పోలీసులు బలవంతం చేస్తున్నారని, దాడి చేసిన వారికి బెయిల్ ఇస్తున్నారని విమర్శించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుందా? రాదా? అనేది తేల్చి చెప్పాలని ప్రశ్నించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో పోరాడుతామని తెలిపారు. వచ్చే ఏప్రిల్‌లోపు అంటరానితనం నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామన్నారు. కెవిపిఎస్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి జె.జాన్ వెస్లీ, ఎపి రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల ప్రసంగించారు.

మీ కోసం

కర్పూరాన్ని నువ్వులనూనెలో కరిగించి దాన్ని, తల, ఛాతీ, పాదాలకు మర్దన చేస్తే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కలుగుతుంది.

జీవన సౌరభం

ఏ పొరపాటూ చేయట్లేదంటే ... కొత్తగా ఏదీ ప్రయత్నించట్లేదన్న మాట.

అనుకోకుండా చింపాంజీలపై పరిశోధన

స్త్రీ స్వాతంత్ర్యం అంతంత మాత్రంగానే ఉన్న కాలంలో ఇరవై ఏళ్లు కూడా నిండని జేన్ గుడాల్ ఆఫ్రికా అడవుల్లో సంచరిస్తూ, చింపాంజీల ప్రవర్తన గురించి లోతుగా అధ్యయనాలు చేశారు. చింపాంజీలకి, మనిషికి మధ్య ఉన్న పరిణామాత్మక సాన్నిహిత్యాన్ని అర్థం చేసుకుని, ఆ రంగంలో అగ్రగామి శాస్త్రవేత్తగా ఎదిగారు.

1934లో లండన్‌లో పుట్టిన జేన్‌కి చిన్నప్పట్నుంచి జంతువులంటే బాగా ఇష్టం. 'టార్జాన్,' 'డాక్టర్ డూలిటిల్' వంటి పిల్లల పుస్తకాలు చిన్నతనంలో తనకు ఎంతో స్ఫూర్తి నిచ్చేవి. తన తల్లి వాన్నే కూతుర్ని నచ్చిన దారిలోనే ముందుకి సాగమని ప్రోత్సహించేది. జేన్‌కి ఓ లండన్ ఫిల్మ్ స్టూడియోతో పాటు ఆఫ్రికాకి వెళ్లే అవకాశం దక్కింది. అయితే ప్రయాణానికి కావలసిన ఖర్చుల కోసం ఓ హోటల్లో వెయిటర్‌గా పనిచేసి డబ్బులు సంపాదించుకుని వెళ్లింది. తర్వాత మొంబాసాలో 'లూయీ లీకీ' అనే పురా వస్తు శాస్త్రవేత్త వద్ద అసిస్టెంటుగా పనిచేశారు. టాంజానియాలో ఓ చెరువు సమీపంలో ఉండే చింపాంజీలని అధ్యయనం చేయమని ఆయన చెప్పారు. జేన్ ఒక్కరే ఆఫ్రికా అడవుల్లో పర్యటించడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఒప్పుకోలేదు. దాంతో జేన్ తల్లి కూడా కూతురుతో పాటు అడవుల్లో పర్యటించేది.

అధ్యయనంలో భాగంగా జెన్‌కు ఒకరోజు ఓ విచిత్రమైన దృశ్యం కనిపించింది. ఓ చింపాంజీ ఓ చెదల పుట్ట పక్క కూర్చుని ఓ పొడవాటి పుల్లని పుట్టలోకి దూర్చి దాంతో చెదలు పట్టి తింటోంది. పుల్లని ఓ పనిముట్టుగా వాడి, దాంతో ఆ పురుగులని వేటాడి తినడం తనకి ఆశ్చర్యంగా అనిపించింది. గిట్టలు, కొమ్ములు, ముక్కు, పంజా తదితర దేహాంగాలను కాకుండా మరో వస్తువుని పనిముట్టుగా వాడి ఆహారాన్ని సేకరించడం జంతులోకంలో అరుదైన విషయం. తర్వాత జేన్ ధ్యాస చింపాంజీలలో సాంఘిక జీవనం మీదకి మళ్లింది. మనుషుల లాగానే చింపాంజీలలో కూడా విస్తృతమైన సాంఘిక పారంపర్యం ఉంటుంది. బలప్రదర్శనలో మగ చింపాంజీలు పోటీ పడతాయి. గెలిచిన మగ చింపాజీ మురా నాయకుడుగా ప్రవర్తిస్తుంది. అయితే అంతకన్నా బలమైన చింపాంజీ రంగప్రవేశం చేసినప్పుడు, ఆ పదవి చేతులు మారిపోతుంటుంది! చింపాంజీలు సాధు జంతువులు ససేమిరా కాదని తెలుసుకుని జేన్ నిర్ఘాంతపోయింది. ఈ అధ్యయనాలన్నీ చక్కని ఫోటోలతో సహా ఆ రోజుల్లోనే 'నేషనల్ జాగ్రఫీ' పత్రికలో అచ్చయ్యాయి. ఆ ఫోటోలు తీసిన హ్యూగో వాన్ లావిక్‌ని ఆమె వివాహం చేసుకుంది. ఇద్దరి కృషి ఫలితంగా అక్కడ"గోంబే స్ట్రీమ్ రీసెర్చ్ సెంటర్' అనే గొప్ప పరిశోధనా కేంద్రం వెలసింది. కొన్ని దశాబ్దాలుగా ఈ కేంద్రం చింపాంజీల పరిశోధనలో ప్రపంచంలో అగ్రస్థాయిలో నిలిచింది. ఆమె చేసిన పరిశోధనలు అన్నీ 1986 లో 'గోంబే చింపాంజీస్ పాటర్న్ ఆఫ్ బిహేవియర్' అనే పుస్తకంగా వెలువడ్డాయి.

నేను గీసిన బొమ్మ

- అనిక,
4వ తరగతి,
శ్లోక ఇంగ్లీషు మీడియం స్కూలు,
హైదరాబాద్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కష్టాలకు కుంగిపోకుండా...

నిరుపేద రైతు కుటుంబంలో పుట్టి, పెరిగిన సుకారి నాగ్ తండ్రి మరణంతో బాల్యంలోనే కుటుంబ బాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్లకే పెళ్లి. మూడేళ్లలోనే భర్త మరణం. దాంతో మానసికంగా, ఆర్థికంగా చితికిపోయారు. అయినా కష్టాలకు లొంగిపోకుండా, అత్త ఇచ్చిన ధైర్యంతో తన జీవితాన్ని మళ్లీ ప్రారంభించారు. పశువుల పెంపకంలో తన అనుభవమే తన జీవితానికి మార్గనిర్దేశమయింది. స్వయం సహాయ సంఘంలో చేరి తన ఆదాయం పెంచుకోవడమే కాకుండా గ్రామంలోని మహిళల అభివృద్ధికీ కృషి చేస్తున్నారు. ఆమె జీవిత కథను ఆమె మాటల్లోనే...

'**మా**ది ఛత్తీస్‌గడ్‌లో బస్తర్ జిల్లా, నెగనార్ గ్రామం. మారుమూల ప్రాంతం. మేము ఐదుగురం అక్కచెల్లెళ్లం. నేను రెండోవదాన్ని. తోబుట్టువులతో కలిసి ఆటలు ఆడుకుంటూ బాల్యాన్ని అందంగా ఊహించుకునేదాన్ని. నాకు ఎనిమిదేళ్ల వయసులో భూ వివాదాల కారణంగా మా నాన్నను హత్య చేశారు. ఆ గొడవలు మాకు ఏం అర్థమయ్యేవి కాదు. నాన్న చనిపోయాక మా ఇంట్లో ఏదో తెలియని లోటు. అందరం ఆడపిల్లలం. అమ్మకు చేదోడుగా నిలిచాం. చదువు ప్రారంభంలోనే నిలిచిపోయింది. నేనూ, అక్కా కలిసి మా చెల్లెళ్ల బాగోగులు చేసుకునేవాళ్లం. అమ్మ కూలి పనులకు వెళ్లేది. ఇంటి దగ్గర పశు వులను, కోళ్లను పెంచేవాళ్లం. పశువుల దగ్గర పేడ ఎత్తడం, గడ్డి కోయడం అప్పుడే అలవాటు చేసుకున్నా. కట్టెలు కొట్టి తెచ్చేదాన్ని. దూరం నుంచి నీళ్లు మోసేదాన్ని. సాయంత్రానికి ఒళ్లంతా నొప్పులొచ్చేవి. పదేళ్ల వయసులోనే వ్యవసాయ పనులకు వెళ్లాను. మా బాధలను చూసి 'నాన్న ఉంటే మనకిన్ని కష్టాలుండేవి కాదు' అని అమ్మ ఏడ్చేది.

అత్తయ్య మళ్లీ పెళ్లి చేసింది

మా ఆర్థిక సమస్యల కారణంగా నాకు 16 ఏళ్ల వయసులో పెళ్లి జరిగింది. ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి అడుగు పెట్టా. ఏడాది తర్వాత మగపిల్లాడు పుట్టాడు. పెళ్లైన మూడో ఏడే నా భర్త క్షయవ్యాధితో చనిపోయాడు. దాంతో నా చుట్టూ చీకటి అలముకున్నట్లైంది. భర్త తోడు లేకుండా పిల్లల్ని పెంచడం ఎంత కష్టమో అమ్మను చూశాక అర్థమైంది. అదే పరిస్థితి నాకు వచ్చాక నాకు బతకాలనిపించలేదు. కాని బిడ్డ కోసం తప్పదనుకున్నా. మాకు రెండెకరాల భూమి ఉంది. కానీ దిగుబడి చాలా తక్కువ. తిండి గింజల కోసం వరి సాగు చేశా. పెట్టుబడి పోనూ రూ.600 సంపాదించాను. ఈ ఆదాయం సరిపోదు. అందుకు అడవులకు వెళ్లి కట్టెలు కొట్టి అమ్మేదాన్ని. ఇవన్నీ కుటుంబ అవసరాలు మాత్రమే గడిచేవి. బిడ్డను చంకలో వేసుకుని కూలి పనులకూ వెళ్లేదాన్ని. నా బాధలు చూసి మా అత్త మళ్లీ పెళ్లి చేసుకోవాలని పట్టుబట్టింది. ఆ ఊరిలోనే రైతు సోమా బాగెల్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. నన్నూ, నా బిడ్డను అతను బాగా చూసుకుంటున్నారు.

స్వయం సహాయక సంఘాల ప్రాముఖ్యత

గ్రామంలో నీటి ఎద్దడి కారణంగా వ్యవసాయం పెద్దగా అభివృద్ధిలో ఉండేది కాదు. నిత్యం కరువు తాండవిస్తూ ఉండేది. గ్రామాల్లో ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ కింద పనులు ప్రారంభించారు. ఎలాగైనా మా బతుకులు మారాలన్న ఉద్దేశంతో నేను ముందుకు అడుగు వేశా. చదువు లేకపోయినా ధైర్యంగా సమావేశాలకు హాజరయ్యా. స్వయం సహాయక సంఘాల ప్రాముఖ్యతను తెలుసుకున్నా. గ్రామంలో మహిళలకు వివరించాను. చిన్నతనంలో పశువుల పెంపకంలో నా అనుభవం తెలిసి నన్నే నాయకురాలిగా ఉండమన్నారు. ఈ సంఘాల పనితీరు, పశు వుల సంరక్షణ చర్యలు తెలుసుకునేందుకు జార్ఖండ్‌లో గుమ్లా, కోడెర్మా వెళ్లి పరిశీలించాం. పశుపెంపకంలో మరికొంత శిక్షణా తీసుకున్నా.

మగవారితో సమానంగా ...

ఆ అనుభవంతో గ్రామంలో నేను పశు సఖి (పారావేట్)గా పని చేయడం ప్రారంభించా. అధికారులు ఇచ్చిన పశు వులను గ్రామస్తులకు పంపిణీ చేసి, వారి కుటుంబ ఆదాయానికి ప్రోత్సహించా. ఎవరూ ముందుకు రాకపోవడంతో గ్రామంలో ఏర్పాటు చేసిన కొన్ని గ్రూపులకు నేను నాయకత్వం వహిస్తూ బాధ్యత చేపట్టా. వారందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘాలను నడిపిస్తున్నా. కోళ్లు, మేకలకు రోగాలు, వ్యాధులు ప్రబలకుండా వ్యాక్సిన్లు ఇస్తా. వాటికి కావాల్సిన ఆహారం తీసుకు వస్తాను. వాటి బలానికి చర్యలు తీసుకుంటాం. ఈ పనులన్నీ ఇతర ప్రాంతాల్లో ఎక్కువగా మగవారే చేస్తారు. కాని నేను వారితో సమానంగా బాధ్యత వహించడంతో అధికారులు అభినందించారు. దాంతో మంచి ఆదాయం వస్తోంది. మా ఊరిలోనే కాదు... పక్క గ్రామాలకు వెళ్లి వితంతువులు, ఒంటరి మహిళల అనుభవాలను తెలుసుకుని వారి కుటుంబ ఆదాయానికి దారి చూపే ప్రయత్నం చేస్తున్నా. వారిలో మా అమ్మను, నన్ను చూసుకుంటా. జీవితం ఎన్నో సవాళ్లను విసురుతుంది. వాటన్నిటికి భయపడితే ముందుకు వెళ్లలేం. ఎదుర్కొని ముందుకెళితే విజయం సాధిస్తాం."

బూడిద గుమ్మడి .. బోలెడు ప్రయోజనాలు ...

శీతాకాలపు పుచ్చకాయ అని పిలిచే బూడిద గుమ్మడికాయను తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ బూడిద గుమ్మడికాయలో పోషకాలు ఎక్కువ. కేలరీలు తక్కువ. దీనిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. దోసకాయ రుచి లాగే ఉండే ఈ గుమ్మడికాయ ఉపయోగాలు బోలెడు. మరి అవేంటో తెలుసుకుందామా?

- నీటి శాతం ఎక్కువగా ఉండే బూడిద గుమ్మడికాయలను స్మూతీలు, జ్యూస్‌లు, సలాడ్‌ల రూపంలో ఆహారంలో చేర్చుకోవచ్చు.
- ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జింక్, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్ఫరస్, కాపర్, మాంగనీస్ వంటి ఖనిజాలు ఉంటాయి. అంతేకాదు విటమిన్ సి, నియాసిన్, రిబోఫ్లేవిన్, థయామిన్ వంటి విటమిన్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇంకా ఆల్కలాయిడ్లు, టానిన్లు, గ్లైకోసైడ్లు, ఫినాల్స్, ఫ్లేవనాయిడ్లు వంటి ఫైటోకెమికల్స్ కూడా అధికంగా ఉంటాయి.
- ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో చెడు కొవ్వు చేరనీయకుండా కాపాడుతుంది.
- తరచూ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీనిలో ఉండే ఫోలేట్ పుట్టుకతో వచ్చే లోపాలను నివారించడానికి కూడా సహాయపడుతుంది.
- ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఎంతగానో సహాయపడతాయి.
- మధుమేహ బాధితుల శరీరంలోని చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది.
- క్షయ, రక్తహీనతను తగ్గించడానికి సహాయపడుతుంది.
- ప్రేగు కదలికలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఆంత్రము, చిన్నప్రేవులు లేక పెద్ద ప్రేవుల్లోని అసౌకర్యాన్ని తగ్గిస్తాయి.
- పీచు, పొటాషియం ఉండటం వల్ల అధిక రక్తపోటును నిరోధిస్తుంది. మూత్రపిండాల్లో రాళ్ల ఏర్పడటాన్ని కూడా నిరోధిస్తుంది. కంటి చూపు మెరుగవడానికి తోడ్పడుతుంది.
- ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ సి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి.
- జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.
- బూడిద గుమ్మడికాయ రసం శరీరానికి అధిక శక్తిని అందిస్తుంది. నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

రీ రిలీజ్‌కు బాబా

ప్రస్తుతం ఇండస్ట్రీలో రీ-రిలీజ్‌ల హవా నడుస్తుంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన బాబా చిత్రం 2002లో విడుదలైంది. అప్పటో ఈ చిత్రం డిస్ట్రిబ్యూటర్‌లకు నష్టాల్ని తెచ్చిపెట్టింది. కాన్సెప్ట్ కొత్తదే అయినా, కథనం బోరింగ్‌గా ఉండటంతో ప్రేక్షకులు ఈ చిత్రాన్ని తిరస్కరించారు. కాగా ఇరవై ఏళ్ల తర్వాత ఈ సినిమాను మళ్లీ విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు మేకర్స్. రీ-రిలీజ్ వెర్షన్‌లో కొన్ని కొత్త సీన్స్‌ను యాడ్ చేస్తున్నారు. తాజాగా ఆ సీన్స్‌కు సంబంధించిన డబ్బింగ్‌ను రజనీకాంత్ పూర్తి చేశాడు. సురేష్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రజనీకి జోడీగా మనీషా కొయిరాల నటించింది. ఏ.ఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని లోటస్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రజనీ స్వీయ నిర్మాణంలో తెరకెక్కించారు.



బుచ్చిబాబుతో చరణ్ సినిమా

దర్శకుడు బుచ్చిబాబుతో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కొత్త సినిమా చేయనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ ఓ పోస్టర్ విడుదల చేశారు. ప్రస్తుతం రామ్ చరణ్ ప్రస్తుతం కోలీవుడ్ దర్శకుడు శంకర్‌తో భారీ బడ్జెట్ చిత్రాన్ని చేస్తున్నారు. ఈ చిత్రం తర్వాత బుచ్చిబాబుతో కొత్త ప్రాజెక్టు చేయనున్నారు. దర్శకుడు దీనిని పాన్ ఇండియా ఎంటర్టైనర్‌గా రూపొందించడానికి యూనివర్సల్ అప్పీల్ తో పవర్ ఫుల్ స్క్రిప్టును సిద్ధం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్‌తో సమర్పిస్తున్న వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.

5న శింబు పాడిన పాట

నటుడు నిఖిల్ సిద్ధార్థ నటిస్తోన్న లేటెస్ట్ ప్రాజెక్ట్ '18 పేజెస్'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని పల్నాటి సూర్యప్రతాప్ డైరెక్ట్ చేస్తున్నాడు. రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్‌గా వస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే ఒక పాటను విడుదల చేశారు. ఈ చిత్రంలో మరో పాటను కోలీవుడ్ స్టార్ హీరో శింబు పాడారు. టైం ఇవ్వు పిల్లా పాటను శింబు పాడగా.. ఈ పాటను డిసెంబర్ 5న లాంఛ్ చేయబోతున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా తెలియజేశారు. గోపీసుందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం డిసెంబర్ 23న థియేటర్లలో విడుదల కాబోతుంది. ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ 2-సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బన్నీ వాసు నిర్మిస్తున్నారు.

ధనుష్ - శేఖర్ కమ్ముల కాంబోలో

టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ములతో కోలీవుడ్ హీరో ధనుష్ ఓ సినిమా చేయనున్నారు. హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో చిత్రం ప్రారంభం అయ్యింది. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కూరి రామ్‌మోహన్ రావు నిర్మిస్తున్నారు. ధనుష్‌కు జోడీగా సాయిపల్లవి నటించనున్నట్లు సమాచారం. త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ధనుష్ ప్రస్తుతం వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'సార్' సినిమా చేస్తున్నాడు.

తమన్నా చేసిన పాత్ర ఎప్పుడూ చేయలేదు : సత్యదేవ్

హీరో సత్యదేవ్ కొత్త చిత్రం 'గుర్తుందా శీతాకాలం'. ఈ చిత్రం డిసెంబర్ 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నటుడు సత్యదేవ్ మాట్లాడారు. "దర్శకుడు నాగశేఖర్ కథ చెప్పిన 10 నిమిషాలకే ఓకే చేశాను. కాని తమన్నా సినిమాను అంగీకరించడం చాలా సంతోషంగా అనిపించింది. ఇటువంటి పాత్ర ఆమె ఎప్పుడూ చేయలేదు. మూడు లవ్‌స్టోరీలు కలిసిన మంచి ప్రేమ కథా చిత్రమే ఈ సినిమా. అందరికీ నచ్చుతుంది.' అన్నారు.

రష్యాలో 'పుష్ప'

గతేడాది విడుదలైన అల్లు అర్జున్ చిత్రం 'పుష్ప' ఇప్పుడు రష్యాలో విడుదలకు సిద్ధమైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం పోస్టర్ విడుదల చేసింది. దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని మాస్కో ఇంటర్నేషనల్ షిల్మ్ ఫెస్టివల్‌లో రష్యన్ సబ్‌టైటిల్స్‌తో ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమాను రష్యన్ డబ్బింగ్ వర్షన్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం పేర్కొంది. అనుకున్నట్లుగా రష్యాలో చిత్రం డిసెంబర్ 8న విడుదలకు మేకర్స్ అన్నీ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా టీం రష్యాకు పయనమయ్యారు.

పోరాడి ఓడిన కొరియా

- కామరూన్-సెర్బియా మ్యాచ్ డ్రా
- ఫిఫా ప్రపంచకప్

దోహా: ఫిఫా ప్రపంచకప్-2022లో భాగంగా సోమవారం జరిగిన ఉత్కంఠ పోటీలో దక్షిణ కొరియా జట్టు పోరాడి ఓటమిపాలైంది. ఘనాతో జరిగిన గ్రూప్-హెచ్ మ్యాచ్‌లో తొలి అర్ధభాగం ముగిసే సమయానికి 0-2గోల్స్‌తో వెనుకబడిన కొరియా జట్టు రెండో అర్ధభాగంలో తొలుతే వరుసగా రెండు గోల్స్ కొట్టి 2-2తో సమంగా నిలిచింది. ఆ తర్వాత ఘనా తరఫున మహ్మద్(68వ ని.) మరో గోల్ కొట్టడంతో ఆ జట్టు 3-2తో ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత కొరియా జట్టు ఘనా గోల్ పోస్ట్‌పై చివరివరకు దాడులు చేసినా గోల్ చేయలేకపోయింది. దీంతో ఇరుజట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కొరియా జట్టు 2-3గోల్స్ తేడాతో ఓటమిపాలైంది. కొరియా తరఫున ఛో గే-సంగ్ 58, 61వ ని.లో రెండు గోల్స్ కొట్టాడు. ఇరుజట్లలో ఇద్దరేసి ఆటగాళ్లు ఎల్లో కార్డుకు గురయ్యారు. తొలి లీగ్ మ్యాచ్‌లో కొరియా జట్టు ఉరుగ్వేను 0-0తో డ్రా చేసుకోగా.. ఘనా జట్టు 2-3గోల్స్ తేడాతో పోర్చుగల్ చేతిలో ఓటమిపాలైంది.

కేమరూన్-సెర్బియా మ్యాచ్ డ్రా

గ్రూప్-జిలో కేమరూన్-సెర్బియా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రా అయ్యింది. రెండు అర్ధభాగాల సమయం ముగిసే సమయానికి ఇరుజట్లు 3-3గోల్స్‌తో సమంగా నిలిచాయి. కేమరూన్ తరఫున జీన్(29వ ని.), విన్సెంట్(63వ ని.), ఎరిక్(66వ ని) ఒక్కో గోల్ కొట్టారు. ఇక సెర్బియా తరఫున స్ట్రాహింగ్జా(46వ ని.), సెర్జేజ్(48వ ని.), అలెక్సాండర్(53వ ని.) ఒక్కో గోల్ కొట్టారు. ఈ గ్రూప్-లో సెర్బియా జట్టు 0-2గోల్స్ తేడాతో బ్రెజిల్ చేతిలో ఓటమిపాలైతే.. సెనెగల్ జట్టు 3-1గోల్స్ తేడాతో కతార్‌ను ఓడించింది. దీంతో సెనెగల్ జట్టు 4 పాయింట్లతో 2మ్యాచ్‌ల అనంతరం అగ్రస్థానంలో నిలిచింది.

గ్రూప్-ఇలో స్పెయిన్-జర్మనీ జట్ల మధ్య ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్ 1-1గోల్స్‌తో డ్రా అయ్యింది. ఈ గ్రూప్ తొలి లీగ్ మ్యాచ్‌లో స్పెయిన్ 7-0తో కోస్టారికాను ఓడిస్తే.. జర్మనీ జట్టు 1-2గోల్స్‌త తేడాతో జపాన్ చేతిలో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. దీంతో గ్రూప్‌లో మాజీ ఛాంపియన్ జర్మనీ జట్టు ప్రి క్వార్టర్స్‌కు చేరాలంటే కోస్టారికాపై భారీ గోల్స్ తేడాతో విజయం సాధించాల్సి ఉంటుంది.

ఫిఫా ప్రపంచకప్‌లో నేడు...

గ్రూప్-ఏ: ఈక్వెడార్ x సెనెగల్(రా.8.30గం॥లకు)
నెదర్లాండ్స్ x కతార్(రా.8.30గం॥లకు)

ఐఒఎ అధ్యక్షురాలిగా పిటి ఉష

తొలి మహిళగా రికార్డు

న్యూఢిల్లీ: ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఏ) అధ్యక్షురాలిగా పిటి ఉష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ పదవికి దరఖాస్తు చేసుకొనేందుకు ఆఖరు తేదీ ముగియడంతో పిటి ఉష ఒక్కరే ఈ దరఖాస్తు చేసుకోవడంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ విషయాన్ని ఐఓఏ రిటర్నింగ్ అధికారి ఉమేష్ సిన్హా సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. అలాగే ఉపాధ్యక్ష, జాయింట్ సెక్రటరీ పదవులతోపాటు మొత్తం 12 పోస్టులకు 24మంది దరఖాస్తు చేసుకున్నారని, డిసెంబర్ 10న ఎన్నికలు జరగనున్నట్లు ఆ అధికారి తెలిపారు. దీంతో 95ఏళ్ల ఐఓఏ చరిత్రలో అధ్యక్ష పీఠాన్ని అధిరోహించిన తొలి మహిళా అథ్లెట్‌గా పిటి ఉష రికార్డు నెలకొల్పారు. 58ఏళ్ల పిటి ఉష ఆసియా క్రీడల్లో బంగారు పతకంతో సహా 1984 ఒలింపిక్స్ 400మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో తృటిలో కాంస్య పతకాన్ని చేజార్చు కొన్నారు. ఆమె అన్ని జాతీయ సమాఖ్యల మద్దతుతో శనివారం దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.

టైటాన్స్ చిత్తు

హైదరాబాద్: గచ్చిబౌలీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ప్రొ కబడ్డీ సీజన్-9 పోటీలో తెలుగు టైటాన్స్ జట్టు మరో ఓటమిని చవిచూసింది. సోమవారం జరిగిన పోటీలో టైటాన్స్ 28-48పాయింట్ల తేడాతో జైపూర్ పింక్‌ప్యాంథర్స్ చేతిలో ఓడింది. పర్వేశ్(7) రైడ్‌లో రాణిస్తే.. విశాల్(4) ట్యాకిల్స్‌లో రాణించాడు. ఇక జైపూర్ జట్టులో అర్జున్(18)రైడ్‌లో రాణించాడు. అంకుష్(6) ట్యాకిల్స్‌లో మెరిసాడు. ఇక జైపూర్ జట్టు 6సార్లు టైటాన్‌ను ఆలౌట్ చేసింది. అంకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో యుపి యోధాజట్టు 33-32పాయింట్ల తేడాతో బెంగాల్‌పై గెలిచింది.

వన్డే ప్రపంచకప్‌కు ఆఫ్ఘనిస్తాన్ అర్హత

పల్లెకెలె: భారత్ వేదికగా వచ్చే ఏడాది జరిగే ఐసిసి వన్డే ప్రపంచకప్ టోర్నీకి ఆఫ్ఘనిస్తాన్ జట్టు అర్హత సాధించింది. శ్రీలంకతో సోమవారం జరగాల్సిన రెండో వన్డే వర్షం కారణంగా రద్దు కావడంతో ఆ జట్టు ఖాతాలో మరో 5పాయింట్లు జమ అయ్యాయి. దీంతో ఆఫ్ఘన్ జట్టు మొత్తం 115పాయింట్లతో ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో 7వ స్థానంలో నిలిచింది. తొలి వన్డేలో ఆఫ్ఘన్ జట్టు 60పరుగుల తేడాతో శ్రీలంకను ఓడించిన సంగతి తెలిసిందే. ఇక లంకజట్టు ప్రపంచకప్ బెర్త్ సాధించాలంటే కటాఫ్ తేదీ నాటికి మరో 4మ్యాచులు ఆడాల్సి ఉంది.

ఓవర్లో 43పరుగులు

ఏడు సిక్సర్లతో రుతురాజ్ నయా చరిత్ర

గైక్వాడ్ (220నాటౌట్)

గుజరాత్: విజయ్ హజారే వన్డే టోర్నమెంట్‌లో రుతురాజ్ గైక్వాడ్ లిస్ట్-ఏ క్రికెట్‌లో నయా చరిత్రను సృష్టించాడు. సోమవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో గుజరాత్ జట్టుపై ఒక ఓవర్లో 7సిక్సర్లతోపాటు ఏకంగా 43పరుగులు రాబట్టి ఈ రికార్డును నెలకొల్పాడు. అహ్మదాబాద్‌లో నరేంద్ర మోడీ స్టేడియం 'బి'గ్రౌండ్‌లో జరిగిన క్వార్టర్స్‌లో రుతురాజ్ గైక్వాడ్.. గుజరాత్ స్పిన్నర్ ఎస్ సింగ్ వేసిన ఇన్నింగ్స్ 48వ ఓవర్లో 6,6,6,6,6,6(నోబ్),6 ఇలా వరుసగా 7సిక్సర్లు కొట్టాడు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన మహారాష్ట్ర జట్టు నిర్ణీత 50 ఓవర్లు పూర్తయ్యే సరికి 5వికెట్ల నష్టానికి 330పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. గైక్వాడ్(220నాటౌట్)కి తోడు అజీమ్ కాజీ(37) బ్యాటింగ్‌లో రాణించారు. ఛేదనలో గుజరాత్ జట్టు 47.4ఓవర్లలో 272పరుగులకు ఆలౌటైంది. ఆర్యన్ జూయల్(159) బ్యాటింగ్‌లో రాణించాడు. రాజ్యవర్ధన్‌కు ఐదు, ఖాజీకి రెండు వికెట్లు దక్కాయి. ఇతర క్వార్టర్‌ఫైనల్లో అస్సాం జట్టు 7వికెట్ల తేడాతో జమ్ముకాశ్మీర్‌పై, కర్ణాటక జట్టు 4వికెట్ల తేడాతో పంజాబ్‌పై గెలుపొందగా.. సౌరాష్ట్ర జట్టు 44పరుగుల తేడాతో తమిళనాడుపై విజయం సాధించి సెమీఫైనల్లోకి దూసుకెళ్లాయి.

30న జరిగే సెమీఫైనల్స్: మహారాష్ట్ర × అస్సాం, కర్ణాటక × సౌరాష్ట్ర

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68